


మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

గుణగాంకుడైన మూడవ విజయాదిత్యునికి సంతానము లేనికారణమున గావచ్చును అతడు తనయనుజుడైన విక్రమాదిత్య భూపతిని యువరాజ్యమునకు పట్టము గట్టెను. ఈతనికే విక్రమాంకుడనియు పేరు కలదు. ఈతడు విక్రమాక్రాంత సకల ధరాచక్రుడనియు[1], కంఠికాదామకంఠుడనియు [2]చాళుక్యశాసనములు నుడువుచున్నవి. ఇదివఱలో తెలిపినట్లు ఈతడు తన యగ్రజన్ముడైన గుణగ విజయాదిత్యునికి గంగ-రట్టయుద్ధములలో దోడ్పడి సచ్చమూపతి[3]యని పేరుగాంచెను; కాని తుద కీతడామహాసంగ్రామములలోనె వీరశయనము నొందుటచేత గావచ్చును వేంగీచాళుక్య సింహాసన మధిష్ఠించు భాగ్య మీతనికి గలుగలేదు. ఈతనికి వేంగాంబికయనుభార్య కలదు[4]. యువరాజుగ నుండగనే కాలధర్మము నొందుటవలన నీతడు చాళుక్యశాసనములలో యువరాజ విక్రమాదిత్య భూపతియనియే పేర్కొనబడియున్నాడు. ఈతనికిని వేంగాంబికకు నుదయించినవాడు చాళుక్య భీమభూపాలు డనుపేరుగల విష్ణువర్ధనుడు. ఇతనికి విష్ణురాజనియు నామాంతరము కలదు.

మూడవ విజయాదిత్యుని యనంతరము ఆతని సోదరుడైన విక్రమాదిత్య భూపాలుడు యువరాజుగనే కాలధర్మము నొందుటచేత ఆతనిపిదప నతని కుమారులలో నగ్రజుడైన[5]

1. ఆం. సా. ప. ప. సం ౧౧, సంచిక ౬. చాళుక్యభీముని అత్తిలితామ్రశాసనము.

2. చాళుక్యమొదటిశక్తివర్మ పెన్నేఱు శాసనము. ఈశాసనపు రేకులెచ్చట నున్నవో తెలియదు; ఈ శాసనపు నకలు మాత్రము ఇలియట్టు దొరగారు సంగ్రహించి యుంచిన తెలుగు శాసన సంపుటములలో గలదు. (15-6-26; పుట 348).

S. I. I. Vol. I, p. 46, No. 37.

3. శక్తివర్మ పెన్నేరు శాసనము.


4. కీర్తిశేషులైన శ్రీకొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు పంతులు గారు చాళుక్యభీముని అత్తిలి తామ్రశాసనమున కనుబంధముగ ప్రకటించిన చాళుక్యభీముని పండిపాక తామ్రశాసనమున విక్రమాదిత్యుని భార్య వేంగాంబిక యని కలదు; కాని నావద్దనున్న ప్రథమచాళుక్యభీముని మఱియొక తామ్రశాసనపు నకలులో నామె పేరు గోమాంబిక యనికలదు. ఇందేది నిజమో తెలియదు. ఈ రెండుశాసనములకును అసలుమూలము రేకులు ఇప్పుడెచ్చట నున్నవియు దెలియరావు. అందువలన సరియైన ప్రత్యక్షశాసన ప్రమాణము గాన్పించువఱకు నిందేదిసత్యమైనదియో నిర్ధారించుట కష్టము.

5. C. P. No. 14—1908-09.

చాళుక్య భీమభూపాలునకు వేంగీవిషయమున కధిపతి కావలసియుండెను; కాని యాతని కా యాధిపత్య మంతసులభముగ లభింపలేదు. సింహాసన మధిష్ఠించుటకు పోవలసిన రాజమార్గమంతయు బహుకంటకావృతముగ నుండెను. వేంగీవిషయములోని రాజకీయ పరిస్థితులు మఱల నొకమాఱు విషమములయ్యెను. బలవంతుడును, ప్రతాపవంతుడునైన రాజచంద్రు డస్తంగతుడైనపిదప సాధారణముగ నేమి జరుగునో గుణగి విజయాదిత్య మరణానంతర మదియే యాంధ్రదేశమునను జరగెను. విజయాదిత్యుని సాహసమైన ప్రతాపానలమునబడి యట్టుడికినట్టుడికి వేగివేగి వెనుకకు తగ్గిన రాష్ట్రకూటులు మొదలగువారికి మఱియొకమాఱు వేంగీరాజ్యమును కల్లోలపఱుప నవకాశము కలిగెను.

విజయాదిత్యుని మరణముతో నెప్పటియట్ల మఱల వేంగీరాజ్యలక్ష్మిని వశమొనర్చుకొనుటకై చాళుక్యులలో చాళుక్యులకు తగవులు సంభవించెను. విజయాదిత్యుని కెదురు తిరిగి యాతనితో బోరాడి పరాజితుడైన యాతని సోదరుడు యుద్ధమల్లుడును, ఆతని కుమారులు తాలపరాజు, అరికేసరులును[6],

6. యువరాజవిక్రమాదిత్యునికి యుద్ధమల్లుడను సోదరుడొకడుండినట్లు శాసనముల వలననే తెలియును. ఆతని కుమారుడే తాలపరాజు. ఈతాలపరాజుమాత్రమేకాక యాతనికి అరికేసరి యను మఱియొక కుమారుడు కూడ నుండినట్లూహింప నవకాశము కలదు. అదియెట్లన: వేంగీమండలనివాసియైన శైవబ్రాహ్మణుడగు కన్నడకవి యొకడు కలడు. ఆదిపంపయని యతని నామము. అతడు పులిగెరిరాజును, చాళుక్యవంశోత్పన్నుడు నైన అరికేసరి కాశ్రయుడుగ నుండి విక్రమార్జునవిజయమను నామాంతరముగల భారతమును రచియించెను. అందతడు తన పోషకుని వంశవృక్షము నీక్రిందిరీతి నిచ్చియున్నాడు.



విక్రమాదిత్య భూపతి యితరకుమారులును సింహాసన మెక్కనుద్యమించు భీమభూపాలుని కడ్డుతగిలి కత్తులుదూసి రణభేరి మ్రోగించిరి. రాజ్యము వీరభోజ్యమని యార్యులు పలుకునప్పుడు వీరకుమారు లుపేక్ష వహింతురా? వారు తమశత్రువునకు శత్రువులగుటచేత దమమిత్రులైన రాష్ట్రకూటరాజుల నాశ్రయించి యీ కుటుంబకలహములలో వారి సాహాయ్యము నపేక్షించిరి. వేంగీచాళుక్య రాజులపై ప్రబలశత్రుత్వము కలిగి యీ రాజ్యవినాశనమున కెదురుచూచు రాష్ట్రకూటాధిపతులు స్వరాజ్యసంపాదనాకాంక్షతో దమ్మాశ్రయింపవచ్చు నసంతృప్తిపరులగు భీమవిష్ణువర్ధనుని దాయాదులకు దమవాకిలి నెప్పుడును తెఱచియే యుంచిరి. కనుక విజయాదిత్యుని యవసానకాలమునందుండిన రెండవ కృష్ణవల్లభుడే యిప్పటికిని రాష్ట్రకూటుల కధిపతిగ నుండెను. వీరెల్లరును తమతమ దుస్తంత్రములను విప్పి వేంగీరాజ్యముపై నెత్తివెళ్ళి, లోకబాంధవు డస్తమించిన వెనుక లోకము నాక్రమించు తిమిరపటలమువలెనే దాని నాక్రమించుకొనిరి. వేంగి రాష్ట్రకూటాది పరరాజన్యులకు వశమయ్యెను. ఈవిధమున మొట్టమొదట భీమభూపాలుడు దైవోపహతుడైనను ఆశోపహతుడుకాక తనతండ్రి తాతల నాటినుండియు భక్తియుక్తులై పనిచేయు యోధవర్గమును జేరదీసి ప్రతికూలపరిస్థితుల కెదురీదజొచ్చెను. భీమభూపాలునికి మువ్వురు కుమారులు కలరు: ఒకడు విజయాదిత్య నామాంకితుడు: మఱియొకడు ఇఱిమర్తిగండబిరుదాంచితుడు: వేఱొకడు విక్రమాదిత్యాభిధానుడు. వీరు ఈకష్టకాలమున భీమభూపాలునికి కుడియెడమభుజములవలె ప్రవర్తించిరి. వీరుగాక-- భీమభూపాలునికి నాగిపోతి యను పెంపుడుతల్లియొకతె కలదు. ఆమెకొక కూతురుండెను. ఆమెపేరు గామకాంబ. ఈమెకు మహాకాలుడను నొకకుమారుడు పుట్టెను. ఇతడు కుమారస్వామివలె మహాశక్తియుక్తుడైనవాడు. ఇతడు భీమభూపాలునికి విశ్వాసపాత్రుడైన సేవకుడై ఆతని మహాసైన్యాధిపతియయ్యెను. శత్రువుల అన్యోన్యాస్త్ర సమాయోగమున నగ్ని ప్రజ్వలించుచోట్ల నీత డెన్నిమాఱులో తన స్వామియైన భీమభూపాలునికంటె ముందుపోయి శత్రువులను హూపుమాపినట్లు చాళుక్యశాసనముల

దీని ననుసరించి పండితులు కొందఱు ఆదిపంపకవి తెలిపినసంగతులు నిజములగునేని ఈవంశమువారు పూర్వచాళుక్యులనియే యభిప్రాయపడి యున్నారు. (See Dynasties of the Canarese Districts, Page, 39, Footnote 1.) కాని యీవంశమునందలి రాజులపేళ్లెక్కడను అనగా పశ్చిమ చాళుక్యవంశమునగాని, పూర్వచాళుక్య వంశమునగాని, రాజనగరమని నుడివిన పులిగెరిశాసనములలోగాని కానరాకపోవుటచేత ఆదిపంపకవి తెలిపిన విషయములందు సత్యముకలదాయని కొందఱు శంకించుచున్నారు. ఆదిపంపకవి యసత్యవంశవృక్షము నిచ్చుటకు హేతువుకానరాదు. ఒకవేళ నీవంశమువారు పూర్వచాళుక్యశాఖకే చెందినవారైనచో నీవంశవృక్షమున మొట్టమొదట దెలుపబడిన యుద్ధమల్లుడు తొలపరాజుతండ్రియైన యుద్ధమల్లుడే యుండవచ్చును. అట్లయినచో యుద్ధమల్లునకు తొలపరాజ, అరికేసరులను ఇరువురు కుమారులుండినట్లగును. తరమున కిరువదియైదేండ్లు చొప్పున రెండవ అరికేసరినుండి వెనుకకు లెక్కవేసికొని వెళ్లినను మొదటి అరికేసరి కొంచె మించుమించుగ మొదటిచాళుక్య భీముని నాటివాడు కాగలడు.

వలన దెలియుచున్నది.[7] గుణగవిజయాదిత్యుని ప్రధానమంత్రియు, సుప్రసిద్ధ సైన్యాధిపతియు నైన పాండురంగవిభుని మనుమడగు కడెయ రాజు భీమభూపాలునికి బాసటయై నిలిచిన మఱియొక సైన్యాధిపతి. ఈపైన పేర్కొనబడిన వారెల్లరు భీమభూపాలుని పక్షమవలంబించి, విపక్ష పక్షమును పెక్కుచోట్ల నెదుర్కొని యసమాన శౌర్య ప్రతాపములనుజూపి మహాఘోరముగ పోరాడిరి. మూడవ విజయాదిత్యానంతరము రాష్ట్రకూటాదులకును, చాళుక్య భీమభూపాలాదులకును నిరంతరము ఘోరసంగ్రామములు జరగుచునే యుండెను. ఉభయపక్షములకు నిట్లు మూడువందల యఱువదియుద్ధములు సంభవించెననియు, ఇన్నిటిలో చాళుక్యభీమాదులె విజయులైరనియు నొకానొక శాసనము తెలుపుచున్నది.[8] కాని తెలుపబడిన యుద్ధసంఖ్య విపరీతముగనుండుటచేత నిదియొకవేళ నతిశయోక్తియని కొట్టివేసినను మొత్తముమీద పెక్కుతడవ లుభయులకు సంగ్రామములు జరగెననిమాత్రము విశ్వసింపవచ్చును; లేదా, యీ సంఖ్య నిజమగునని యేమో విశ్వసించువారో ప్రతిదినము నుభయబలములకు నెచ్చటనో యొకచోట యుద్ధము జరగుచునే యుండెననియు, ఇట్లు మూడువందల యఱువదియుద్ధములు మూడువందల యఱువదిదినములు జరగెననియు నూహించి తన్మూలమున రాష్ట్రకూట చాళుక్యయుద్ధములు కొంచెమించుమించుగా సంవత్సరకాలము సాగెననియు, ఇంత కాలము వేంగి రాష్ట్రకూటాదుల యధీనముననే యుండెననియు, చాళుక్యభీమభూపాలుడే శత్రుసైన్యముల నిర్జించి తుదకు పితృపితామహార్జితమైన వేంగీరాజ్యమును స్వాధీనపఱచుకొనెననియు నొకవిధముగ సమన్వయించుకొనవచ్చును. ఎట్లయిననేమి తుదకు చాళుక్యభీమభూపాల విష్ణువర్ధనుడు వేంగీరాజ్యలక్ష్మి రక్తదాహమును తీర్చి యామెను కైవసముచేసికొనెను: వేంగికి కష్టదినము లంతరించి శుభదివసము లవతరించెను. రణరంగవీరుల శౌర్యప్రతాపానలము చల్లారి దేశమునందు శాంతిశీతలచ్ఛాయలు వ్యాపించెను. దాయాదులను, రాష్ట్రకూట కృష్ణవల్లభుని, ఆతనికి దోడుగా వచ్చిన యతని సామంతులను జయించి భీమభూపాలుడు విజయశంఖమును పూరించెను. వెలుతురునకు ముందు చీకటివలె భీమభూపాలుని ముందు కర్ణాటలాటాధిపతులు పలాయితులైరి[9]. ఇట్లు ఆహవకర్కశులును, రణరంగభీములును, సంగ్రామపార్థులునైన యోధానుయోధులయొక్కయు, సైన్యాధిపతులయొక్కయు తోడ్పాటుతో కదనప్రచండుడైన విష్ణువర్ధనమహారాజు తనరాజ్యమును మఱల సముపార్జించుకొని శాలివాహన శకము ౮౧౪-వ సంవత్సరమున చైత్రబహుళ ౨ సోమవారము నాడు అనూరాధా నక్షత్రమున మిథునలగ్నమున అనగా క్రీ. శ. ౮౯౨-వ సంవత్సరము ఏప్రిల్ నెల ౧౭-వ తేదిని వేంగీచాళుక్యరా

7. Ep. Ind. Vol. V, P. 132
8. Ep. Ind. Vol. IV, P. 226
9. C. P. No. 1 of 1913-14

జ్యమునకు పట్టాభిషిక్తుడయ్యెను.[10] నిజపట్టబంధ సమయమున సంప్రార్థితుడై యీతడు కౌండిన్యగోత్రుడును, వేదవేదాంగ పారంగతుడును, క్రమవిదుడును, 'ఉమ్మరకంతిబోళు'[11]ను, రేవమయ్యమనుమడును, ద్రోణభట్టు కుమారుడునైన పోతమయ్యకు ఉత్తరకండేఱ్వాడి విషయములోని కూకిపఱ్ఱుగ్రామమును దానమొసంగెను[12]. ఇతనికిని ఇతని దాయాదులకును జరిగిన యుద్ధములలో పెక్కురుబ్రాహ్మణులుకూడ యోధులైనిలిచి, తమశస్త్రముల వాడిమియు, అస్త్రములపోడిమియు జూపి భీమభూపాలుని కృతజ్ఞతకు పాత్రులైరి. ఇట్టివారిలో కౌండిన్యగోత్రుడును, వాజసనేయ బ్రహ్మచారియు, సబ్బిశర్మపౌత్రుడును, విడిశర్మపుత్రుడునగు రంగాధికక్కరాభిధానుడు పేర్కొనందగినవాడు. ఈ వీరవరేణ్యుడు అనేకకాలమున దనకుజేసిన 'ఖడ్గసహాయము'ను పాటించి యితనికి భీమభూపాలుడు పండిపాకగ్రామమును దానముచేసెను.[13] ఒంగనలరు దనకును, దనవంశమునకును ద్రోహులై ప్రవర్తించిన దుర్నయులను తెగురీతిని శిక్షించి భీమభూపతి ద్రోహార్జునుడను బిరుదమును ధరించెను. ఇతనికి శౌచకందర్పుడనియు నేఱాక బిరుదము కలదు.

చాళుక్యరాష్ట్రకూటయుద్ధములు బహుకాలము జరగినను భీమనృపాలుని సమరకౌశలమున కాటపట్టులై తనర్చిన యుద్ధభూములేవియో మనకు దెలియరాదు. కాని వానిలో విరజాపుర, నిరవద్యపుర, పెరువంగూరుగ్రామములు మాత్రము శాసనములందు పేర్కొనంబడినవి. నిరవద్యపుర, పెరువంగూరుయుద్ధములలో పదునాల్గేండ్ల ప్రాయముగల భీమరాజతనయుడైన ఇఱ్ఱిమర్త్తిగండడు అభిమన్యుకుమారునింబోలె పరాక్రమించి శత్రువులను సంహరించి సంస్తుతిగాంచెను. నిరవద్యపురరణమున అశేష కరితురగ ధనుర్ధరాదులచేత నుదగ్రమైన వల్లభసేనను గజయూథుడై మృగపతిహరిణములనువలెనే చెదరగొట్టి అనన్యసామాన్య సమరవిద్యాప్రావీణ్యమును గనబఱిచెను. పెరువంగూరు గ్రామరణమున వల్లభదండనాయకుడైన దండెన గుండయ యను నాతడు విజృంభించి చాళుక్యసైన్యముల నురుమాడుచుండ ఈవీరకుమారుడు ధీరాత్ముడై చెదరిన తన బలములను జేమూపి నిలువరించి వాటికి ధైర్యము నూలుకొల్పి, శత్రుసైన్యముపై గవిసి దానిని చీచీచెండాడుటయేకాక కుంతాయుధహస్తుడై యొక మదపుటేనుగునుండి యావల్లభదండనాయకుని పొడిచి యాతని గథావ

10. భీముని అత్తిలి తామ్రశాసనము.

11. బోళు అనునది బోయఅనుదాని బహువచనము. ఏకవచనమున బోండు, బోఁడు, బోయఁడు అనురూపములును ప్రాచీనశాసనముల గానవచ్చును బోళుపదము నిచ్చట గౌరవవాచకముగ గ్రహింపబడినది. ఈ 'బోయ' యను విశేషణవాచకమునుగూర్చి శాలంకాయన నందివర్మ పెదవేగిశాసనమును చూడుడు.(భారతి సం.౧, సంచిక ౬.)

12. Ep. Ind. Vol, V, Page 127.

13. అత్తిలితామ్రశాసనానుబంధమున పండిపాక తామ్రశాసనము.

శేషునిం గావించి, లాటాధిపతులను, దాయాదులను జీమూతపుంజమును జంఝూనిలమట్లు పోద్రోలెను. విరోధిభూనాథు లీచాళుక్యకుమారుని రణక్రీడానైపుణికి వెఱగుపడియు భీతినొంది, తంత్రములం బన్ని యుద్ధాంతరమున నాతని నూరకపోనీకచుట్టు ముట్టి కడతేర్చిరి.[14]

భీమభూపతి కీకుమారవీరునిపై వాత్సల్యము మెండు. తండ్రి వాత్సల్యమును చూరగొనిన యీ వీరకుమారుడు పిన్న వయసుననే మహాదాతయై, యర్థిజనంబులకు ధనము నొసంగి గొప్పకీర్తి సంపాదించెను. భీమరాజీరాజకుమారునికి పారలౌకిక క్రియలు నిర్వర్తించి, యాసమయమున 'విద్యాస్థాన పారావారపారగు'లైన నలువది యైదుగురు బ్రాహ్మణులకు ఉత్తరకండేర్వాడి విషయములోని వెడతులూరు గ్రామమును దాన మొసంగెను.[15]

భీమభూపాలుని రెండవ కుమారుడైన విజయాదిత్యుడుకూడ ఇఱిమర్తిగండనికి తీసిపోయిన వాడుకాడు. ఆతడును నిజముగ విజయాదిత్యుడే. ఈతని శౌర్యపటిమకు సాక్షీభూతమై నిల్చినస్థలము విరజాపురము. విరజాపురసంగ్రామమున నీతడు రాష్ట్రకూటసైన్యము నోడించి, యచ్చట తన విజయచిహ్నముగ నొక కీర్తిస్తంభమును ప్రతిష్ఠించెను.[16] అప్పుడు సమరశాస్త్ర విశారదులైన యిట్టి శౌర్యమూర్తులుండిరి గనుకనే చాళుక్య రాజ్యలక్ష్మి వేంగీసింహాపీఠమునుండి కదలలేదు.

ఇఱిమర్తిగండ, విజయాదిత్యులను గుఱించి చెప్పినట్లు మూడవతనయుడైన విక్రమాదిత్యునిగుఱించి, ఆతడీచాళుక్యరాష్ట్రకూట సమరముల తండ్రియైన భీమరాజునకెట్లుతోడ్పడినదియు శాసనము లేమియు జెప్పుటలేదు. ఆత డప్పటి కింకను బాలుడై యుండుటయే యిందులకు కారణము కావచ్చును. ఇఱిమర్తిగండడే పదునాఱేండ్ల ప్రాయముగలవాడైన యప్పుడు ఆతనికంటె తరువాతివాడు కాదగు నీవిక్రమాదిత్యుడు బాలుడై యుండునని యూహించుట సమంజసము కాకపోదు.

'పెరువంగూరు విరజాపుర నిరవద్యపురము' లను నీమూడు గ్రామములును అప్పుడు యుద్ధము జరిగిన చోట్లని మనకు దెలిసినను అవి యెచ్చటివో తెలిసికొనుటమాత్రము కష్టముగ నున్నది. పెరువంగూరన పెద్దవంగూరగునేమో. వంగూరను పేరుగల గ్రామమొకటి ఏలూరుతాలూకాలో కలదు. అదియే పెరువంగూరగునేమో సంశయింప దగియున్నది. విరజాపుర మిప్పటి విజాపురమని కొందఱి యభిప్రాయము. ఇది యగునని కాని, కాదని కాని చెప్పుటకు తగిన యాధారములు కానరావు. నిరవద్యపురము తరువాతి చాళుక్యశాసనములలో[17] 'నిరవద్యప్రోలు' అనియు పేర్కొనం

14. C. P. No. 1 of 1913-1914.
15. Ibid.
16. Ind. Ant. Vol. XIII, P. 213.
కలివర్మ పెన్నేఱు తామ్రశాసనము.
17. S. I. I. IV. No. 1243; C. P. No. 3 of 1921-22;

బడినది. ఆశాసనములందు పేర్కొనంబడిన యితర గ్రామములసంగతి ననుసరించి చూడగా ఇది యిప్పటి నిడదవోలు అయియుండవచ్చు ననుట కవకాశము కలదు.

మంగియువరాజు జ్యేష్ఠపుత్రుడైన రెండవ జయసింహావల్లభుని (క్రీ. శ. ౭౦౧-౭౧౮) పెనుకపఱ్ఱు దానశాసనమున ననుసరించి యీరాజునకు 'నిరవద్య' బిరుద మున్నట్లూహింప నగును.[18] ఇదియే నిజమైనయెడల ఆనగరము రెండవ జయసింహ వల్లభుని పేర కట్టబడి, చాళుక్యులకాలమున ప్రసిద్ధికివచ్చిన ముఖ్యదుర్గములలో నొక్కటియై, పేరును పెంపును గాంచెనని చెప్పవచ్చును.

విష్ణువర్ధన నామాంకితులైన చాళుక్య ప్రభువులలో నీభీమరాజు ఆరవవాడగుట ఈతనిని ఆఱవ విష్ణువర్ధనుడనియు, భీమనామాంకితులలో నీతడు ప్రథముడగుట ప్రథమచాళుక్యభీముడనియు నందురు. పరాక్రమవంతుడై యీతడు తన పెదతండ్రియైన మూడవ విజయాదిత్యుడు సంపాదించిన కళింగమును కూడ నిలబెట్టుకొని వేంగితోగూడ దానిని పరిపాలించెను. చాళుక్యాధికారము ఈతనికాలమునను కళింగముపై సాగుచుండెననుటకు ఎలమంచి కళింగదేశ, దేవరాష్ట్రవిషయములకు సంబంధించిన యీతని తామ్రశాసనమే తార్కాణము[19].

భీమభూపాలుడు మహారాజాధిరాజపరమేశ్వరుడు: పరమబ్రహ్మణ్యుడు: సర్వలోకాశ్రయుడు. ఇతడు గాంధర్వవిద్యాభిమానియై, తద్విద్యయందు ప్రవీణులైనవారి నాదరించి, దానాదికములచేత సత్కరించి పోషించెను. ఈ భీమభూపాలుని అత్తిలి తామ్రశాసనము ఉట్టిసమస్తగాంధర్వవిద్యావేదినియైన 'చల్లవ' యను వేశ్యాంగనకీయబడిన దానమును దెలుపుచున్నది.[20] శివభక్తిపరాయణుడై భీమభూపాలుడుచాళుక్య భీమేశ్వరుడను పేర ఈశ్వరుని ప్రతిష్ఠించి ఆదేవునికి రమ్యహర్మ్యమును గట్టించి కీర్తిగాంచెను.[21] ఈచాళుక్యభీమేశ్వర దేవహర్మ్యమున్న గ్రామమే నేడు చాళుక్యభీమవరమను పేర బరగుచున్నది. ఇది కాకినాడ తాలూకాలో చామర్లకోట గ్రామమునకు ప్రక్క గలదు. ఈ చాళుక్య భీమేశ్వరక్షేత్రమే కుమారారామమని ప్రసిద్ధికెక్కినది.[22] ఈ భీమభూపతి ప్రోత్సాహమున చట్టపనామాంకితుడైన

18. భారతి సం. ౧, సంచిక ౧౦, పుట ౧౮౧, ఫుట్‌నోటు 3.

19. C. P. No. 14 of 1908-1909.

20. అత్తిలి తామ్రశాసనము.

21. Ep. Ind. Vol. IV. P. 226.

22. చాళుక్యభీమవరము శాసనములు చూడుడు; ఈక్షేత్రము శ్రీనాథుని భీమేశ్వర పురాణమునందును పేర్కొనంబడినది.

"సరిసామంతుడు శ్రీకుమారవనికాచాళుక్య భీమేశ్వరే
శ్వరదేవుం డుపకంఠబాంధవుడు శ్రీసంవేద్య రాడ్భైరవుం
డితవుం బొర్వున బల్వతేశుడు మృకండేశుండుగా నేలెని
ద్ధరణీమండలి భీమనాథుడు నిరాతంక ప్రతాపోద్ధతిన్.—ఆ ౨. ౯౯.

యీతని సామంతుడొకడు భీమభూపాలుని పరిపాలనము పదునేడవ సంవత్సరమున అనగా క్రీ.శ. ౯౦౯-వ యేట బెజవాడలోని ఇంద్రకీల పర్వతముమీద పార్థేశ్వరాలయమును గట్టించెను.[23]

విక్రమాదిత్య తనూభవుడైన యీవిష్ణువర్ధనుని పరిపాలనమున ప్రారంభదశలో వేంగీరాజ్యము అల్లకల్లోలముగ నుండినను కాలక్రమమున సందు శాంతి సంస్థాపితమై, దేశము పాడిపంటలకు నెలవయ్యెను. ఈతడు క్రీ. శ. ౮౯౨ మొదలు ౯౨౨ వఱకు ముప్పదిసంవత్సరములు జనరంజకముగ పరిపాలించి పరలోకమున కేగెను.

ఆతని యనంతరము అతని కుమారులలో నగ్రజు[24]డైన విజయాదిత్యభూపాలుడు రాజ్యమునకు వచ్చెను. విజయాదిత్య నామాంకితులైన చాళుక్యరాజులలో ఈతడు నాలవవాడు. కొల్లభి[25]గండ విజయాదిత్యుడనియు[26], కొల్ల

ఈకుమారారామము ప్రసిద్ధములైన పంచారామక్షేత్రములలో నొకటి. చాళుక్యభీమేశ్వరాలయము నందలి ప్రాచీనశాసనములలో నిది కుమారారామమనియే పేర్కొనంబడినది. దీనికే భీమారామమనియు నామాంతర మున్నట్లు భీమేశ్వరపురాణమువలన దెలియుచున్నది. ధరణాలకోట అమరారామము, గునుపూడి (భీమవరము తాలూకాలోని యిప్పటి గునుపూడి) సోమారామము, పాలకోట (నరసాపురంతాలూకాలోని యిప్పటి పాలకొల్లు) క్షీరారామము, 'చాళుక్యవంశరాజధాని యగు చాళుక్యభీమవర నామగ్రామంబు......భీమారామము', దక్షారామము—ఇవి పంచారామములుగ భీమేశ్వరపురాణమున దెలుపబడినవి. క్రీ. శ. ౧౧౮౬ వ సంవత్సరమునాటి శాసనమొకటి పంచారామముల నిట్లు పేర్కొనుచున్నది:

"భీమాపురము డాకరేమి వాల్కొలను దా, చ్యారామపురి శ్రీమదమరడాలు
అను నంధ్రధరణి పంచారామముల మహా, దేవరలకు......................."

ఇందలి దాక్షారామము, అమరారామము, క్షీరారామములు మనకు దెలియుచునేయున్నవి గాన మిగిలిన భీమాపురము డాకరేములలో ఏదియో యొకటి చాళుక్య భీమవరము, మఱియొకటి గునుపూడియు కావలసియుండును. దాక్షారామ శాసనములలో నాగ్రామము 'పెద్దడాకరేమి' అని పేర్కొనంబడినది అచ్చటి దేవుని పేరుకూడ భీమేశ్వరుడే యగుటచేత దానికి 'పెద్దడాకరేమి' యనియు, కుమార భీమేశ్వరస్థానమగు చాళుక్య భీమవరమునకు డాకరేమి లేక చిన్నడాకరేమియనియు వ్యవహారనామముండెడిదేమో? డాకరేమి ప్రాకృతరూపము. ఇదియే సంస్కృతమున దాక్షారామమైనది. ఇచ్చట భీమేశ్వర ప్రతిష్ఠయై యీక్షేత్రము పది పదునొకండు శతాబ్దులలో కాలాముఖశైవ విజృంభణకాలమున ప్రధానశైవక్షేత్రములలో నొకటిగ ప్రసిద్ధిజెంది ప్రాముఖ్యము గన్నప్పుడు పవిత్రత హెచ్చుటకై నామసామ్యముండుటచేత దీనికి దక్షునామముడిపెట్టి యుందురు.

23. Ep. Coll. 833 of 1917.

24. Ep. Ind. Vol. VII, P. 177.

25. ఈపదము శాసనములందు కొల్లభియనియేకాక కొల్లబియనియు గలదు. కొల్లభిగండబిరుదము కమ్మనాటిని క్రీ. శ. పదిపదునొకండు శతాబ్దులలో పాలించిన తెలుగుచోళులలోను గానవచ్చుచున్నది.

"బల్లహుతో ఘనబిజ్జన, వల్లాటనవచ్చు పాముఁబట్టినఁగని యా
బల్లహుఁ డిచ్చె గుణాంకము, కొల్లభిఁగొని జనులుగండగోపాలుఁ డనగ."

—ఓపిలిసిద్ధి చోడరాజు కొణిదెనశాసనము.

26. Ep. Ind. Vol. VII, p. 177.

భిగండ భాస్కరుడనియు[27], కొల్లభిగండ డనియు[28], కలియర్త్యంకుడనియు[29], కలియర్తిగండ డనియు[30] నీతనికి నామాంతరములు కలవు.

ఇతడు తనతండ్రియైన భీమభూపతి జీవించియుండగనే తన యనుపమాన భుజబలమున వైరివర్గమును విధ్వస్తమొనరించి పరాక్రమవంతుడని పేరొందెను. ఈతనికి 'చాళుక్యకుల కల్యాణ పరంపరానియోగాధి కృతపట్టవర్ధినీ' వంశజుడును, స్వామ్యనుజ్ఞాప్రకారము దుర్ధర్ష బలుండయిన దద్దరుడనువానిని జంపిన కుబ్జవిష్ణు వర్ధనానుచరుడగు కాలకంప వంశప్రసూతుడును, సోమాదిత్య పౌత్రుడును, పృథివీరాజ పుత్రుడును, కుంతాదిత్య నామాంతరుడును అయిన భండనాదిత్యుడనువాడు విశ్వాసపాత్రుడైన భటుడును, అనుచరుడునై పెక్కుయుద్ధముల అతనికి తోడ్పడి స్వామిహితము నెఱవేర్చుచు వచ్చెను.

మూడవ విజయాదిత్యుని కాలమునుండియు చాళుక్యాధికారమునకు లోబడియున్న కళింగాధిపతులు ఈ విజయాదిత్యుని కాలమున స్వాతంత్ర్యమును సంపాదించుటకై ప్రయత్నించి యుండవచ్చును: దానంజేసియే యీతడు కళింగదేశముపై దాడివెడలి వారిని జయించినట్లు చాళుక్యశాసనములు నుడువుచున్నవి.[31] ఈతడు తండ్రి, పెదతండ్రులవలెనే త్రికళింగాటవీయుక్తముగ వేంగీమండలమును పరిపాలించెను.[32] ఈతని దానశాసనము లేవియు నింతవఱకు దొరకలేదు.

ఇంతటి స్వల్పకాలము మాత్రమే యీతడు పరిపాలించుటకు దాయాదుల కయ్యములో, శత్రువుల దండయాత్రలో కారణమై యుండవచ్చును. విరజాపురమున జరిగిన సంగ్రామమున నీతడు వీరస్వర్గము చూరగొనెనని యొకానొక శాసనము చెప్పుచున్నది;[33] కాని పెక్కు చాళుక్యశాసనములు విరజాపురమునందలి యీతని కీర్తిస్తంభప్రతిష్ఠనే యుగ్గడించుచున్నవి. అందువలన విరజాపుర యుద్ధమున నీతడు నిహతుడయ్యెనన్న విషయము నందలి యాథార్థ్యము సంశయింపదగియున్నది. అట్లుకాక కీర్తిస్తంభప్రతిష్ఠయు, నిహతుడగుటయుగూడ సత్యములే యగునెడల, విజయాదిత్య నృపాలునికిని, ఆతని శత్రువులకును విరజాపురమున రెండుమారులు యుద్ధము జరిగెననియు అందు మొదటిమాఱు విజయాదిత్యుడు విజయమునొంది, యచట దన విజయచిహ్నముగ కీర్తిస్తంభమును ప్రతిష్ఠించెననియు, రెండవమాఱు జరగిన యుద్ధమున నతడు నిహతుడయ్యెననియు సమన్వయించుకొనదగును.

---

27. Ind. Ant. Vol. XIII, p. 248.
28. Ep. Ind. Vol. IV, p. 226; Ep. Ind. Vol. VII. p. 177.
29. S. I. I. p. 36; Ind. Ant. Vol. XIII, p. 50.
30. Sewell's Lists of Antiquities, Vol. II, p. 13, No. 84.
31. Ind Ant. Vol. XIII, p. 213.
32. Ep. Ind. Vol. V, p. 131.
33. C. P. No. 23 of 1916-1917.

ఈ విజయాదిత్యునికి ఇరువురు భార్యలు కలరు. అందొకరిపేరు మేటాంబ[34]. రెండవ భార్యపేరు తెలియరాదు. ఇరువురు భార్యల యందు నాతని కిరువురు కుమారులు కలిగిరి. అందొకనిపేరు రాజమహేంద్రాపరనామము గల అమ్మరాజు; రెండవ వానిపేరు విష్ణువర్ధన నామాంతరముగల భీమభూపాలుడు. ఈ భీమ భూపాలుడే మేటాంబా నందనుడు. అమ్మరాజు తల్లిపేరు మనకు దెలియదుకాని యాతడు చాళుక్యశాసనములలో విజయాదిత్యుని అగ్రసూనుడని చెప్పబడియున్నాడు;[35] ఇందువలన నితడు పట్టమహిషికి జన్మించినవారిలో జ్యేష్ఠుడనికాని,లేక చాళుక్యశాసనముల ననుసరించి కొందఱు చెప్పునట్లు ప్రప్రథమమున జన్మించిన వాడని కాని చెప్పవలసి యుండును. ఈ భీమ భూపాలామ్మరాజు లిరువురిలో అమ్మరాజ భూభుజుడే తండ్రియనంతరము రాజ్యమునకు వచ్చెను.

సాధారణముగ చాళుక్యులలో నితని పూర్వులకువలెనే యితనికిని వేంగిసింహాసన మంత సులభముగ స్వాధీనము కాలేదు. కొల్లభిగండ విజయాదిత్యునికి విక్రమాదిత్యుడను పేరుగల సోదరుడుండినట్లు మనకు దెలియును. ఆతడును, అమ్మరాజ రాజమహేంద్రుని యితర దాయాదులు మఱికొందఱును ఏకమై వేంగీచాళుక్యులలోని ప్రధానపాలక కుటుంబమునకు సహజశత్రువులైన రాష్ట్రకూటులతో జేరి ఆతనికి చాళుక్యరాజ్యము వశముకాకుండ కుట్రలు పన్నజొచ్చిరి.[36] వారు తుదకు అమ్మరాజుయొక్క తండ్రి తాతలనాటినుండియు అత్యంతము విశ్వాసపాత్రులుగ బనిచేసిన సైన్యాధిపతులను, సేవకులను, తుదకు ప్రజలనుగూడ తమపక్షమునకు త్రిప్పుకొని అతనిపై విక్రమించిరి. అయినను ఆతడు మేరుపర్వతమువలె చలింపక, ఖడ్గైకసహాయుడై దాయాది విరోధివర్గముల నుఱుమాడి ప్రతాపము జూపియు, శక్తిత్రయసంపన్నుడై చతుర్విధోపాయములను ప్రయోగించి కొందఱిని లోబఱుచుకొనియు జనులను వశీకరణము చేసికొని తుదకు వేంగిరాజ్యమునకు పట్టభద్రుడయ్యెను. ఈతడు ప్రథమచాళుక్య భీమసైన్యాధిపతియైన మహాకాలునికి పెన్నాతవాడి విషయములోని ద్రుజ్జూరు గ్రామమును[37], కొల్లభిగండ విజయాదిత్య సేవకుడైన భండనాదిత్యునికి కండేఱువాడి విషయములోని గొంటూరు గ్రామమును[38] దానముచేసినట్లు శాసనములు కలవు. పైనుడివిన విషయములతో వీటిని సమన్వయించి చూచినచో మహాకాల,

34. Ep. Ind. Vol. V, P. 134.
శాసనములందు ఈ ట (ఢ) పొందిన మార్పులనుబట్టి చూడగా ఈ 'మేటాంబ' అనుపేరును ఇప్పుడు 'మేడాంబ' అనియు, 'మేళాంబ' అనియు, 'మేలాంబ' అనియు, తుదకు 'మేహాంబ' అనియు ఉచ్చరింపవచ్చును.

35. Ep. Ind. Vol. VII, p. 177.

36. S. I. I. Vol. I, p. 39. No 36.

37. Ep. Ind. Vol. V, p. 131.

38. S. I. I. Vol. I, p. 39.

కుంతాదిత్యు లిరువురును మొట్టమొదట శత్రు పక్షమున జేరగా, పిదప అమ్మరాజు దానో పాయమున వారిని తనపక్షమునకు త్రిప్పుకొనె నని యోజింపదగియుండును; లేదా యీకష్ట కాలమున వారలిరువురును అత్యంతము తోడ్ప డి యీతనికి వేంగిసింహాసనము నిలుచునట్లు చేయుటచేతనైనను కావచ్చును అమ్మరాజు వారిని దానాదికముల సత్కరించియుండును. కాని, తండ్రితాతలనుండి వచ్చువారు మొదట పరరాజుపక్షమున గలియగా, నీతడు వారిని దనపక్షమునకు ద్రిప్పుకొనెనని శాసనములు నుడువుచుండుటచేత మొదటచేసిన సమన్వ యమే సరియైనది కావచ్చును. ఎట్లయిననేమి తుదకు విజయాదిత్యాగ్రసూనుడైన అమ్మ రాజ రాజమహేంద్రుడు వేంగిమండలమునకు పట్టభద్రుడయ్యెను: శత్రువుల తంత్రములు చిర కాలము సాగలేదు.

అమ్మరాజ నామాంకితులైన చాళుక్య నృపతులలో నీతడు మొదటివాడు: ఇతనికి రాజమహేంద్రుడనియేగాక విష్ణువర్ధనుడనియు నామాంతరము కలదు. ఇతడు సర్వలోకా శ్రయ బిరుదాంచితుడు.

ఇతని కాలమున రాజ్యము శాంతముగ నుండెను. రాష్ట్రకూటనృపాలుర యలజడి తగ్గెను. రెండవ కృష్ణవల్లభుని యనంతరము కొంతకాలము వఱకు సమర్థులైన రాజులు సింహాసనమునకు వచ్చియుండలేదు. కృష్ణ వల్లభుని కిరువురు భార్యలు కలరు. వారిరు వురివలన నాతనికి జగత్తుంగు డనియు, బద్దిగ అమోఘవర్షుడనియు పేర్లుగల యిరు వురు కుమారులు కలిగిరి. జగత్తుంగుడు రాజ్య మునకు రాకుండగనే కాలధర్మము నొందెను. అందువలన కృష్ణవల్లభుని యనంతరము ఆతని పౌత్రుడును, జగత్తుంగుని పుత్రుడు నగు నిత్య వర్ష బిరుదాంచితుడైన (మూడవ) ఇంద్రభూ పాలుడు రాష్ట్రకూట సింహాసనము నధిష్ఠిం చెను. ఈతడు కూడ రాష్ట్రకూటరాజ్యమును చాలకాలము పాలించి యుండలేదు. ఈతనికి అమోఘవర్షుడనియు, గోవిందభూపాలుడనియు నిరువురు కుమారులుండిరి. ఈ యమోఘవర్షు డు రాజ్యము చేయలేదనియు, నాతడు తండ్రి యైన ఇంద్రరాజు పరలోకగతుడైన యనతి కాలముననే తనువు చాలించెననియు తెలియు చున్నది. అందువలన ఇంద్రభూపతి యనంత రము ఆతని ద్వితీయపుత్రుడైన గోవిందరాజు రాష్ట్రకూటులకు రాజయ్యెను. ఈతనికి ప్రభూ తవర్ష, సువర్ణవర్ష, నృపతుంగ,వీరనారాయణ, నృపతిత్రినేత్రాది బిరుదములు కలవు. వేంగీచా ళుక్య ప్రభువైన అమ్మరాజ రాజమహేంద్రుని కీతడు సమకాలికుడు. అమ్మరాజుయొక్క పరి పాలనా ప్రారంభదశలో నీతడు వేంగీరాజ్య మును కల్లోలపఱుచుటలో గొంతవఱకు కృత కృత్యుడైనను తుద కాతని రాజనీతివలనను, బుద్ధి కుశలతవలనను ఈ గోవిందరాజుయొక్క తంత్రములు భగ్నము లయ్యెను. అయినను ఆశాప్రపూరితములైనతృష్ణావలోకనములతో నాతడు వేంగీరాజ్య రాజకీయపరిస్థితులను గని పెట్టుచునే యుండెను. అమ్మరాజ విష్ణువర్ధను డు సమర్థుడును, రాజనీతి చతురుడును, సమర విద్యాపారంగతుడు నగు పరిపాలకు డగుటచే

గోవిందరాజుయొక్క యాటలు సాగిరాలేదు. చాళుక్య-రాష్ట్రకూట సంగ్రామములు చాల కాలమునుండి జరుగుచుండుట చేత, ఇంత కాలము నుండియు రాష్ట్రకూట చాళుక్యులలో నెవరు జయించుచు వచ్చినను చాళుక్యరాజ్యమైన వేంగిదేశమున కాలక్రమమున గొన్ని రాష్ట్రకూట కుటుంబములు స్థిరనివాసముచేసికొని వర్ధిల్లజొచ్చినవి. వేంగిదేశముమీదను, చాళుక్యాధీశులపైనను భక్తిగౌరవాభిమానములుగల రాష్ట్రకూటులను చాళుక్యరాజులు ఆదరించి, సమ్మానించుచు వచ్చిరి. క్రమక్రమముగా రాష్ట్రకూటులు చాళుక్యసేనలో సైనికులుగను, రాజ్యమున సామంతులుగను, రాజ్యపరిపాలనమున సేవకులుగను జేరి ఆంధ్రదేశ నివాసులైరి. సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజయిన మొదటి అమ్మరాజు మాన్యఖేట పురవరేశ్వరుడననియు, మహారట్టవంశజుడననియు జెప్పకొన్న ఇందపరాజనునతనికి వెలనాడు విషయములోని పులివఱ్ఱునొసంగి, యాతనిం దన సామంతుని గావించుకొని యాదరించెను.[39] ఈతడు ఇందపరాజనునతని పౌత్రుడని తెలియుచున్నది. కాని యీతనికిని, మాన్యఖేటము రాజధానిగా నప్పుడు పాలించుచుండిన రాష్ట్రకూట పాలకవంశమువారికి నేవిధమైన సంబంధము నున్నట్లింతవఱకు దెలియరాదు. ఎట్లయిన నేమి, వేంగిదేశముపై నభిమానము గలిగి, దానిని మాతృదేశము చేసికొని, చాళుక్యాధికారమునకు లోబడియుండిన విదేశీయులకును తగినగౌరవాదరణములుజరుగుచుండెనని యూహించుటకీవిషయము తార్కాణముగ నున్నది.

ఈ రాజమహేంద్రుని కాలమున ఆతని పేరనే యిప్పటి రాజమహేంద్రవరము కట్టబడినట్లును, ఆతడే చాళుక్యరాజధానిని పెదవేగినుండి రాజమహేంద్రవరమునకు మార్చినట్లును గాథకలదు. రాజమహేంద్ర బిరుదాంచితులైన చాళుక్యప్రభువులు ఇంతకు పూర్వమెవ్వరును లేకపోవుటచేత పైగాథలో కొంత సత్యము కలదనుటకు అవకాశము కలదు. ఈతడు క్రీ. శ. ౯౨౧ మొదలు ౯౨౮ వఱకు నేడేండ్లు పరిపాలించెను.



39. C. P. No. 3 of 1923-24.



పెమ్మరాజు లక్ష్మీపతిగారు

ధర్మాత్ముని తులకావ్యవి, నిర్మాణచణున్ వివేకవినయున్ గవితా
మర్మోపదేష్ట, వేంకట, శర్మాహ్వయుఁ దలఁతు భక్తిసంగతమతినై.

క. బ్రాహ్మణగుణములు లేకయు, బ్రాహ్మణగృహమందు సంభవము గని యతన్
బ్రాహ్మణుఁడని చెప్పెడి యం, బ్రహ్మ యొకఁడు తిరుగు నొక్కగ్రామమునందున్.

సీ. నేలంపుటంచు పాదాలపై జీరాడ, పట్టుదోవతి గూడ కట్టు గట్టి
యొడ్డాణమును బోలు నొకతోలుపటకాను, పొలుపారగా నడుమున బిగించి
గుండీలు లేకుండ కుట్టుచేతులు కల్గు, జుబ్బానుబోలు కంచుకము దొడిగి
కొామరారు సరిగదుకూల మొక్కటి మడ్చి; పైటవోలెను వల్లెవాటుగూర్చి
యొక్కముంజేత గడియారగ; మొకటు రవలు, చెక్కియున్నట్టి మణికట్టు, శిరముపైన
త్రిక్కపాటయును గల్గి టక్కుజూపు, పురుషవేశ్యయె నాడగి తిరుగుచుండు.

క. పొగయోడనుండి యప్పుడు, దిగివచ్చిన తెల్లదొరలతీరున నాతం
డగపడు నొక్కొకపట్టున, నగరిజనము తన్నుజూచి నల్లదొర యనన్.

క. చదివెను, చక్కనిపాండితి, యొదవెను; ప్రారబ్ధకర్మమో ! మరియేమో !
పదుగురు తులువలగూడుచు, మదమున జరియించు నీతిమాలినపనులన్.

ఉ. ఆయతకాంతిదీధితు లజాండముఁ గప్పెడు బ్రహ్మతేజ మే
మాయెనో మాయమై, యటు కటా వికటాకృతి వచ్చె, యౌవన
ప్రాయవిలాసనవ్యరుచిరంబులు కాక కపోలవాటికా
స్నాయువు వెండి చూడ్కికి నసహ్యములై కనుపట్టు నెంతయున్.

ఉ. అయ్యయు నమ్మయున్ దగ నహర్నిశమున్ బని పూని చెప్పి యా
కొయ్యను మార్పలేక కడకున్ కొడుకున్ విడనాడి వృద్ధులై
యయ్యమరేంద్రలోకసుఖ మందిరి; యందరు నిందచేయ నీ
యయ్య చరింపజొచ్చెను నిరంకుశుఁడై మదమున్ వహించుచున్.

ఉ. వారక వడ్డికిచ్చి కడు వర్ధిలజేయుచు తండ్రి నీర, మా
హారము కూడ మాని శ్రమలంది గడించిన మేటివిత్తముల్
మారిచి యాస్తినంతయు సమాప్తము చేసె నతండు యౌవన
స్వైరవిహారుడై నయవిచారవిహీనత నొక్కమాత్రలోన్.

క. పలికెడి దేమిక తుదకున్, గలుద్రావుట మాంసఖాదనంబనుపనులన్
మెలగిన కులము జనంబులు, వెలివెట్టిన నైన దా వివేకరహితుడై.

క. జూదం బాడుట త్రాగి వి, వాదము లాడుటయు వేశ్యభామాకేళీ
మోదరతుండగుటయు గ్ర, వ్యాదజనముగూడి వేటకై యరుగుటయున్.

వ. మున్నగు దుర్వ్యసనంబులం దగిలి యజస్రంబు విహరించుచుండు.

ఉ. ఆపురిచెంగటన్ గిసలయప్రసవప్రకరప్రభాసము
ద్దీపితచూతభూరుహతతిన్ విలసిల్లు విహంగముల్, కలా
లాపకలాపలాలితవిలాసము లొల్క మనోజ్ఞలాస్యకే
ళీపరిశోభితప్రణయలీలల దేలుచు జూడ్కి నాగుచున్.

౨

మ. భుజమం దొక్కతుపాకి దాల్చి కడు నింపుల్ నింపు తద్భూరుహ
వ్రజసంవాసితనుల్లసత్ఖగకులారావంబు లాలించి వే
డ్క జరింపన్ జనె నొక్కనా డతడు వేటాడంగ నవ్వేట స
ర్వజనంబుల్ తను నింద సేయగ సఖర్వప్రవ్యగరోద్వృతిన్.

గీ. సతతహింసాపరత్వదోషాతిరేక, దారుణానలతాపసంతప్తు డగుచు
సృష్టి బాలిచ్చి పెంచెడు ప్రేమరసము, హృదయకుసుమమరందమే యింకిపోయె.

చ. లలితనభోవినీలిమవిలాసరసార్ద్రిములై రసాలమం
జులసుమమంజరీనిచయశోభల దేలి విహంగనిస్వనా
వళు లలరారె గోమలశుభద్యుతు లీన వనాంతలక్ష్మి తా
గలకలనవ్వుచున్న దనగా దగు మోహనలీల దేలుచున్.

గీ. ఆవిహంగసుమధురగానామృతమున, జేసియైన, నామూర్ఖహృత్ క్షేత్ర మపుడు
ప్రేమబీజము లవి యంకురింపరాని, కటికరానేలవోలె కర్కశతదాల్చె.

ఉ. అంచితదేహవల్లరు లొయారముగా బెనగొంచు, మించి పు
ష్పించిన యారసాలతరుబృందములన్ బెనగొన్న యానికుం

జాంచలవీథు లారయుచు నం దొకచోట మృదూక్తులన్ గుబా
ళించెడుగువ్వజంట రవళిం జెవి జేర్చుచు బొంచి చూచుచున్.

మ. కుసుమోపేతలతావితానముల నాకుం జొంపపుం జాయలన్
విసపుంజూపుల జొన్పి చొన్పి కలయన్ వీక్షించి వీక్షించి యం
దసమానప్రణయాతిరేక మధురవ్యాసంగలోలాంతరం
గసముద్భాసిత మైన యాపులుగు జంటం గాంచె వా డయ్యెడన్.

మ. అలసౌధాంతర భర్మడోలల నసూర్యంపశ్యలౌ పుట్టుభో
గులు లావణ్యవతీద్వితీయులగు నాక్షోణీశులం బోలె న
వ్యలతాంతైక గృహాంతరంబుల సమందానందసామ్రాజ్యము
జ్జ్వలగాంధర్వకళావికాస మొలయన్ బాలించుచున్ జొక్కుచున్.

ఉ. పూవుల బూవులట్టులు చివుళ్లజివుళ్లనుబోలె నేకమై
యావిహగద్వయం బటు లతావళికిం బ్రభవించి మించు తీ
రై విలసిల్లె నేర్పరుపరాక యటున్నను వానిదృష్టి తా
బూవులగ్రుచ్చుసూదివలె పోయెను లక్ష్యవిశుద్ధి యేర్పడన్.

క. ఏయుట కనువుగ నుండుట,కై యల్లన మెల్లమెల్ల నడుగుల నిడి యా
చాయల నొక్కనికుంజము, చాయ కరిగి పొంచి దృష్టి సారించి వెసన్.

సీ. కుడిరొమ్మున దుపాకిమడమను హత్తించి, డాచేయి జాచి గొట్టంబు బట్టి
నడు మొకించుక వంచి యెడమకా ల్ముందిడి, దృష్టితోడ తుపాకి ద్రిప్పుకొనుచు
గుడిచేతితర్జని గుఱ్ఱంబునడుగుభా,గంబున జేర్చి డాకన్ను మూసి
వలపలికంటితో పులుగుల గని గురి, చక్కజేయుచు మీటు నొక్కినంత
నంతలో గాలిచేత నిటటటు గదలి, యాపులుగుజంట గాపాడ నమరినట్లు
తీవ లడ్డమైన దుపాకి దెబ్బ సరిగ, పారదయ్యె నట్లయ్యు నప్పటునందు.

ఉ. ధా మనుమ్రోతతోడ నకటా పడిపోయెను ప్రాణహీనమై
యామిథునంబునందు నొకయండజ మయ్యెడ బుష్పపల్లవ
స్తోమము రాలె ధూమపరిధూసరితంబయి, యాక్షణంబునన్
వ్యోమతలంబుపై నెగిరిపోయెను దక్కినపక్షి గ్రక్కునన్.

చ. అటు వినువీథి కేగి వలయక్రమ మారగ రెండురెక్కలున్
దటతట గొట్టు చార్తనినదంబులు దిక్కుల నించుచుండె, తా

దటుకున భూమిభాగపతితంబగు నవ్విహగంబు డాసి యా
కటికకసాయి యప్పులుగుకంఠము చే నిఱికించె గ్రక్కునన్.

చ. కనులను దెల్లనౌపొరలు క్రమ్మెను, రక్తము కారుచుండె ము
క్కున, మెడ వ్రాలిపోయె; కడుగ్రూరత నమ్మెయి నున్నదాని జే
కొని యతడేగ గొంకొకనికుంజముపొంతకు దానిజోడు నిం
గి నెగురజొచ్చె నప్పుడరుక్రేవ దురంతవిషాదవేదనన్.

సీ. తీపారుప్రేముడితీవలల్లినలీల, నల్లిబిల్లిగ తీవ లల్లుచోటు
గమనీయ ప్రేమప్రకాశవికసనమన, గుసుమగుచ్ఛంబు లింపెసగుచోటు(?)
నెయ్యంపునెత్తావి నిగిడి సుడియునోజ, వికులతావులు వెల్లివిరియుచోటు
ప్రణయపీయూషవర్షప్రసారణమన; నలరుదేనియసోన లొలుకుచోటు
నిశ్చలప్రేమనిష్ఠాతపశ్చరణవి,ధానహూనుల కాశ్రమమైనచోటు
దుచ్ఛకశ్మలదుర్గంధదూషితముగ, కటకటా యొక్కమర్త్యమృగం బొనర్చె.

చ. జగ మొకనాటకంబట రసజ్ఞుడు దానట మానవుం డిసీ!
యగణితప్రేమభావసముదంచితనాట్యకళావిలోలహూ
ఖగమిథునంబు జంపితినికాని వసింపగబోలదొక్కొ! యే
మిగతి రసార్ద్రిహూహృదయమే యిటు లెండుచు గొయ్యపారినన్!

గీ. హృదయమున ప్రేమరసమది యొదవకున్న, బ్రణయరాగరక్తిమమెయి బరగకున్న
జిత్తమించుక రసస్పృష్టిచేయకున్న, బ్రతుకనేటికి జీవచ్ఛవంబువోలె.

3

ఉ. చెప్పగరానిబాధ తనచిత్తము నేచగ జిత్తబాధలన్
జెప్పగలేని యప్పులుగు చెప్పక చెప్పినబాధ చెప్పినన్
జెప్పినదానె మాటల నశేషవిషాదగభీరవారిధిన్
దెప్పలదేలుచుండెడు హృదింద్రియమే కనుగాక యేరికిన్.

ఉ. ఆగతిప్రేమగీతము లహర్నిశముల్ రచియించు వీణపై
తీగలరెంటియం దొకటితెగ్గెను; తక్కిన యొక్కతీగపై
మ్రోగదొడంగె నట్లశుభరోదనరావము నిర్నిమిత్త దుః
ఖాగమదోషదూషితజగంబున బ్రేమకు నిట్టివే గతుల్.

చ. మదిమదిఁజేర్చి ప్రేమగుణమంజుల బంధము నందుగూర్చి, ము
న్నదికినయట్టి జంటహృదయంబది చీల్చె గిరాతు డంత, నా

హృదయవ్రణంబునుండి ప్రవహించెడు శోణితధారలో కా నా
నుదితములయ్యె శోకవికృతోక్తి కలాపము లమ్ముఖంబునన్.

ఉత్సాహ. కిరుకిరుకిరుమని యొకేవిధాన నాతఁడి
జేరియరచు నట్టునిట్టు చెట్టు బుట్ట జేరు, దు
ర్వారదుఃఖభారమున, నరణ్యరోదనం బదె
వ్వారు విందు, దిక్కులేని పక్షికాదె, యింతకున్!

శా. శోకాలాపకలాపముల్ నిగిడి యచ్చో నెల్లెడల్ నిండ నీ
లోకంబంతయు నేడ్చుచున్న దనున ట్లుండెన్ సమీపస్థుడై
యాకర్ణించియు జాలినొంద డతడా వంతైన దత్కార్యలీ
లాకాఠిన్యపటిష్ఠమైన హృదయోల్లాసంబు దీపింపగన్.

మ. పలలం బబ్బెనటంచు నాతడలరున్; ప్రాణంబు భేదించు న
గ్గలపున్ శోకముజెందె నప్పలుగుసౌఖ్యంబిట్లు దుఃఖాంకపం
కిలమైపోయెడు; నిట్టి ద్వంద్వముల లంకెల్ గాక యోజించినన్
గలదే యెక్కుడయఖండ భావ మది లోకంబందు నెందేనియున్.

ఉ. పోయినపక్షితో నెగిరిపోయెను చాయయువోలె మాయమై
యాయెడస్వీయమైన హృదయద్విజరాజము, శూన్యగర్భమై
హేయమునైన కాయమొకయింపు ఘటింపమి మోయనొల్లకే
మోయఁకయుండరామి బెనుమ్రోత లెసంగగ మ్రోయుచున్నెడన్.

క. కువకువవాపోవుచు దన,కవడాయంగోరు, క్రూరకర్మునిగని, చే
రవెరచియరచును డెందం, బవియించెడు రోదనమున నలమటచెందున్.

మ. అపు డాపక్షిని గాంచి యాత డిది యత్యాశ్చర్య మీవింత ము
న్నెపుడున్ జూడ దుపాకిమ్రోత విని దా మేమూలకోపోవుగా
క పులుంగుల్ దరిజేరి యిట్లరచునే కానిమ్మటం చాత్మకా
ర్యపరత్వంబున భావనల్ విడచి క్రౌర్యప్రక్రియాధుర్యుడై.

చ. చెలువు దొరంగి యమ్మొడమచేతను ప్రేలుచునున్నయట్టి య
ప్పులుగును రెండుచేతులను బూనుచు దారుణలీల దాని యీ
కల బెకలింప జొచ్చె నదిగాంచి యసహ్యమహావిషాద వి
హ్వలయయి దానిజోడు విపులార్తరవంబుల నింగి నింపుచున్.

ఉ. ఎప్పటికన్న నెక్కుడుగ నేడ్చుచు నత్తఱి రెండుకన్నులన్
నిప్పులు పోయుచున్న నతనిం గనలేక తదంతికంబునం
దుప్పరవీథి గొట్టుకొనుచుండె, నతం డదిచూచి వేడ్కమై
నప్పుడు దానిగూడ వెరవారగ బట్టుకొనంగ నెంచుచోన్.

క. తగులబడుచుండె నెల్లెడ, జగమంతయు బక్షి కపు డసహ్యంబగు నె
వ్వగపెల్లున తనడెందము, వగులుటయు దనంత భూమిపై బడిపోయెన్.

క. పడిపోయి యాకురంగట, బడియుండిన నల్లరాతిపై గడువడిమై
మెడద్రిప్పుచు దనతల బాడి,పొడియానటు కొట్టుకొనుచు బాడవడగుటయున్.

శా. దానిం బట్టుకొనంగ నెంచి కడునుత్సాహంబుమై నేగి య
ట్లే నిల్వంబడె నిల్వనీరగుచు జాలింజెంది చిత్రంబు చం
దానం జేష్టలుడక్కి యప్పలుగుచెంతన్ లోన దన్నిశ్చల
ధ్యానంబందు దనుంగొనెన్ బ్రణయతత్త్వార్థ ప్రభాపుంజముల్.

ఉ. గుండెలులేనిమొండి కలగుండువడన్ దొడగెన్ మహార్తి న
య్యండజరాజమట్లు ప్రణయార్పణబుద్ధి నొసంగినట్టి యు
ద్దండబలిప్రకారము నెదం దలపోసి విషాదతాప త
ప్తుండయి యేమిచేయుటకు దోచనిమాంద్యము తన్ను గ్రమ్మినన్.

ఉ. చెప్పిరి బందుగుల్, హితులు చెప్పిరి, చెప్పిరి తల్లిదండ్రు లా
చెప్పిన వాక్యముల్ చెవులజేరవ వానికి నాడు, మాటలన్
జెప్పక త్యాగరూపమునజేసె పులుం గుపదేశ మట్టి మా
ర్పప్పుడు కల్గె ఘోరబధిరాంధతవాసె హృదంతరంబునన్.

గీ. కలుషహారిణి దివిజగంగాభవాని, చల్లనగు తల్లి కరుణారసంపువెల్లి
పూజ్యమైనట్టి దేవతా భూమినుండి, యవతరించె నాతని హృదయావనిపయి.

గీ. రసములను బీల్చి క్రౌర్యము రగులజేయు, గ్రీష్మ మది యంతరించిన మృగశిరాప్ర
వేశమైయొప్పె హృదయపృథ్వీతలమున, బ్రేమచైతన్య మది యంకురింపదొడగె.

గీ. నల్లరాయియు దా నరుణార్ద్రమయ్యె, కారిపేరెడు పక్షిరక్తంబుకతన
నల్లరాతినిబోలు డెందంబుకూడ, నొప్పె కరుణారుణార్ద్ర రసోదయమున.

చ. అపు డెదనెంచె నిట్టు లకటా కడుగ్రూరుడ నెన్నరాని పా
పపుబను లాచరించి తటు బంధులుమిత్రులు తల్లితండ్రి చె
ప్పపలుకు లూదనైతి కులముంజెడె నాస్తియు నాస్తియయ్యె నే
వపుబ్రతుకయ్యె భ్రష్టుడ నపాత్రుడ బాపపురాసి నిస్సిరో!

చ. "జగముల నెల్లెడన్ దురితసంతమసంబు జయింపగోరి ప్రా
ల్పుగ పరమేష్ఠి నిల్పినవెలుంగ"ట భూసురులట్టి జన్మమం
దగలిగి యిట్టి ఘోరదురితంబు లొనర్చితి; లాభమున్న దే
వగచిన? నోరులేని యొకపక్షియె నాకిటు బుద్ధిచెప్పనే!

ఉ. ప్రాణము దీసినాడ నిమిషార్థములోపల రామ! రామ! యీ
ప్రాణము లీయజాలక మహాపరితాపము నందుచుంటి నా
ప్రాణములైన నిచ్చెద పరాత్పర! ప్రాణమునిమ్ము వీని కీ
ప్రాణుల జంపుబుద్ధి యిటు ప్రాణుల కేటికి గల్గజేసెదో!

ఉ. కాలినపొట్టకై ఖచరకాంతలువోని విహంగమంబులన్
గూలిచినాడనేల గడుగ్రూరత రాక్షసునట్లు పాపి జం
డాలుడనైతి పాపపుటెడంద గ్రహించునె? నిత్యనవ్యశో
భాలయమంజుల ప్రణయభావ రహస్యము లీజగంబునన్.

ఉ. జీవులబట్టి జీవులు భుజింపగజేయుచు నిట్టివాని గ
ట్టా! విధి చంపునన్నను, నెపారియె మర్త్యహృదంతరం బిసీ!
జీవము పల్లవింప రసస్పష్టియొనర్చినగాదె! యింతకున్
బూవులపైన నిప్పులను బోసితి నాకిక నేటిప్రేముడుల్.


గీ. అవని స్వర్గీయచైతన్య మంకురింప, జేయమ్రోగుచు రసస్పష్టిచేయజాలు
పరమపావనహృదయ విపంచియందు, ప్రేమతంత్రులు పూర్తిగా త్రెస్సెనకట!

ఉ. కర్మమొకండె కారణముగాని నరుండొక కర్తకాడు, త
త్కర్మము ధర్మమే పలలఖాదికి సృష్టిని గాంచు డంచు, నీ
కర్మవిదుల్ వచించెదరుగాక యొకింత తలంచిచూడగా
నర్మిలిలేని మర్త్యహృదయంబున కేగతులొక్కొ యింతకున్.

శా. సౌందర్యార్చకు డంట మర్త్యుడు బుభుక్షాపీడకై ప్రేమకున్
సౌందర్యంబున కాటపట్టగు శకుంతద్వంద్వమున్ జంపు లే
చందంబోకద దివ్యసుందరకళా సామ్రాజ్యపారత్వ మిం
పొందంబొందని జన్మమేటి కది ఛీ! పో! పోచకా, భూమిపై?

గీ. ప్రేమమయుడైన తండ్రివి! సృష్టియం ది,టేల నెత్తురుకూడు పెట్టితివి మాకు?
పెట్టితివిపో యిదేటికి వెండి ప్రేమ,మధువుంబోసితి హృదయపద్మంబునందు!

గీ. ప్రేమశృంగార రససుచిత్రితముజేసి, మెరయజేసిన యీద్విజమిథున జీవి
తంపు నాటకమది విషాదాంతముగ నొనర్చెనేలొకో! ఆ జగన్నాటకుండు!



కర్ణాటకము

[హిందూదేశమందలి బ్రిటిషుసామ్రాజ్యమునుగూర్చి మేజరు యివాన్సుబెల్లుగారి ౩వ లేఖ]

వేలూరి రామమూర్తి గారు

(సంపుటము ౩, సంచిక ౮ తరువాయి)

దీనినిబట్టి రెండువిషయములు స్పష్టమగుచున్నవి. మొదటిది నబాబుగారి పరిపాలనము తనకును తనప్రజకును బాధాకరమగుటయేకాక తుదకైనను కర్ణాటకములో బ్రిటిషువారి శ్రేయోభివృద్ధికి భంగకరమగునని కంపెనీవారికి దృఢముగా తోచెను. ఇట్లు అభిప్రాయము గల్గుట న్యాయముగనా, అన్యాయముగనాయను విషయ మనవసరము. రెండవది పటాలముల నుపయోగింపక, యిరువురుచేసికొనినసంధిని బహిరంగముగ భగ్నముచేయక, గల్లంతుకాకుండ నబాబునుండి రాజ్యపాలనము తనహస్తగతము కావించుకొనుటకు ఏయుపాయములను ఊహింపలేక కంపెనీవారు కలవరము నొందిరి. ఇట్టి తొట్రుపాటు అత్యధికమైయుండగా కొందరు సలహాదారులు కేవలము మైత్రివలన నట్టి యేర్పాటు కాజాలదని నిరాశజెంది, ఉన్నసంధి ననుసరించియే యెక్కువ అధికారమును బలవంతముమీదనైనను పొందవలెనని తలపసాగిరి. ఈస్థితిలో ఉమ్దత్ ఉల్ ఉమ్రా గారు త్వరలో మరణింతురని గురితించి గవర్నర్ జనరల్ చమత్కారమైన ప్రాచ్యపద్ధతిని, సింహాసనమునకై పోరాడు హక్కుదారులు పలువు రుండవచ్చునని సూచించుచు, రాజ్యమున కర్తగువాడెవడని నబాబు వారి రాజకుటుంబమువారు సందేహించియెరుగని యొకసందేహమును కల్పించి వివాదబీజములను నాటుచుండెను. అట్టిసమయములో నొకపరిస్థితి ఏర్పడెను. అది కాంచి కలవరము తొలగి బ్రిటిషువారు సహింపలేనంతి యాతురతతో ఆపరిస్థితియొక్క సాకు మాముకొని బెదరింపువైఖరిని దాల్చి మారుమాటాడకయే తమషరతులను అంగీకరింపవలెనని త్వరపెట్టిరి.[1]

1. గవర్నరుజనరలున్ను, అతనిపై యధికారులు మొదలుకొని ఇండియాగవర్నమెంటునందలి ఉద్యోగులందరును కర్ణాటకరాజ్య స్వాధీనమునకై ఆత్మాతురులై తత్కార్యముచేయుటకు తగిన కారణము చూపలేమిచే వెరగొందియుండగా ఒకచక్కని పరిస్థితి యేర్పడెను. ఏపరిస్థితివలన ఈస్టుఇండియాకంపెనీ ఉద్యోగులు ఆతురతతో లాభమొంద అవకాశముగల్గెనో, ఆపరిస్థితియే న్యాయదృష్టిగలవారు నిష్పక్షపాతబుద్ధితో పరిశోధనచేయుటకును కారణమయ్యెను. అనిమిల్ గారి హిందూదేశచరిత్ర (౧౮౫౮ సం. లోని ౬-వ సంపుటమునందు ౩౧౧-వపుట యందున్నది.) వెలస్లీగారు స్వయముగా విజయలబ్ధసంభ్రమమున ౧౮౦౧లో కోర్టుఆఫ్ డైరక్టర్లకు యిటులు వ్రాసెను: "కంపెనీవారికి చిరాభిలషితమైన ఈప్రభుత్వాధికారమును నేను చేకొనుసందర్భమున ప్రత్యేకముగ నెరవేర్పవలయునని కోర్టుఆఫ్ డైరక్టర్లు చెప్పినట్టి యాపనిని తుదకు నెరవేర్పగల్గినందుల కెంతయు ఆనందమైనది. యిట్టి శ్రేయస్కరమగు ఏర్పాటును గావించుటనుగూర్చి ౧౭౯౯ మార్చిలో మదరాసునకు నేమొదట వచ్చినప్పుడు నేను ఆత్మాతురతనుచెందితిని. ౧౭౯౯-౧౮౦౦ సం.లలో అనేకసందర్భములయందు నేను పునఃప్రయత్నముల కావించితిని. వాటినిగూర్చి తమకు యిదివరకే విదితమైయున్నది. ఈ నాప్రయత్నములును, అంతకుపూర్వము అనేకపర్యాయములు కావించిన ప్రయత్నములును నిష్ఫలములైనందుకు నేనుపొందిన విచారమునుబట్టి నేటికైన యీసంధిని సమకూర్పగల్గినందుకు నాసంతోషము యినుమడించినది." — Carnatic Papers, 1802, P. 86.

శ్రీరంగపట్టణమును స్వాధీనము చేసికొనిన తరువాత రాజభవనపు రికార్డులయందు కొన్ని లేఖలు దొరికెను. అవి టిప్పుసుల్తానునకు గులాము అలీఖాను, అలీరజా గార్లు వ్రాసినవి. వీరు యిద్దరును, ౧౭౯౨ లో సుల్తాను, సంధికి హామీగా పంపిన అతని యిద్దరు పుత్రులతోడను మదరాసునకు వచ్చినవకీళ్లు. ఆవకీళ్లు తమ యజమానిరైన టిప్పుసుల్తానునకు వ్రాసిన యీ లేఖలు, వాలాజా నబాబుగారున్నూ, అతనిపుత్రుడగు ఉమ్దత్ ఉల్ ఉమ్రాయున్నూ టిప్పుసుల్తానునకు స్వయముగా వ్రాసినవని నిశ్చయించిరి. ఎట్లు ఆవిషయముగ నిశ్చయించిరో బోధపడదు. ఆవకీళ్లు తాము కర్ణాటక నబాబులతో ప్రసంగించుసందర్భమున ఆనబాబులు టిప్పుసుల్తానునుగూర్చి సగౌరవముగ పల్కినమాటలను అందు వ్రాయుచుండిరి. ఈ ప్రశంసావాక్యములే క్రైస్తవులందఱిమీదను మతయుద్ధముచేయుటకై సమాధానము కుదుర్చుచున్నట్టి వాక్యములని విపరీతార్థమును కల్పించిరి. తుదకు ఆయుత్తరములనుబట్టి, నబాబులు కంపెనీయెడల చూపుసౌహార్దత కేవలము నటనయని నిశ్చయించుటయేకాక ఏమాత్రమును అనుగ్రహింపదగని "ప్రత్యక్ష విరోధులని" గూడ వెల్లడియయ్యెనని చెప్పిరి.

రాబోవు జాబునందు ద్రోహపు టుత్తరము లని ఆరోపింపబడిన జాబులనుగూర్చియు, నబాబులను వ్యతిరేకమైనట్టి యితరములగు ఋజువులనుగూర్చియు వర్ణించెదను. కాని వారు ద్రోహమైనట్టియు,విరోధమయినట్టియు పన్నుగడలను పన్నినది యథార్థమా యనుప్రశ్న రెండుకారణములచే అనావశ్యకము. ఒకటి—యిది వరలోనే నేనుచూపినట్లు లార్డు వెల్లస్లీగారు ౧౮౦౦ మార్చి ౨ తేదిన వ్రాసిన జాబునుబట్టి గవర్నమెంటువారు, ఈ నవాబులపైన ద్రోహపునేరము ఏదోవిధముగ ఆరోపింపకముందే ఉమ్దత్ ఉల్ ఉమ్రాగారి మరణానంతరమే కర్ణాటకప్రభుత్వస్వాధీనము చేసికొన నిశ్చయించిరి. రెండు—పోనీ యీద్రోహపునేరము నిరూపణయయినదన్నను ప్రభుత్వస్వాధీనము చేసికొనుటవలన అజీముద్దౌలా రాజభవనమునతప్ప అతని రాజ్యాధికారిత్వమునంతయును వదలుకొనునట్లును, తన రాజ్యాదాయమునుండి ఖర్చులకై కొంతనియమిత మగు మొత్తమున్ను తీసికొనునట్లున్ను బలవంతముగ నాతనిపై సంధిని విధించుటచే తగిన శిక్ష యిదివరకే అయినది.

డావ్వానీ, హారిసుగార్లు కర్ణాటకరాజ్యవిషయమై వ్రాయుచు మినిట్లలో అట్టి అసంబద్ధమగు పత్రముల (ఉత్తరముల)నుండిగాని, అంతకంటెను అసంబద్ధమగు వాఙ్మూలసాక్ష్యమునుండిగాని తాము ఉదాహరింపకుండ జాగ్రతగా తప్పించుకొనియు ఈ అసంగతాపవాదములను పునరుద్ధరించిరి. లార్డు వెల్లస్లీగారు తన అభిప్రాయప్రకారము వాలాజావంశస్థులయెడ ప్రభుత్వము వారు "ఔదార్యమును, కరుణను" చూపనెంచకపోయినయెడల వారికి ఎట్టిశిక్షలు విధింపబడియెడివో వాటిని గూర్చి అతిశయోక్తితో వ్రాసెను. ఆ అతిశయోక్తులను డావ్వానీ, హారిసుగార్లు ఆధారముగా తీసికొని ఈనబాబులిద్దరు కావించినద్రోహమును బట్టి "ప్రజాద్రోహులు" గా పరిగణింపబడిరని సాధించి మరియు అందువలన ప్రాతసంధులన్నియు రద్దుఅయినవనియు, ౧౮౦౧ వ సంవత్సరపు సంధివలన అజీముద్దౌలాయెడల ప్రభుత్వము వారు "దయ, దాక్షిణ్యము" నుచూపి సింహాసనమున నుంచిరనియు తెల్పిరి. ఆసంధి కేవలము అజీముద్దౌలాతోటి స్వకీయపు సంధియనియు, అందువారసులనికాని ఉత్తరాధికారులనికాని ఉదాహరింపబడియైనను లేదనియు, వంశపారంపర్యపుహక్కు యివ్వబడ లేదనియుకూడ వాదించిరి. ౧౮౦౧ వ సం. సంధిలో క్రొత్తహక్కుమియును ఈయబడ లేదని అంగీకరింతునుకాని వంశపారంపర్యపుహక్కు తీసివేయబడియెనని ఆసంధియందెచట గలదు? ఈ క్రొత్తసంధి వాలాజావంశపవిత్రతకు ఎట్లు భంగము కల్గించెను? నిజముగా ఒక అగోచరమగు సూచనవలన గాని, సంధియందు ఉదహరింపబడక పోవుటవలనగాని అందు మఱియు ఆసంధి 'యిరుపక్షముల వారి సంబంధమును శాశ్వతక్షేమ మగు పద్ధతిపై ఏర్పర్చు నుద్దేశముతో' కావింపబడినప్పుడు వంశపారంపర్యపుహక్కు ఎట్లు రద్దుఅగును? యథార్థమునకు సంధి యీవిషయమై మూకీభావము వహింపలేదు. ౧౮౦౧ వ సం. సంధియొక్క రెండవవరుసనం దిట్లున్నది: "పూర్వపు కర్ణాటకనబాబులకున్ను, ఈస్టుఇండియా కంపెనీకిన్ని మధ్య జరిగినట్టియు, యిరుపక్షములయొక్క ... [illegible] ...

మైత్రిని పెంపొందించునట్టి సంధిషరతులను స్పష్టముగా కాయముచేసి పునశ్శక్తి నిచ్చిన”ట్టి విషయము నుబట్టి, వంశపారంపర్యపు హక్కు లేదని అర్థముచెప్పుట వట్టి విరుద్ధమని తెలియును. మఱియు 3-వ షరతు “పూర్వపు నబాబులకున్ను, ఆంగ్లజాతికిన్ని పరస్పరమైత్రికి ఆధార భూతమైనట్టివిషయములనుబలపరచుచున్నది.” ౧౮౦౧వ సం. సంధివలన స్థిరపరుపబడెడు ఆపూర్వపు సంధు లన్నియు, నబాబులకు హితములై, అనుకూలములై వారి వారసులకుకూడ హక్కు చెందుటకు విస్పష్టముగ పూచీ నిచ్చినట్లుండగా యీ ౧౮౦౧-వ సం. సంధియందు ప్రత్యేకించి వివరముగా ఆపూచీని మరల వివరించవలసిన అవసర మేమియును లేదు. ఈసంధియందు“దయాదాక్షిణ్యముల”నుగూర్చి తెలుపు ఒకమాటయైనను లేదు.

ఇప్పుడు హక్కుదారుడనని వాదించుచున్న ఆకీమూజాయొక్క తండ్రియగు అజీముద్దౌలాకును, ఆతని దాయాదియు, ఉమ్దత్ ఉల్ ఉమ్రాయొక్క కొమరుడును అయి, తనరాజ్యపుహక్కులున్ను, తండ్రితాతల గౌరవములను వెంటనే త్యజింపకోరబడినప్పుడు దృఢనిశ్చయముతో నిరాకరించినట్టి ఆలీహుస్సేనునకును, యీసంధికి రాయబారులును, లార్డుక్లైవును*, యీ క్రొత్తఏర్పాటువలన అధికారాడంబరము మాత్రము తగ్గుననియు,తన గౌరవాధికారములున్న,తనవంశముచేఅనుభవింపబడుచున్న లాభములున్ను ఏమాత్రముతగ్గక మామూలుపద్ధతికిలోటు లేకుండసంరక్షింపబడుననియుపలుసార్లు నమ్మజెప్పిరి.§సంధియొక్క మొదటిషరతునుబట్టి అజీముద్దౌలా యింతవరకున్ను కర్ణాటకనబాబులైన ఆతని పూర్వులరాజ్యము హోదాయందును,అందువల్లగలిగెడి గౌరవములయందును ప్రతిష్ఠాపింపబడిరియెను. వారుతమహోదాలనుబట్టి వంశపారంపర్యపు స్వతంత్రప్రభువులు. కావున అట్టి హోదాయందే అజీముద్దౌలా ప్రతిష్ఠాపింపబడిరెను. అప్పటికున్న పత్రముల నిదర్శనములుబట్టి ఆతని యొక్క స్వతంత్ర ప్రభుత్వమును గూర్చిగాని, అతని యొక్క వారసత్వపుహక్కునుగూర్చిగాని ఎట్టి సందేహమున్ను లేదని తెలియును. అంతేకాకుండా ఆతని వంశీయులిద్దరు ఆతనితరువాత రాజ్యమునకు వచ్చిరి. ఇట్లున్నను ఆతనికుమారుడు, ఆతని మనుమడున్ను సామంత రాజులనియు వారి“హక్కులు”,“అధికారములు”,“పింఛనున్ను” యిష్టమువచ్చినప్పుడు సంధిలోని రెండవ కక్షు వారు “తిరిగిలాగుకొనుటకు” అధికారమున్నదని యిప్పటికిని లార్డుహారిసుగారు వాదించు చున్నారు. “రాజకీయము”, “స్వకీయము” అను రెండురకముల సంధులను గూర్చి వట్టేల్ గారు విశదీకరించినటు లాయనగారిపుస్తకమునుండి కొన్ని ఉదాహరణలు చూపించుచు, అసందర్భముగా వ్రాసివ్రాసి తుదకట్టి సారాంశము తీసినారు. కాని ఆయుదహరింపబడిన వాక్యములయొక్క సారాంశముల నతడు అపార్థముచేసినట్లున్ను రాజకీయపు సంధికిన్నీ, స్వకీయపుసంధికిన్నీ ఉన్నట్టిసరియగు భేదమును గ్రహింపనియట్లున్ను స్పష్టము. వట్టేలుగారి పుస్తకము యొక్క 12 వ అధ్యాయంలో 8 ii నం దున్నట్టి సూత్రములు వాటియొక్క ఉదాహరణలను బట్టి స్వకీయపుసంధి యనిన “ఇద్దరురాజులకు లేక వారివంశముల

* యీ క్లైవుగారు సుప్రసిద్ధులగు లార్డుక్లైవుగారివంశీయుడు.

§ ౧౮౦౧-వ సం. సంధికై నియమింపబడినరాయబారులు వ్రాసిన నివేదికయం దొకచో నిటులున్నది: “ఖానులకు మేమిటులు చెప్పితిమి. ఇప్పుడు ఉపపాదించిన యీషరతు ౧౭౯౨, ౧౭౯౫ సంవత్సరముల సంధులయందు యిదివరకే ఉన్నది. యీ షరతునుబట్టి కర్ణాటకరాజ్యముయొక్క ద్రవ్యసంబంధమైనట్టియు, సైన్యసంబంధమైనట్టియు, పాలనమంతయు, కంపెనీయొక్క ప్రత్యేకపరిపాలనకు మార్పబడినను, మహమ్మదాలీ ఉమ్దత్ ఉల్ ఉమ్రాలయొక్క కర్ణాటక నబాబులహోదాకు లోటువచ్చునట్లు ఏమియును సందేహము లేకుండెను. అందుచే కర్ణాటకనబాబుయొక్క హోదాగౌరవములు యీషరతుయొక్క అమలువలన హానినొందవని నిశ్చయించినాము. మఱియు, కర్ణాటకనబాబులవంశమునకు వారి హోదాగౌరవము, వైభవములను అక్షీణమైయుంచు నుద్దేశముతోడనే, బ్రిటిషుగవర్నమెంటు తానుపొందినహక్కులను అమలుచేసి కార్యసాధన చేసియుండుటకుమారుగా ఇట్టి స్నేహపూర్వకసమాధానమును కావింపనెంచిరి.”

1. Papers relating to the Navab of the Carnatic, 1860, P. 13.

వరకే సంబంధించిన ఒక కార్యమును గూర్చి మాత్రమే చేయబడి, ప్రజలకుగాని, ప్రజాక్షేమమునకుగాని ప్రత్యక్షసంబంధము లేని ఒకఏర్పాటు" మఱియు "పరస్పర మైత్రిమీదగాని లేక పరస్పరవంశసంబంధముమీద గాని ఆధారపడి ఆయావంశపుసఖ్యతకై ఏర్పడినట్టిది" స్వకీయపుసంధి. రాజ్యములోని తిరుగుబాటు, పరాజయము, రాజమరణము వీనివలన అట్టి యేర్పాట్లు రద్దుకావచ్చును. కాని రెండవపక్షువారితో శాంతివిరుద్ధముగ ప్రవర్తించినంతకాలము ఆ యాతిరుగుబాటు మొదలగునవి ఆరాజకీయపుసంధిని రద్దుపరుపజాలవు." "శాశ్వతముగనైనను కొంత నియమితకాలమునకైనను, కావింపబడినసంధులు రాజకీయములు. ఏలనన వాటి చెల్లుబడికాలము సంధిలోని యిరుకక్షులయొక్క జీవితములపై ఆధారపడియుండదు." "ఇదివరలో కావింపబడిన ఏర్పాట్లయందలి లోట్లను సవరించుటకున్ను శాశ్వత క్షేమము నొందగల మంచి పద్ధతిమీద యిరుకక్షులయొక్క సంబంధమున్ను ఏర్పరుచుటకై యే" ౧౮౦౧సం. లోనిసంధి కావింపబడినది. సంధియొక్క అవతారికలోని యీ మాటలనుబట్టి ఆసంధియొక్క శాశ్వతత్వము తెలియుచున్నది. అందువలన యీసంధి రాజకీయముగాని స్వకీయము కాదు.

ఒకవేళ స్వకీయపు సంధియనుకొనినను వాలాజా వంశ మున్నంతకాలమును అయ్యది చెల్లును. "సంధులు రెండువిధములు: స్వకీయము, రాజకీయము అని. సంధికి ఒడంబడిన ప్రభువుపైగాని లేక అతని వంశముమీదగాని ఆధారపడియున్నప్పుడు స్వకీయపుసంధియగును. సంధిలో ఒకపక్షమునకు చెందునట్టి వ్యక్తిపైకాక రాజ్యముపై ఆధారపడినట్టిది రాజకీయపు సంధియగును. కొంత నిర్ణీతకాలమునకుగాని శాశ్వతముగగాని చేయబడినవన్నియుగూడ రాజకీయపు సంధులే." (Law of Nations, Translated G. F. Von mortens, London, 1803, Page 54.) ఆవిషయమును గూర్చి యేహీ్వటను యిట్లు వ్రాయుచున్నాడు. "సంధులు రెండుతెరగులు: వంశపారంపర్యపు సఖ్యతలకై ఏర్పడినట్టియు, ఒకరాజునకుగాని, లేక అతని వంశమునకుగాని సింహాసనమును స్థిరపరచెడు సంధులున్ను, సంధిలో యిరుపక్షములయందలి వ్యక్తులకే ప్రత్యేకముగా చెందునవియు స్వకీయములు. అవి రాజమరణమువలనగాని, తద్రాజవంశనాశనమువలనగాని అంతరించును. (Elements of Inter-national law, Borton, 1855, Page 39) ౧౮౦౧-వ సం. సంధి "ఆయాపక్షులయందలి వ్యక్తులకే ప్రత్యేకముగా చెందదు." అందుచే అది స్వకీయపుసంధి కాదు. గొప్ప రాజకీయప్రయోజనముల నుద్దేశించి ఎల్లప్పటికిని కావింపబడినట్లు తేలుచున్నది. అందుచే అది రాజకీయపుసంధి. అదియుకాక ఆసంధి స్వకీయమనినను ఒకపక్షుకు చెందు ప్రభువుయొక్క వంశము అంతిమొందకపోవుటచే ఆసంధి అంతరించియుండజాలదు.

అయితే ౧౮౦౧-వ సం. సంధియొక్క అవతారికయందున్ను, ౨-వ షరతునందున్ను అన్నిపర్యాయము లుదహరింపబడిన "యిరుకక్షు లెవరు?" వెనుకటి సంధుల గూర్చి అందులో ముఖ్యముగా ౧౭౮౭, ౧౭౯౨ సం.ల లోని సంధులనుగూర్చి "అవి యిరుకక్షులయొక్క యోగక్షేమములను ఏకముచేయుటకై ఊహింపబడి"నట్లుగా చేసినవర్ణనయు, "యిరుకక్షులయొక్క ఉద్దేశము యింతవరకు కావించిన సంధులవలన నెరవేరలే"దనుమాటలును, యీ క్రొత్తసంధియు, అందలి అధికములగు షరతులున్ను "పూర్వపు సంధులలోని లోటుబాట్లనుతీర్చి యిరుకక్షులయొక్క సంబంధమును శాశ్వతక్షేమము పద్ధతిపై ఏర్పాటుచేయు" ననియెడు ప్రకటనయున్ను, వాలాజా వంశీయులు, ఈస్టుఇండియా కంపనీవారలే, భూతభవిష్యద్వర్తమానములయందెప్పటికిని "ఆ యిరుకక్షులని" చాటి చెప్పుచున్నవి; మఱియు, శాశ్వతపు మైత్రినిగూర్చియు, శాశ్వతపు వారసత్వపు హక్కును గూర్చియు తెల్పుచున్నవి. ఇంకొకవిధముగా దీనికి అర్థము చెప్పుట యుక్తియుక్తము గాదు. అందుచే ఆసంధి రాజకీయముగాని, స్వకీయము గాదు.

వట్టేలుగారి గ్రంథమున నిట్టులున్నది: 'ఒక సంధి రాజ్యక్షేమమునకై కావింపబడినట్లు స్పష్టముగా తెల్పునప్పుడు ఆ యిరుకక్షులవారును అద్దానిని తమ జీవితముల అంతములవరకుమాత్రమే చెల్లునట్లెంచియుండ లేదని విశదము. ౧౮౦౧-వ సం. సంధి, "కర్ణాట

రాజ్యముయొక్క ప్రసన్య సైన్య సంబంధ పాలనమంతయు" ఈస్టుఇండియాకంపెనీపై నుంచవలెనని స్పష్టముగా తెల్పుచున్నది. అంతలో ౪ వ షరతు, ఆ కంపెనీవారికి నవాబుయేమాత్రము జోక్యముకలుగచేసికొనకుండా, పన్ను వసూలునకై ఉద్యోగులను నియమించి సివిలు, క్రిమినలు న్యాయస్థానములను ప్రతిష్ఠాపించుట కధికారమిచ్చుచున్నది.

ఇట్టి యుద్దేశములు స్వలాభసంబంధమైనవికావు. రాజ్యమునందు సుస్థిరపరిపాలనమునకై, ప్రజాక్షేమమునకై ప్రత్యేకము అవకాశముకల్పించును కాబట్టి యీ సంధి రాజకీయముగాని, స్వకీయము గాదు.[1]

ఈసంధి స్వకీయమైనయెడల ౧౮౪౯ డిశంబరు ౭ వ తేదీని హోహెన్‌జోలెర్న హెచింజెన్, హోహెన్‌జోలెర్న సిగ్మరింజెన్ అను యిద్దరు రాజులు ప్రస్సియారాజుతో కావించుకొనిన సంధికూడ స్వకీయమే కావలెను. ఏలనన ఆసంధి ననుసరించి కొన్ని [illegible] తలనుండి [illegible] హక్కులను కాపాడుకొని కొంత వార్షికమును పొందు షరతుమీద వారలు తమరాజ్యములను ప్రస్సియారాజునకు నప్పగించియుండిరి. హారిసుగారి వాదనయే నిజమయినయెడల ప్రస్సియారాజు ఆరాజులయొక్క ఉత్తరాధికారుల "అధికారములను ఇష్టము వచ్చినప్పుడు తిరిగిలాగుకొని" సంధుల ప్రకారము వారికి రావలసిన ఆదాయమును యివ్వ నిరాకరించి రాకొమరులుగనుండుగౌరవమునుతీసివేయవచ్చును. ఏలన౧౮౦౧సం. సంధి కొంతవార్షికధనమును హోదాను నవాబుకు ఏర్పరుమనంతమాత్రమున స్వకీయమయినట్లయితే అటువలెనే హోహెన్, జోలెర్న రాజులు తమరాజ్యములనుత్యజించి అందుకుప్రతిఫలముగా కొంతఆదాయమును పొందునట్లు చేసిన ౧౮౪౯ సం. నందలి సంధికూడ స్వకీయము కావలెను. ప్రతివిషయమునను ఈ రెండు సంధులకున్ను పోలికయున్నది. కాని భేదముమాత్ర మొక్కటియే. హోహెన్‌జోలెర్న రాజులు తమ రాజ్యములను స్పష్టముగా వదలిచేసి తమ స్వాతంత్ర్యప్రభుత్వములను గూడ వదలుకొనిరి కాని అజీముద్దౌలా నవాబు అట్లు చేయుట కొప్పుకొననులేదు; అంతేకాక, అతని నెవరునుఅట్లు చేయుమనికోరనులేదు.

లార్డు హారిసుగారి వాదనలోని యీభాగమంతయు అర్థమయినంతవరకు అసమర్థనీయమైయున్నది ఒకవ్యక్తి లేక తద్వ్యక్తియొక్క వంశముయొక్క స్వప్రయోజనమునకై కొన్నియేర్పాట్లు కావించినంతమాత్రముననే ఒకసంధి స్వకీయపుసంధి కానేరదు. కాని రాజ్యమునకు సంబంధించిన ఏర్పాట్లు ఏమిన్నీ లేనప్పుడుమాత్రమే ఒకసంధి స్వకీయమగును. ౧౮౦౧, ౧౭౯౨ సం. నందలి సంధులు రాజకీయప్రయోజనములకును, రాజ్యహితము కొరకున్ను కావింపబడుటచేత రాజకీయపుసంధులే యగును.

ఆజీముద్దౌలా రాజ్యాధిష్ఠితుడయినంతనే ఆంగ్ల చక్రవర్తికి యువరాజునకు, ఢిల్లీరాజునకు నైజామునకు

1. ౧౮౦౧ వ సం.రం జూలై ౩౧ వ తేదీని ప్రభుత్వమువారు రివిన్యూడిపార్టుమెంటు వారిద్వారా ఫోర్టు సెంటుజార్జి సెటిల్ మెంటు, కర్ణాటకరాజ్యములయందలి ప్రజలకు ప్రకటించినట్టి బహిరంగ ప్రకటన యీవిషయమై యింకను విశదీకరించుచున్నది: నవాబు అజీముద్దౌలా బహదూరుగారున్ను, కంపెనీవారున్ను కర్ణాటకరాజ్యప్రభుత్వమునందు ఇంతవరకునుకలిగిన కొన్ని పొరబాట్లను సవరించుకొనుటకున్ను ఇప్పటివరకు ఆపైయిద్దరకున్ను జరిగిన సంధులలో కల్గిన లోటుపాట్లను పూరించుటకున్ను తెలచి, ప్రజలహక్కులను రాజ్యముయొక్క లాభములను విశాలమయినట్టియు, స్థిరమయినట్టియు పద్ధతిపై నుండునట్లు నిశ్చయించు నుద్దేశముతో కర్ణాటకప్రభుత్వమునకు శక్తిసామర్థ్యములను కలుగచేయగోరి ఒండొరులును సమ్మతించి బుద్ధిపూర్వకముగ ౧౮౦౧ జూలై ౩౧ వ తేదీని సంధిచేసుకొనిరి. కర్ణాటకరాజ్యముయొక్క సామాన్యప్రభుత్వమునందును, రివిన్యూపాలనమందును, బ్రిటిషుగవర్నమెంటునకు అప్పటప్పటికి కొంత జోక్యముకలిగించుకొను నధికారము నిచ్చియున్న యితఃపూర్వపు ఏర్పాట్లన్నియు యిందులో రద్దుఅయి, అందుకుబదులుగా పన్నుల వసూలుకున్ను, సివిలు, క్రిమినలు, న్యాయపాలనములకొరకున్ను ఒక శాశ్వతపుపద్ధతిని కంపెనీవారి సంపూర్ణావిచ్ఛిన్నాధికారముక్రింద కర్ణాటకరాజ్యమంతటను ఏర్పరుపవలెనని ఆ సంధి షరతులయందున్నది.—Carnatic Papers, 1861, P. 105.

పిష్ట్వాసు లేఖలను వ్రాసెను. సంపుటకు ముందుగానే లార్డుక్లయివుగారు వాటినిచూచి అంగీకరించెను. అందు తాను వారసత్వపుహక్కుచేత రాజ్యమునకు వచ్చితినని వ్రాసెను. ౧౮౦౧ డిశంబరు ౧౮ వ తేదీని నవాబువంశీయులందరికి లార్డుక్లయివుగారొక ప్రకటన పత్రికను పంపిరి. అందు యీగౌరవనీయమగు వంశమునకు భారతీయప్రభువులలో వారికిగల గౌరవస్థానమును తెలుపు సద్దేశముతో యీప్రొత్తఏర్పాటు చేసితిమనియు అజీముద్దౌలానవాబు కర్ణాటకనవాబుగా, యితరపూర్వము నవాబులైన అతని పూర్వులవలెనే నియమింపబడెనని యుండెను. అంతేగాక యీభాగమున అజీముద్దౌలా కర్ణాటకరాజ్యపుహక్కులకు వారసుడయ్యెననియు యింకొకచోట వారిరువురియొక్క (నవాబుయొక్క,కంపెనీవారి) మైత్రియు యీస్థితికి చేర్చెననియు సప్రమాకీర్తివంతమగు ఆనవాయితీవంశముయొక్క హోదా గౌరవములను కూర్చివ్రాసెను.

అజీముద్దౌలా రాజ్యమునకు వచ్చినపుడు బొంబాయి, వివాహశములగవర్నరులును పూనా హైదరాబాదుల యందలి రెసిడెంట్లకును ఒక ప్రకటనను పంపిరి. అందు ఒకచో నిట్లున్నది. అజీముద్దౌలా నవాబుగారు, ప్రస్తుతులువారి పూర్వులకును కంపెనీవారికిని ఉన్నమైత్రికి నూతనశోభనిచ్చుటకున్ను, కర్ణాటకమందు బ్రిటిషువారికున్న హక్కులకు తగిన పూచినేర్పరుచుటకున్ను ప్రత్యేకముగా క్రొత్తఏర్పాటు కావించుకొనుటచే, దైవసహాయమువలన బ్రిటిషు గవర్నమెంటువారు, అజీముద్దౌలాకున్న వారసత్వపు హక్కులను ప్రతిష్ఠాపించి బలపరుచుటకై నిశ్చయముకున్న వారి అధికారములను వినియోగింప నిశ్చయించిరి."[1] ౧౮౦౧ వ సం.సంధికి సంతకముచేయుచున్న పుడే మదరాసుప్రభుత్వము వారు ఒక ప్రకటనను ప్రచురించిరి అందు "అజీముద్దౌలా తనతండ్రియొక్క వంశపారంపర్యపు హక్కులచేతను కంపెనీవారి సమ్మతితోడను ఆ కర్ణాటక సింహాసనమునకు ఉత్తరాధికారియయ్యె"నని యొప్పుకొనిరి.[2]

౧౮౦౨ ఆగష్టు ౨ తేదీని ప్రభుత్వమువారు కోర్టు ఆఫ్ డైరెక్టర్లకు వ్రాసినజాబులందిట్లుండెను. "౧౮౦౧ వ సం.సంధిలో గతించిన ఉమ్దాతుల్ ఉమ్రాయొక్క ఆహక్కులు ఆతడు ఆసంధియందలి షరతులకు వ్యతిరేకముగా ప్రవర్తించుటచే నశించెను. అందుచే మహమ్మదాలీగారి వంశముయొక్క వారసత్వపుహక్కులు ఆవంశముయొక్క ప్రతినిధియైన మహమ్మదాలీగారి రెండవకొమారుడగు అమీరుల్ ఉమ్రాయొక్క కుమారుడైన అజీముద్దౌలాకు సంక్రమించెను." వెనుకటకుముందున్న వారసత్వపు హక్కులుగాని, యికముందు రాబోవు వారసులయొక్క హక్కులుగాని నశించినట్లు లేక క్షీణించినట్లు సూచించునట్టి మొకమాటయైనను లేదు.

లార్డుహారిసు పిన మిని్ట్సులందు "అజీముద్దౌలాకు హక్కులుకేవల నిక్కముగా స్పష్టముగా తెలుపబడియె"నని+ చెప్ప సాహసించుచున్నాడు. అందుకు వ్యతిరేకమైన స్థితియే సత్యమని నిరూపింపగలుగు అనేకములు బహిరంగప్రకటనలను నేను చూపియున్నాను. తాను ఏప్రకటనలను చూపి తనవాదమును నిలువబెట్టుకొనగలడో తెలుపుమని హారిసుగారిని ఇక మనము నిర్భయముగా అడుగవచ్చును.

యథార్థమేమన, లార్డుహారిసుగారు, ౧౮౦౧వ సం. సంధిలో అజీముద్దౌలాయొక్క వారసులకు హక్కులుగలుగలేదని చెప్పు అభిప్రాయపడి ఆరెండు నేర్వేరువిషయములను విచారించుటలో వాటిని రెంటినికలిపి కలవరపరచినాడు. మొదటిది, అజీముద్దౌలా తాను రాజ్యమునకు వచ్చినది తన వారసత్వపు హక్కువలననా లేక బ్రిటిషుగవర్నమెంటుయొక్క అనుగ్రహమువలననా?

1. Marquis Wellesly's Despatches, Vol. ii, P. 560.
2. Carnatic papers, 1861, P. 105.
3. Carnatic papers, 861, P. 108.
4. Carnatic papers, 1860, P. 12.

3. 12- 14

చెందు, ఆతఁడు రాజ్యమునకు వచ్చినతరువాతి యతని యొక్క కర్ణాటక నబాబుహోదా వంశపారంపర్యమైనది కాకపోయెనా?1

మొదటి విషయమును తేల్చుటలో లార్డువెలస్లీ ప్రత్యేకించి శ్రద్ధతీసికొనియెను. అజీముద్దౌలా రాజ్యమునకు, తన వారసత్వపు హక్కువలనకాక, "బ్రిటిషుగవర్నమెంటువారు "ఉదారవంతులై సామ్యత వలన" అనుగ్రహము చూపుటచే, రాగల్గెనని వ్రాసప్రచురింపవలెనని ఆయన ముఖ్యముగా నుద్దేశించెను 2

ఇక రెండవవిషయములో ౧౮౧౧ వ సంధికి సంబంధించిన అన్నిపత్రములను పరీక్షించుచో అజీముద్దౌలా యొక్క స్వాతంత్ర్యప్రభుత్వమును గాని వాలాజావంశముయొక్క భవిష్యత్స్థితి ఐశ్వర్యమును గాని తగ్గింపగలదేదియును కాల్పింపకు రాజకీయాధికారము తప్ప మరేదియును త్యజింపబడినటులు తెలియదు నబాబులహోదా సహజముగా వంశపారంపర్యమయినహోదా యయిన విషయమునుగూర్చి యెట్టిసందేహముగాని అనుమానముగాని వెలస్లీగారికి కలిగినట్లుతోచదు

మద్రాసు గవర్నరుగారు సంధియొక్క అవతారికను వ్రాయుటలో ఉపయోగించిన కొన్ని మాటలను వెలస్లీ మార్చెను. ఆమొదటివ్రాతయందిట్లుండెను: అజీముద్దౌలాతండ్రియైన అమీరుల్ ఉమ్రా యొక్క వారసత్వపుహక్కువలన అజీముద్దౌలాకుగల్గిన ఈహక్కు యింగ్లీషు ఈస్టుయిండియా కంపెనీవారిచే అంగీకరింపబడెను. ఈభాగమునకు బదులు ఒకక్రొత్త అవతారికను ఉంచి అందు"నబాబు యింతవరకును కర్ణాటక నబాబులైన అతనిపూర్వులహోదా"ఆస్తిరాజ్యములందు ఈస్టు ఇండియా కంపెనీవారిచే ప్రతిష్ఠాపింపబడియెను. అని తెలియచేసెను ఇందువల్ల అజీముద్దౌలా తనకు గవర్నమెంటువారు కావించిన ఉపకారసహాయములకు తాను చూపవలసిన కృతజ్ఞతను మాపుము ఆ సహాయమునకు ప్రతిఫలముగా వారు తననుండి క్రొత్త కోర్కెలను పొందగోరుసంభవమున "పూర్వపుసంధులలోని లోపములను పూరించుటకు" వారికి అధికారమును ఒప్పుకొనుట తప్ప యీమార్పువలన యింకేమియు లభించినట్లు నాకు తోచదు అయ్యది అంగీకరించుటకు, ప్రతిష్ఠాపించుటకు గల వ్యత్యాసము మాత్రమే.

ఈమార్పునుగూర్చి లార్డువెల్లస్లీగారు లార్డుక్లయివు గారికి వ్రాయుచు యిది ఏమాత్రమైనను అజీముద్దౌలా మనస్సునందు వేదనగాని, యీర్ష్యనుగాని పుట్టించి అనంగీకారమును, విముఖతను కలిగించునని తోచినచో ఈసవరణను ఆతనికి తెలుపనే వలదని చెప్పెను. దీనిని బట్టి ఆమార్పు ఎంత అప్రధానమని ఆతఁడెంచెనో తెలియును. కాని యిందులో అజీముద్దౌలా అభ్యంతరము పెట్టునని అనుమానించి మొదటిసంధయైనను స్థిరపరుప నంగీకరించెను. కాని వెల్లస్లీసవరించిన అవతారికనే ఏ చర్చయును లేక నబాబు ఒప్పుకొనెను

లార్డు వెల్లస్లీగారు అజీముద్దౌలాయొక్క వాక్కును పైకి నిరాకరింపకయే సాధ్యమైనంతవరకు కప్పిపుచ్చ చూచినను అట్లు చేయజాలక పోయెను ఇయ్యది లార్డు హారిసుగారి నిరాధారనిరూపణకు ప్రబలవిరుద్ధ నిదర్శనము అసలుసంధిపత్రమునుండి 'తండ్రియొక్క వారసత్వపుహక్కు' అనుమాట తీసివేసి 'అంగీకరించు' అను మాటకు బదులు 'ప్రతిష్ఠాపించు' అనుమాట నుంచుటకు ఆతడు అజీముద్దౌలాను అంగీకరింప చేసినది వాస్తవము కాని లార్డువెల్లస్లీ మొదటి వ్రాతను అంగీకరింప నిష్టపడు గించుట (అందువలన అంతగా మరలుగ సమ్మతించుచు) మార్పుచేయుటకై అజీముద్దౌలానిరాకరించెనేని అయ్యది (ఆమొదటివ్రాత)అసలులోనుంచుట కర్తవ్యమని సమ్మతించుచునప్పుడు,అందువలన గవర్నరు జనరల్ గారు పొందిన లాభము—అదింగా భయునతనుచేసి—వట్టినామమాత్రమే. కాని ౧౮౧౧ సంవత్సరములో బ్రిటిషుగవర్నమెంటు

1. Carnatic papers, 1860,(minute paras 10 to 24), P. 11—10 and P. 45, letter from Court of directors, who fall into the same error.

2. Lord wellesley's Despatch to Lord Clive, 18th August, 1801, para 12; Carnatic papers, 1861, P. 109.

3. Carnatic papers, 1861, P. 109. 110.

వారు కర్ణాటక రాజ్యమును సంబంధించి వ్రాసిన పత్రములలోనేమి, ప్రకటనలలోనేమి, రాజకీయ చాతుర్యపు వ్రాతలలోనేమి, సమ్మతించి ప్రకటించిన ఆ వారసత్వపు హక్కులగూర్చిన అనేకపు ఒప్పుదలలను బట్టి, ఆతని వాక్కునుగూర్చి యీసంధి యెంత మూకీభావముగ నున్నను తుదకు యింత చాకచక్యముతో సమకూర్చిన యీ నామమాత్రపుసంధి నిష్ప్రయోజనమై పోయినది.

౧౮౦౧ సం. సంధి అయిన తరువాత అందలి ౧౭-వ షరతుప్రకారము నవాబుగారు "తన సివిలు మిలిటరీ ఉద్యోగులకు" ఒక ప్రకటనమూలముగా, అన్ని జిల్లాలను, కోటలను, బొక్కసములను, వాటిని పరిపాలించుటకై కంపెనీవారు "నియమించిన" యుద్యోగులకు స్వాధీనపరుపవలసినదిగా ఆజ్ఞాపించెను ఆ ఉత్తరువును, గవర్నరువ్రాసి పర్షియన్ భాషలోనికి తర్జుమాచేయించి అజీముద్దౌలాగారికి సంతకముచేయుటకై పంపెను. అందిట్లున్నది. "కర్ణాటకసుబేదారీ సింహాసనము ఖాళీగా ఉండుటచే నాకున్న వంశపారంపర్యపు హక్కుల ననుసరించియు, బ్రిటిషుకంపెనీవారి ఒప్పుదలనొందియు నవాబ్, వాలాజా, అమీర్ ఉల్ ఉమ్రా, మాసిర్ ఉల్ ముల్కు ఆమీరూల్ హింద్, అజీముద్దౌలా అన్వరుద్దీనుఖాను బహాదురు అనే నేను, పైప్రకారము సదరు సింహాసనము నధిష్ఠించితిని. కావున యీ ఆజ్ఞ మీకు అందినంతనే ఏమాత్రము ఆలస్యముగాని, సాకుగాని చెప్పకయే మీ అధీనమునందున్న తాలూకా మొదలగువాటిని, నాసమ్మతిలో నియమింపబడిన కంపెనీ యుద్యోగులకు అప్పగించవలయును"


దైవకృపచే రాజ్యము స్వాధీనముచేసికొని, బ్రిటిషు ఉద్యోగుల నియామకమును అంగీకరింపగనే, సంధియందలి ప్రత్యేకషరతులవలన పన్ను వసూలునందుగాని, న్యాయస్థానస్థాపనమునగాని జోక్యము కలుగచేసుకొనరాని యీరాజు రెండవపక్షమువారగు ఈస్టు యిండియా కంపెనీవారి "సామంతుడని" లార్డు హారిసుగారు చెప్పుచున్నారు. (35 శీర్షిక. మినిటు) నవాబును వారి కుటుంబమును ప్రధానన్యాయస్థానముయొక్క అధికారమునుండి తప్పించుటకై మదరాసు గవర్నమెంటువారు ౧౮౦౩ ఫిబ్రవరి ౧వ తేదిని కావించిన ప్రకటనయే, బహుశః యీవిషయమునుగూర్చి ఆధారముగా చూపబడిన ప్రథమపత్రము. ఆపత్ర మీ దిగువనిది.

"కర్ణాటకనగరాధిపతియైన నవాబు వాలాజా అమీరూల్ ఉమ్రా, మాసర్ ఉల్ హింద్, అజీముద్దౌలా అన్వరుద్దీన్ ఖాన్ బహాదుర్ షౌకత్ జంగ్ సిపాసలార్ గారిని పోర్టుసెంటుజార్జి యందలి కార్యనిర్వాహకసభ్యులును గవర్నరును అయిన మేము స్వతంత్రప్రభువు అనియు, కర్ణాటకము యొక్క సుబేదారనియు, మా ప్రభుత్వమునకు మిత్రులనియు రూఢిగా యిందుమూలముగా తెల్పుచున్నాము మరియు ౧౮౦౧ సంసి యింతవరకును వాలాజా నవాబుగారు ఉమ్దాత్ ఉల్ ఉమ్రాగారు, అజీముద్దౌలాగారున్ను ఒకరి వెనుక నొకరు కర్ణాటకసుబేదారులై పోర్టుసెంటుజార్జి ప్రభుత్వమువారి స్నేహితులైయుండుటయు, వారికాపురముతో ప్రభుత్వమువారి అనుమతివిూద, మదరాసు సమీపమున ప్రభుత్వమువారికి లోబడియున్న రాజ్యమునందు ప్రభుత్వమువారితో కలసి ప్రభుత్వమువారియొక్కయు, అట్టి స్నేహితుల రాజ్యమునకు రానున్న సుబేదారుల యొక్కయు, పరస్పరప్రయోజనముల నెరవేర్చుటకై నివసించుచుండిరి.

"[సం]   క్లైవు
,,   విలియం పీట్రై
,,   యి. ౧. డిక్."

[సశేషము]





సనత్సుజాతీయము

[కీ. శే. ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రులుగారు రచించిన
"ఆంధ్రవ్యాస భారత నవనీతము" నుండి]

(వెనుకటి సంచిక తరువాయి)

ప్రథమము లోనరించు మనుజుఁడు ఋగాదివేద, పఠనమునఁ బూతుఁడవునొకో వ్యక్తపఱుపు; పాపు రక్షింపఁజాలవు పఠ్యమాన,ములు ఋగాదులు నాపల్కులింకను గాదు.

గీ. కపటవర్తిను వేదముల్గావవు; విడు,నంతకాలమునందు శకుంతము లుడుత
పక్షములు గూడువిడుమాడ్కిఁ; బ్రోవనివెయైన, నగ్రజన్ములకేల వేదాధ్యయనము.

గీ. ఆగమమ్ములు దెల్పు నాపరమాత్మమాయ, నామరూపాత్మకము భువనమ్ము; అంబ
రాది తజ్జన్య; మన్నమయాది వృతము, చిన్సదానంద మమనోవిచింత్యపదము.

స. ఆదమొఱఁగగ శ్రుతిరితము లక్ష్వరము దమ మీశ్వరాగ్నిగో
మ్మునదఁగఁ గేయు పున్న మనుయోగముఁ బాపవిశుద్ధ చిత్తుఁడై
స్పదమగు బ్రహ్మవిత్తిక సనమ్ము సలమ్ము వారుగఁ జెందఁగం
ద్రిదశము నృషించి ఘృతిదేహుఁడగు స్మర శేషసత్క్రియల్.

గీ. అబుధులకు నభ్వరాదిక మమరలోక, సుఖముఖమొసంగు; బుధుల కచ్ఛిద్రశిక్ష
లంబు ఘృతోరాష్ట్రుఁడనె సమృద్ధంబు స్వల్ప,గుణము సల్పనట్టు లాకడఁదోసపంబు; తాయపు.

గీ. తపము నిష్కల్మషము జగత్కారణంబు, యది నిగమపూర్తిఁ గని యమృతమందు;
సవనిపతియనె వింటి సనఘ, తపంబు, నారహస్యముఁ గాదుఁ; దపోఘము లెవి?

ఆ. పోషము గామభూతమునఁ దాడనాక్రోశ,నాదిహేతు వంతరంగ విక్కృతి
క్రోధ; మంగనాదికుతుకము కామము, పరధనేచ్ఛ; తగినవాని కొసఁగ.

సీ. న్యాయార్జితద్రవ్య మసమత్వము లోభ, మెఱుఁగమి కృత్యా మకృత్యా మిదని
మోహము; మధురాదిభోగేచ్ఛ; దయలేమి; వెలువరించుట గుణములను దోస
ములుగ నసూయ; దన్ దలఁచుట యధికుని, మాన మిష్టవియుక్తి మదికి విక్కృతి
యప్రతీకారము నపుడసువిమోక్ష, హేతువు శోకాఖ్య మేప యూన

యోర్వలేమి యి వీరాఱునుండఁ దగవు, తపము నఘములు బ్రహ్మాత్మతానముచితు
నకు నొకొక్కఁడు వీనిలో నరునిఁజేరి, యడఁచు నడవిని బధికు వ్యాఘ్రాదులువలె.

ఆ. పొగడికొంట మాన పొంగు రోసము చాప, లము నరకుణమును గుమతిగుణము;
లిచ్ఛయును దపంబు నింతేఘనము నాశ, నెన్నినిందలే సహించు; సుగమె

ఆ. ఎపుడు గోటునరుల కెగ్గులొనర్చుట, వృద్ధినొందు బోధ దృఢతఁ గనఁడు
ఇంద్రియప్రశంసి నోదిక్కుఁగానని, మాలి కరినృశంసు లార్వు రొకఁడు.

సీ. సత్యవ్రతంబు భూతహితసంభాషణ, మంతఃకరణనిగ్రహము శ్రవణము
సర్వభూతాధ్యక్షహాని మత్సోద్యముల్ సేయ సంకోచము శీతముష్ణ
మును సుఖమును దుఃఖమును నీదృశద్వంద్వము సహించుట యితరులగ్రసము
సంస్తుతి వానరు జన్మము స్తుతి నియమము పెంపు మానసయు
మూగ ప్రతిముల్ ... కుఁ; గలవేవు, యన్ని యా ... ర నామపర్యాయ
సేయు; మూఁడేని రెండేని చివరకొక్కఁడేని గలవాఁడు జ్ఞానిసంమానిపదము.

సీ. ఈసదునవిమిద యెఱుఁగుమ దమమున, కరులస్మృతము కొంటె మాన యెల్ల
రకుఁ బ్రతికూలత ప్రక్ఛందన స్త్ర్యాదిభోగాభిరతి లబ్ధమున కతుష్టి
సర్వలోకాప్రీతి సర్వాధికం మస్యత కలహముదరపూర్తి కసుహరణ
మొనట నోటిలఁ దిట్టి నచ్చరిక నిరర్థకము బల్కుట యహేతుకమ్ము సెలుగు
తెలఁపు న్వాన్వాహానము చెఱుగు యత్నల, తనుకృతజ్ఞాన సరాగతలకుఁ బాప
మాచరించుట యవిహత ప్రాణిహింస, గోత దస్పృష్టుఁడే దాంతుఁ డెఱుఁగు మిట్లు.

క. దమదోషములకు విపరీతములు ఋతాదులు మదంబు ధ్వస్తమొనర్చున్.
గోమహిషి, ధనము, సంపుగపాత్రమునకు నొసఁగుటయె యవు మొదటి త్యాగమినా.

క. యూగవివాహాదుల సిద్ధ, రాగిత స్వార్థరమతి ద్రవ్య మిడుటయాఁ
ద్యాగము ద్వితీయ మట్లా, రాగమున వ్యయంబు సలుపరా దఫలముగాన్.

ఆ. ప్రియము లంపవలయు విరెరణసమయము, నం; దనిష్టజన్మమైన వైరి
నడఁపఁగోరఁగూడ దవనీశ! కామము, విడుట మూఁడవది యి దడఁచు నేగి.

ఆ. త్యాగభోగములకు సద్గ్రాహ్యలబ్ధము, నకు నలంపకుము మనంబు; గుణీన
ధనుఁ డనిష్టమొదవినను నెన్నఁడును వెతఁ, గనఁడు; ప్రియులసుతులఁ గాంతె నెపుడు

ఆ. అడుగరాదు; పాత్రుఁ డడిగిన నిడమేలు, అష్టగుణము త్యాగి కప్రమాద;
మృతము బ్రహ్మచిత్తవృత్తి సమాధాన, మెపఁడ నెచటివాఁడ నిట్లురయుట.

గీ. ఐహికస్వర్గభోగ వైరాగ్య మన్యభావ మంగేంద్రియాదుల బ్రహ్మచర్య
మింతి బిడ్డల నిలుసంగ్రహింపకునికి, యప్రమాదాష్టగుణముల నరసికావు.

ఆ. వర్తమాన భూతభావిగోచరయుతేంద్రియమనోవిముక్తుఁడయిన సుగము
అఖిలలోకజని లయాధార మగుసత్య,మందు బుద్ధి నిలిపి యమృతమందు.

క. అపగతదోషము సగుణము, తపము సమృద్ధము ఋతవ్రతం బిది; జనిమృ
త్యపహ మఘతమోపహము, నృప! గోపాత్సత్యనిష్ఠ నిర్జింపు మృతిన్.

సీ. సర్వాధికుఁడ నను జదివి నాలుగువేదములు పురాణములొక భూదవిఁ డొ
కఁడు చతుర్వేది యొకఁడు త్రివేది ద్వివేది, యొకఁ డేకవేది నేరొకఁ డవేదుఁ
డెవఁడధికుండవు నెవనినే బ్రాహ్మణు, నెంతు వైధాత్రుఁ డిట్లనియె నొక్క
వేద్యమెఱుంగని వేదము ల్పెక్కు-య్యు, నాసత్యమెఱుఁగు మహాత్ముఁ డెవఁడొ!
అది యెఱుంగక నేఁ బ్రాజ్ఞుఁడని తలంచు, సమతి సత్యాదహానమేన నిలుపు
కింద్రియమ్ముచులె యాత్మగా నెన్నఁబుట్టు, నమరలోకాదిలోభ; మవ్వారము సాగు.

క. దానము నధ్యయనము నిష్ఠ్లీ; నరుఁడు బహుశ్రుతుండు నేకాత్మహరి
జ్ఞాన విహీనుండైన, నృపుఁడు బ్రాహ్మణుఁడంబుఁ బొంద నుచితమతిన్.

ఆ. మోక్షదాయి శుద్ధబుద్ధిపర బ్రహ్మ, బోధసాధనానుబోధమున
నిగమశాఖలగును సుగతి సంవిన్మాత్ర, బోధనమున వేద్యము తెలుసు.

ఆ. వేదవేదివాగవిషయు నాత్మాత్ముఁ, దెలుపఁజాలు వేద్య నీ నొసంగఁ
జంద్రకళను వృక్షశాఖచేఁ బలె శ్రుతి, బ్రహ్మమెఱుఁగువాఁడు బ్రాహ్మణుండు.

గీ. మఱచి దేహేంద్రియాదిధర్మములు సాక్షి, నాత్మఁ గనుమహాని; తలఁపకస్యంబు; వనని
వాసమునఁగాఁడు ముని; నేన బ్రహ్మమనెడు, నిశ్చయమ్ముగలాఁడె యా మౌనియమధనుఁడు.

గీ. బ్రహ్మమెఱుఁగుట సర్వవిస్పష్టిశక్తి, మాత్మవేదిక తగినవైనాకరణాత
సర్వవేదిత సర్వబింబు గనుట, శ్రవణవిధ మెఱిఁగింతు విశారద! విను.

గీ. పరమపురుషార్థసాధన బ్రహ్మవిద్య, శ్రవణదుర్లభ తెలుపు రాజ! త్వరపడు
వాఁడు గనఁడిది నిశ్చలస్వాంతుఁ డంచు, బ్రహ్మచర్యమున; నృకృత్యపాయ మదెటు.

గీ. చేరి యాచార్యు శుశ్రూషఁ జేసి శాస్త్ర,కారులై యుండె; ఘయమందఁ గాయభోగ్య
మతనులై సచ్చిదానందమాదు; రంత, బ్రహ్మనిష్ఠుఁడు నిష్కాపుభక్తిసిద్ధి.

గీ. ముంజపత్రవివేచనమున నిషీకఁ, బోలె సన్నమయాదికమును ద్యజించి
యంతరాత్మనుగాంచుఁ; గాయమాత్మపుట్టు తల్లిదండ్రులచే; సనిత్యమదిగురుపు.

గీ. సత్యమవినాశమును బ్రహ్మజన్మ మొసఁగి, విద్యచే నద్వితీయాత్మవితరణమున
గర్భజన్మజరాంతశోకమ్ముఁ బాపు, తల్లిదండ్రియుఁ; దదపకృతంబు దగదు.

గీ. ఎపుడు గురుదేవువలె భజియింపవలయు, సంతత మొనర్పవలయు వేదాంతచింత
హంకృతిం గల్గఁ జేయరా దాగ్రహంబు, ప్రథమపాదంబు బ్రహ్మచర్యమ్మున కిది.

౨. గీ. అర్పితమ్మొనర్చి యర్థముఁ బ్రాణంబు, నేఁద్రికరణశుద్ధి నింపు గురున
కట్లె గురుని పత్నికాత్మజున కొనర్చు, టవు ద్వితీయపాద మవనినాథ.

మ. నను వేదాంత రహస్యబోధనమున న్గావించ సచ్చిత్సుఖా
త్మ్ముని నోహో గురు వెంతో మే లొనరిచెం; దుష్టుం డిటు ల్ధన్యుఁడే
యనుకొంటాను ద్వతీయపాదము గురు స్వార్థంబు నొందింప కే
గను దేశాంతరముకాలం బవచన ప్రక్రాంతి తుర్యాంశమహా.

క. ఫలదము గురు సంనిధి, వేల్పులు మునులు సిద్ధ ఘనతఁ బొందిరి లోక
మ్ముల వెలయఁజేయు వెన్నుని, వలక న్నైతద్వ్రత ప్రభావమున నృపా.

ఆ. ఒక్క బ్రహ్మచర్య మొసఁగుఁ జింతామణి, కరణి నెవరి కేది కాంక్షితంబొ
వారికది; యనఘ నవప్రాప్యమమరపదంబు సొంత మీవ్రతమున నందు.


ఆ. జ్ఞానమున ననంతసంసిద్ధి దీనికి, వేఱుదారి లేదు; ధారుణీశుఁ
డనిన తెలుపొ నలుపొ యది యెఱుపో యెందొ, మూదృశించు తెలుపుమనిన నృపుఁ

ఆ. పలికె; రూపరహిత మిల దివినొంట లే, దెద మహావ్రతుఁ డిదియెఱుఁగఁ దగును
గాదు గోచరము గృహాదుల పోలిక, నాత్మయణుతరము మహత్తరంబు.

చ. పరము తమంబు కంటెఁ; సువిభాతమహాస్సదృశాత్మదీప్తి భా
స్కరసహితంబు సర్వమును జ్ఞానము గాగను యోగితత్త్వ [ము
ద్వారముఁ జిత్తశుద్ధి] సహితంబట సర్వజగమ్ము ముక్తులౌ
దు రిటు లెఱుంగునారు కనుద ల్మను లీనిఖిలప్రకాశముల్.

చ. విమలము హెచ్చుతేజు ఘనవిస్రుతిహేతువు నిర్జరప్రశ
స్యము రవిదీపకమ్ము భువనాభ్యుదయస్థితి సాధక మ్మభా
స్యము నిఖిలావభాసక మనంతము తల్లియుఁ దండ్రి నేనదే
కొమరుఁడు మీరు మామకులె క్షోణిప! యారసి మోదమందుమా.

క. ధీమంతుఁడైన విదురున్నితో పూని సనత్సుజాతుతో ధృతరాష్ట్రుం
డీమాదిరి సంలాపము, నామోదము నొందుచుండ నారేయి సనెన్.



శరణు రామస్వామి చౌదరి గారు

భారతీయులు మతప్రచారము చేయుట క్రైస్తవ మతప్రచారకుల జూచి నేర్చుకొనిరని కొందఱు పాశ్చాత్యపండితోత్తములు, నాంగ్లభాషాపరిచయముగల భారతీయులు, తలచుటచే వారియం దితిహాసపరిచయము కొఱవడియున్నదని చెప్పవలసి వచ్చుచున్నది. హిందూమతము ప్రపంచమునం దుద్భవించిన మతములలో మొదటిదని యన్ని దేశములవా రంగీకరించిరి. అట్టిమహోన్నతమతప్రచారము జేసినది వాయుభక్షులు, పర్ణభక్షులు, కందమూలభక్షులు, తపోనిష్ఠాగరిష్ఠులు నగు మునిసత్తములు. వీరార్యావర్తముననే గాక తమ ధర్మములను ప్రపంచమునం దంతటను వెదజల్లి ధన్యులైరి. బౌద్ధమతము హిందూమతమున నొకశాఖగా నంగీకరించియుండిరి. మహమ్మదీయ మతప్రచారకులు, క్రైస్తవమతప్రచారకులు తమ మతముల వ్యాపింపజేయుట కేదేశమున కేగిన నచ్చట బౌద్ధమత మదివరకే వ్యాపించియుండెడిది. బౌద్ధమతధర్మముల నెఱింగిన పండితులు మహమ్మదీయమతము, క్రైస్తవమతము నామూలాగ్రముగ పరిశీలించిన నామతములు బౌద్ధధర్మపరివర్తన స్వరూపమాత్రములని యంగీకరింపక మానరు. కాని, యీమతములవారు బౌద్ధమతమునకు ముఖ్యమగు నహింసయందు కొంతవరకు కొఱవడియున్నారు. బౌద్ధమతము ప్రతిప్రాణి యందును, క్రైస్తవమతము ప్రతి మానవునియందును, మహమ్మదీయమతము ప్రతిమహమ్మదీయునియందుమాత్రము ప్రేమించుటను నేర్పుచున్నవి. ఈవిషయమున హిందూమతము బౌద్ధమతమును గూడ మించుచున్నది. హిందూమతము వృక్షములకుఁ గూడ ప్రాణముగలదని యంగీకరించి వానినిగూడ దయతో జూచుటను బోధించెను.

హిందూమత మితర దేశములలో నేవిధమున వ్యాపింపజేయబడినదో విపులముగ దెలియుటకు సాధనములు పెక్కు కానరావు. కాని, హిందూధర్మములు, నాగరికత, యితరదేశములందు వ్యాపించియున్నవని చెప్పగలము. జావా, సింహళద్వీపములలో నేటికిని పెక్కు అత్యంతప్రాచీన దేవాలయములు గానవచ్చును. అమెరికాయం దాదిమనివాసు లచ్చటచ్చట నేటికిని సీతారాముల యుత్సవములు సల్పుచుండిరి. ఇట్టి నిదర్శనములు పెక్కు లభించుటచే కొన్ని వేల సంవత్సరముల క్రిందటనే మన మతము విదేశములలో వ్యాపించి తద్ధర్మము లచ్చట స్థిరముగ నుండునటులఁ జేసెనని ధ్రువమగుచున్నది. విదేశీయులు పెక్కురు పవిత్రమగు మనభారతదేశమున కరుదెంచి భారతధర్మముల నభ్యసించిరి. దీనికి సాక్ష్యముగ మనుస్మృతియం దిట్లు వ్రాయబడియున్నది.

> "ఏతద్దేశ ప్రసూతస్య సకాశా దగ్రజన్మనః
> స్వం స్వం చరిత్రం శిక్షేరన్, పృథివ్యాం సర్వమానవాః."

భావము— ఈ దేశపు బ్రాహ్మణ విద్వాంసుల సత్సంగముచే పృథివియందలి సమస్తమానవులు తమ తమ చరిత్రముల నభ్యసించిరి.

ముసల్మాన్, క్రైస్తవ ధర్మప్రచారకుల కంటె ముందు బౌద్ధమతప్రచారకులు విదేశముల కేగి తమ ధర్మముల వ్యాపింపజేసి యితర మతస్థుల దమ మతముల జేర్చుకొనిరి. వైదికమతశాఖయగు బౌద్ధమత ప్రచారకుల జూచియే క్రైస్తవ, మహమ్మదీయమతములవారు ప్రచారము జేయుట నేర్చుకొనిరని చరిత్రపరిశోధనవలన తెలియుచున్నది.

బౌద్ధమత ప్రచారమున కేవలము పురుషులుగాక స్త్రీలుగూడ నుండుట సంతసప్రదము. నేడు ధర్మప్రచారముఁ జేయుటకు స్త్రీలు ముందునకువచ్చిన నాశ్చర్యమానసులమగు మనకు నిది వింతగ దోచవచ్చును. ఈ



[illegible]

[illegible], ఏలూరు



[illegible]

[illegible] లు, ఏలూరు



[illegible]

[illegible] సాంఘిక సభాహ్వానసంఘాధ్యక్షులు, ఏలూరు

చెన్నపురిరాజధాని నూతన మంత్రివర్గము



ప్రధానమంత్రి
డాక్టరు సుబ్బరాయన్ గారు



రెండవమంత్రి
[illegible]



మూడవమంత్రి
దివాన్ బహద్దర్ ఆర్. యన్.
ఆరోగ్యస్వామి మొదలియారుగారు

నారీరత్నములు మాతృభూమి యగు భరతవర్షముననే కాక విదేశములకు గూడ చని దృఢచిత్తములతో ధర్మప్రచారము గావించి ధన్యురాండ్రైరి నేటి విదుషీమణులకు మార్గదర్శినులైరి. వీరు ప్రచారము గావించినట్లు ఇతిహాసమున నిదర్శనములు కూడ లభించుట మన భాగ్యము స్త్రీలు బౌద్ధధర్మముల నేవిధమున స్వీకరించినదియు, వారికొఱకు బుద్ధభగవాను డెట్టి నియమముల నిర్ణయించినదియు తెలిసికొనుట కుత్సహించనివా రెవరు?

బుద్ధదేవుని జనకు డగు శుద్ధోదనుడు స్వర్గస్థుడైనపిమ్మట బుద్ధుని సవతితల్లియగు, గౌతమీదేవి బౌ మతదీక్ష నీయ కుమారుని ప్రార్థించెను ఇంతవఱకును స్త్రీలేరును బౌద్ధమతదీక్షను స్వీకరింపరామి నీవిషయమును బుద్ధు డెన్నడు నాలోచింపలేదు. ఇప్పు డాలోచింపక తప్పనిసరియయ్యెను ఈవిషయము శాస్త్రగ్రంథములలో నీక్రిందివిధమున గలదు.

బుద్ధభగవానుడు బుద్ధత్వమును పొందినతరువాత నాలుగుసంవత్సరములకు జనకుడగు శుద్ధోదనుడు వృద్ధాప్యముచే తన తొంబదినాలవవర్షమున పరలోకమునకేగెను. ఆ విపత్సమయమున బుద్ధుడు తనగృహమునకు చని తనబంధుగుల శోకము శాంతింపజేసెను. ఇచ్చట కొన్నిదినములుండి బుద్ధభగవానుడు తన కార్యక్షేత్రమగు విశాలనగరమున కరుదెంచునపుడు వానితో తల్లియగు గౌతమీదేవి, ధర్మపత్ని యగు యశోధరయు, మఱికొందఱు రాజపుత్రికలును వెంట వచ్చిరి. మరల గౌతమీదేవి దీక్షను స్వీకరింప తనమనోనిశ్చయమును వెల్లడించెను. కాని, భగవానుడు నేడీమెకు దీక్షనిచ్చిన పెక్కురుస్త్రీలు దీక్షాస్వీకరణ మొనరించి సన్న్యాసినులగుదురనియు నందువలన బౌద్ధసంఘములలో పెక్కుదురాచారములు ప్రబలుననియు సంశయించి దీక్షనీయ నిరాకరించెను. కాని దృఢచిత్తయగు గౌతమీదేవి తానే కేశఖండనమును గావించుకొని కాషాయవస్త్రములు ధరించెను. ఈవిషయమును శిష్యులానందముగ బుద్ధున కెరిగించిరి. బుద్ధు డామె దృఢచిత్తమునకు సంతసించి దీక్షనిచ్చి బౌద్ధసంఘమున జేర్చుకొనెను. అవకాశమునకు వేచియున్న యశోధర, యామెతో నరుదెంచిన స్త్రీలు



మాయాదేవి, యశోధర మొదలగువారు బుద్ధదేవుని దీక్షనొసగ ప్రార్థించుచున్నారు.

వెంటనే బౌద్ధసంఘమున జేరిరి. దీనితో బౌద్ధమతమున నూతనకళ యేర్పడెను. బౌద్ధమతమున జేరిన స్త్రీలీక్రింది యెనిమిది నిబంధనలను కఠినముగ నాచరించుటకు బుద్ధుడాజ్ఞాపించెను.

౧. భిక్షుణులు భిక్షువులకు నమస్కరించ వలయును.

౨. వర్షర్తువునందు భిక్షువు లేనిచోట భిక్షుణి నివసించరాదు.

. భిక్షుణు లుపదేశ సమయములందుతప్ప భిక్షువులతో మాట్లాడరాదు.

౪. భిక్షుణులు వర్షర్తువు పూర్తియగుటతోడనే ప్రవారణవ్రతము ననుష్ఠింపవలయును.

౫. ఏదియైన తప్పొనరించిన సంఘసమక్షమున భిక్షుణి శిక్షింపబడును.

౬. దీక్షగైకొనినపిదప రెండు వత్సరములు ధర్మములు పూర్తిగ నెరవేర్చినగాని భిక్షుణీదీక్ష నిచ్చి సంఘమున స్త్రీలు చేర్చుకొనబడరు.

౭. భిక్షుణి యేభిక్షువునైన నెప్పుడు నిందింపరాదు, అవమాన పరుపరాదు.

౮. భిక్షుకులసంఘము, భిక్షుణుల జాగ్రత్తగ చూచుచుండవలయును.

ఈనియమముల ప్రకారము స్త్రీలు బౌద్ధసంఘముల జేర్చుకొనబడిరి.

రాజగృహనగరము ముఖ్యపట్టనముగజేసి మగధదేశమున బింబిసారుడు రాజ్యము చేయుచుండెను. బుద్ధభగవానుడు మతప్రచారమునకై రాజగృహమున కరుదెంచెను. బౌద్ధధర్మములు విని సంతసించి బింబిసారుడు బుద్ధుని శిష్యుడాయెను. తన పట్టపుదేవి యగు ఖేమాదేవిని బుద్ధభగవానుని దర్శనమున కరుగుమని చెప్పెను. కాని యామె వినలేదు. బింబిసారుడు బుద్ధదేవునికి తన భార్యస్వీయసౌందర్యాతిశయమును, వైభవగరిమను జూచి గర్వించి తమదర్శనమునకు రా నిరాకరించుచున్నదని విన్నవించెను. బుద్ధుడామెగర్వ మడచుటకొకయుపాయమును బన్నెను. ఒకచిత్రమున నొకసుందరవనితయొక్క యౌవనావస్థ, రుగ్ణావస్థ, వృద్ధావస్థలను జూపెను ఆమూడవస్థలను జూచి ఖేమాదేవి విరాగిణియై భిక్షుణి యాయెను.

ఖేమాదేవి పండితోత్తమురాలు. ఈమె రాజప్రసేనాది విద్వద్వతంసములతో జనోత్తరావస్థనుగూర్చి శాస్త్రార్థమును గావించెను. ఈశాస్త్రార్థము "సంయుత్తనికాయ" మనుగ్రంథమునందు గలదు.

బుద్ధదేవునియందు గల ద్వేషముచే నాకాలమున గొందరు బ్రాహ్మణులు చించాయను నొక దుష్టగర్భిణీ వనితను బుద్ధునిచెంతకు తీసికొనివెళ్లి నీవలననే గర్భము గలిగినదని చెప్పించిరి. అవతారమూర్తి యగు బుద్ధభగవాను డాసమయమున నీశ్లోకమును పఠియించెను.

"ఏకం ధమ్మమ్ ప్రతీతస్స ముసావాదిస్స జంతు నో;
వితిండ పరలోకస్స నత్థి పాపం అకారియమ్."

భావము: ఏమానవుడు సత్యోల్లంఘనము చేయునో, పరలోకమును లెక్కజేయడో వాడు పాపియగును. ఇట్టిమానవుడు సర్వపాపకార్యములు చేయుటకు నుద్యుక్తు డగును.

బుద్ధదేవుని యమూల్యమగు నీ యుపదేశమువలన దురాత్మురాలగు 'చించా' యణుమాత్రమైనను లాభము పొందలేకపోయెను.

బుద్ధునికి గౌతమి యను నామె శిష్యురాలుగా నుండెను. ఈమె శరీరము కృశించి యుండెను. ఈమె శ్రావస్తీనగరమున నొక పేదయింటిబాలిక. కాని యామె యదృష్టమువలన సంపన్న యౌవనుడు భర్తగా లభించెను. దంపతు లిరువురు సమస్తసౌఖ్యముల ననుభవించుచు నానందమున నోలలాడుచుండిరి. కతిపయదినములకు బాలచంద్రునివంటి పుత్రుడు వీరి కుదయించెను. పుత్రుని నతిగారాబమున బెంచుచు సంతసమున గాలము గడుపుచుండిరి. ఇట్టిభోగములకు జిక్కుకొనిన యీయామె యేవిధమున బౌద్ధసన్న్యాసిని యాయెనో యనుటకు చిత్రముగ నుండకమానదు. ఈమె యత్యంతప్రేమతో బెంచు పుత్రు డొకనాడు విషసర్పముచే కరువబడి మృత్యువుపాలాయెను. జననిశోకసాగరమున మునిగి

పలువిధముల విలపించెను. బాలుని శవమును తీసికొని యింటింటికి నౌషధసేవకై తిరిగెను. కాని ఫలితము లేక విసివి వేసారి మరింత విలపించుచుండెను. ఇంతలో గొందఱరుదెంచి యామె దుర్భరస్థితి నారసి బుద్ధదేవుని చెంత కరిగిన లాభ ముండునని చెప్పిరి. వెంటనే యామె బాలుని దీసికొని బుద్ధుని యంతికమునకు బోయి నమస్కరించి 'నాముద్దులపట్టిని బ్రతికించు'డని, ప్రార్థేయపడెను. బుద్ధభగవాను డామెను శాంతపరిచి "నీవు పోయి యెన్నడును యెవరును మృత్యువువాతబడని గృహమునుండి పిడికెడు ధాన్యమును దీసికొని వచ్చిన నీ బిడ్డను బ్రతికించెదన"ని చెప్పెను. గౌతమి సత్వరమున గడపగడపకు బిచ్చముకొఱకు దిరుగనారంభించెను. కాని యెన్ని వీథులు తిరిగినను, మరణము నెరుగని గృహము గానమి విచారసంద్రమున మునిగెను. ఏగృహమునకు వెళ్లినను నామెను, "నీవు వట్టి యమాయకురాలవుగానున్నావు.



గౌతమి బుద్ధదేవు నుపదేశముపడయుచున్నది.

ఈ లోకము దుఃఖమయము, మరణమయము నని యెరుగవా? ఈలోకమున సత్కార్త్త గలిగినంత వరకేజీవింతురు గదా!" అని పలువురు పలుభంగుల పలుక దొడగిరి. ఈమాటలు విని గౌతమి హతాశయై బుద్ధునికడ కరుదెంచి జరిగినదంతయు విన్నవించుకొనెను. అప్పుడు భగవానుడు 'మనుష్యజీవనము క్షణభంగురము, దుఃఖమయము. మనుష్యులందఱును కష్టముల ననుభవించవలసినవారే.' అనియు మఱికొన్ని ధర్మముల నుపదేశించెను. ఆ యుపదేశముల శ్రద్ధమెయి నాలకించి బౌద్ధమతము నంజేరి బుద్ధుని ప్రియశిష్యురాలాయెను.

గౌతమి ప్రఖ్యాతబౌద్ధభిక్షుణి యాయెను. భిక్షుణీవ్రతము పదిసంవత్సరములు శ్రద్ధతో నాచరించి "థేరీ" పదవిని బొందెను. ఈమెచే 'థేరీగాథయం దీక్రిందిశ్లోకము వ్రాయబడెను.

"నగామధమ్మో నో నిగమస్స ధమ్మో
న చాపి యం ఏకకులస్సధమ్మో;
సబ్బలోకస్స సదేవకస్స
ఏసేవ ధమ్మో యదిదం అనిత్యతాతి."

భావము—ఒక గ్రామమునకు నగరమునకు కులమునకుమాత్రము ధర్మ మనిత్యముగాదు. సర్వలోక



గౌతమి పుత్త్రిని బ్రదికించుమని బుద్ధదేవుని ప్రార్థించుచున్నది.

ములకు దేవతలకుగూడ నొకధర్మము గలదు. ఆధర్మము నుండి యెవరును తప్పించుకొనజాలరు.

బుద్ధభగవానునకు పెక్కురు శిష్యురాండ్రుగలరు. ఉత్పలవర్ణయనునామె ప్రసిద్ధురాండ్రలో నొకతె. ఈమె యు శ్రావస్తీనగరవాసిని. ధనవంతులబిడ్డ. ఈమె సౌందర్యమును సుగుణపుంజమును జూచి పెక్కురు ధనికులు, రాజపుత్రులు వివాహమాడ ప్రయత్నించిరి. ఈమెజనకు డెవరికి నీమె నిచ్చిన మిగిలినవారు క్రుద్ధులై కయ్యమునకు కాలు దువ్వుదురో యని భయపడి పరిణయము జరుపడయ్యె. యౌవన ముట్టిపడునుత్పలవర్ణ చేయునది లేక కుసుమబాణుని తాపమునకు గురియై పెక్కువర్షములు వేదనతో గడపెను. తుదకు విసివి విరాగినియై బౌద్ధసంఘమున జేరెను. భిక్షుణీధర్మము నత్యంతనిష్ఠతో ననుసరించి తదుపరి వెంటనే "అర్హత" పదవిని బొందెను. మన్మథుడు బుద్ధభగవానుని, ధర్మాచరణమునుండి మరల్చుట కెట్టిప్రయత్నములను జేసెనో యీవిధముననే బుద్ధుడు ఉత్పలవర్ణను పరీక్షించెనని థేరీగాథయందు గానవగు. కాని దృఢచిత్తయగు నుత్పలవర్ణ చలింపక "మీరొక్కరే యేల ప్రయత్నించెదరు. మీతో వేయిమంది కుసుమబాణులను సైతము కూర్చుకొని ప్రయత్నించినను మీరందఱు వ్యర్థులగుదురు. సంసారసుఖములు తుచ్ఛములని నేను దృఢముగ నిశ్చయించుకొనియే వచ్చితి"నని గంభీరముగ బల్కెను. ఈమె మనోనిశ్చయమునకు భగవానుడు సంతసించి ధర్మోపదేశము గావించెను.



బుద్ధుడు ఉత్పలవర్ణాదులగు శిష్యురాండ్రకు ధర్మోపదేశము చేయుచున్నాడు.

బౌద్ధధర్మప్రచారమునకు విశాఖ యను గృహస్థురాలు పలుతెఱఁగుల సాయమునర్చుచు ప్రసిద్ధివడసెను. ఈమె యంగరాజ్యమున భద్దిపనగర భాగ్యవంతుని బిడ్డ. ఈమె యేడువత్సరముల బాలికయై యున్నపుడు బుద్ధభగవానుడు భద్దిపనగరమున ధర్మప్రచారము గావించుచుండెను. ఈమహనీయుడు శాంతముగ, గంభీరముగ నిర్మలముగ జేయు ధర్మోపదేశములు మనబాలిక నాకర్షించెను సహర్షముగ భగవానుని చెంతకరిగి యుపదేశము చేయుడని ప్రార్థింప నకితుడై యానందముగ ధర్మోపదేశము గావించెను. విశాఖ యౌవనవతియైన తదుపరి యామె జనకుడు శ్రావస్తీనగర సుశీల ధనిక యౌవనునకిచ్చి వైభవముతో బరిణయము గావించెను. ఆలోకైక

నాథుని కృపవలన నామె పతిప్రేమ, సంతతిసంపత్తులతో దులదూగుచు నానందాబ్ధిని నోలలాడుచుండెను. విశాఖ సకలసంపత్తులతో దులదూగుచున్నను బౌద్ధధర్మములయం దధికశ్రద్ధతో మెలంగుచుండెడిది. ఈమె బౌద్ధభిక్షుకుల కతిభక్తితో భోజనము, వస్త్రములు, ఓషధులు నొసంగు చుండెడిది. శ్రావస్తీనగరమున వారికి గల సుందరో ద్యానవనమును బౌద్ధసంఘమున కొసంగెను. శక్తికొలది సేవచేయుచు బౌద్ధమతవ్యాపకమునకు దోడ్పడెను.

"థేరీగాథ" అనుబౌద్ధ గ్రంథమువలన పలువురు నారీరత్నములు బౌద్ధసంఘమున జేరి మత వ్యాపనకై తోడ్పడినటులు తెలియుచున్నది. అందు క్రిందివారు సుప్రసిద్ధులు. ౧. పూర్ణ, ౨. తిష్య, ౩. ధీర, ౪. మిత్ర, ౫. భద్ర, ౬. శీల, ౭. సుమేధ, ౮. సుజాత, ౯. అభయ, ౧౦. సుమన, ౧౧. సుమంగలమాత, ౧౨. నంద, ౧౩. మిత్రకాళి, ౧౪. సంఘాదేవి, ౧౫. బాల, ౧౬. ఉపబాల, ౧౭. అంబపాలి, మున్నగువారు.

ఈవిదుషీమణులలో పలువురు గృహస్థాశ్రమము నుండియే బౌద్ధధర్మముల నాచరించుచు మతవ్యాపనము నకై సాయముచేయుచుండిరి. పెక్కురు సన్యాసినులై భారతవర్షమునను, విదేశములలోను సంచరించుచు ధర్మప్రచారమును స్త్రీలలో జేయుచుండిరి. బుద్ధభగవానుని ప్రియసతి యగు యశోధరాదేవియు, ప్రియజననియగు గౌతమీదేవియు ధర్మప్రచారము నతిశ్రద్ధతో జేసి కీర్తి బడసిరి. యశోధరాదేవి బుద్ధదేవునికంటె రెండుసంవత్సరములు ముందే స్వర్గవాసిని యాయెను.

బుద్ధభగవానుని కాలమునంగల పెక్కుర నారీరత్నముల ధర్మప్రచారచరిత్రములు మాత్రము మనకింతవరకు తెలిసినవి. ఆమహనీయుని నిర్వాణానంతరమున గూడ పెక్కు సంవత్సరములు స్త్రీలు బౌద్ధమతప్రచారము చేసినటుల దెలియుచున్నది.

అశోకచక్రవర్తి చారుమతి, సంఘమిత్ర యను నంబరగు తనకుమారీరత్నములకు బౌద్ధభిక్షుణీ దీక్ష నిప్పించి వారలచే ధర్మప్రచారము చేయించెను. చారుమతి ధర్మప్రచారమునకై నేపాలమున కరిగెను. అచ్చట విరివిగా ప్రచారముగావించి ప్రజల మన్ననల నడసి యొక గొప్పబౌద్ధమఠమును స్థాపింపగల్గెను.

భారతవర్షమున నశోకచక్రవర్తి రాజ్యముజేయు చున్నపుడు సింహళద్వీపమును తిష్యరాజు పాలించుచుండెనని ప్రాచీన బౌద్ధగ్రంథమువలన దెలియుచున్నది. తిష్యచక్రవర్తి స్నేహము నిమిత్తమై యశోక చక్రవర్తి కడకు రాయబారిని పంపెను. దానికి సంతసించి యశోకుడు తనపుత్రుడగు మహేంద్రుని లంకాధిపతియొద్దకు బంపి యభినందించెను. మహేంద్రునివలన బౌద్ధుల ధర్మములను విని, తిష్యమహారాజు సంతసమున బౌద్ధమతమును స్వీకరించెను. తదుపరి కొలదిజనములకు సంఘమిత్రకూడ సింహళమునకు మతప్రచారార్థము వెడలెను. ఆమె వెళ్లునపుడు భారతవర్షమునుండి బోధివృక్షశాఖ నొకదానిని తీసికొనిపోయి రాజున కొసంగెను. తిష్యరాజు దాని నతిభక్తితో స్వీకరించి "అనురుద్ధపుర" సమీపమున నాటించెను. కొన్నివర్షములలో విస్తార ప్రదేశము నాక్రమించి యది పెరిగెను. ఆ మహావృక్షరాజ మిప్పటికిని గలదని ప్రతీతి. మహేంద్రుడు తిష్యమహారాజునకు నదితరపురుషులకు నేవిధమున ధర్మోపదేశము గావించి పేరువడసెనో, యారీతినే సంఘమిత్ర రాజవిదుషీమణులందును, తదితరస్త్రీలయందును ధర్మప్రచారమునుజేసి ప్రఖ్యాతి వడసెను.

నారీమణులను బౌద్ధసంఘమున జేర్చుకొనుటకు పైజెప్పిన రీతినిమిదనిబంధనల నేర్పరచినను, నీవిషయమై బుద్ధభగవానుని మనమున నిరంతర మాందోళన గల్గుచునే యుండెను. ఒకమారు తన ప్రియశిష్యుడగు నానందునితో మాటలాడుచు నీవిధముగ బల్కెను.

"ఆనందా! నేను స్త్రీలను బౌద్ధసంఘమున జేర్పనిచో జాల బాగుండెడిది. వీరిని చేర్చనిచో నా ధర్మములు, మతము చిరస్థాయిగ నుండెడిది. ఇపుడున్నచో ౫౦౦ సంవత్సరములకంటె నాధర్మములు పవిత్రములుగ నుండజాలవు." బుద్ధభగవానుడు స్త్రీల విషయమున జాల జాగ్రత్తగ మెలగవలయునని నిరంతర ముపదేశించుచుండెడివాడు.

ఒకనాడు కొందరు శిష్యులరుదెంచి స్త్రీలతో మేమెట్లు మెలగవలయునని ప్రశ్నించిరి.

బుద్ధుడు—స్త్రీలను కన్నెత్తియైన జూడరాదు.

శిష్యుడు—స్త్రీలే స్వయముగ వచ్చియుండి మాకెదురుగ నున్న మేమేమి చేయవలయును?

బుద్ధుడు—వారివంక జూడగూడదు. వారితో మాట్లాడ గూడదు.



అనురాధపురమున బోధివృక్షము.

శిష్యుడు—వారే మాతో సంభాషింప మొదలిడిన?

బుద్ధుడు—వారు మాట్లాడుచున్నను మీమనఃకమలములు తామరపత్రములమీది నీటిబిందువుల వలె స్వచ్ఛముగ నుంచుకొనవలయును. స్త్రీలు మీకంటె పెద్దవారైన తల్లులవలెను, సమానులైన సోదరీమణులవలెను, చిన్నవారైన పుత్రికలవలెను జూడవలయును. పరభామలను కామదృష్టితో జూచిన హాని నేత్రములయందు లోహము కరగిపోసినను తప్పుగాదు. స్త్రీల హావవిలాసములు, అశ్రుబిందువులు, పురుషులకు పరమశత్రువులు. స్త్రీల బాహులతావేష్టముల నుండి తప్పించుకొనుట పురుషులకసంభవము. వారి విలాసములు మునులను సైతము మోహింపజేసినవి. కావున మీరు సావధానులరై కామదేవుని మీ మనములనుండి పాఱద్రోలి దృఢచిత్తులు గండు. స్త్రీలున్నచోటికి పోజనదు. ఈవ్రతమును తదేక దీక్షతో నెరవేర్పుడు.

బుద్ధభగవాను డవకాశము లభించినపుడెల్ల శిష్యబృందమునకు ధర్మోపదేశములు చేయుచుండెను. భిక్షువులకు సేవింపదగిన నియమముల విధియించెనో యారీతినే భిక్షుకులకుగూడ కొన్ని నిబంధనల నేర్పరించెను. బౌద్ధభిక్షు వేస్త్రీతో సేవింపబడు నట్టి శిక్షకు పాత్రుడగునో భిక్షువుల ప్రాయశ్చిత్తగ్రంథమున గల యీక్రిందిశ్లోకములవలన దెలియనగు.

“యోపన భిక్ఖు మాతుగామేన
సహాసేయ్యం కప్పేయ్య పాచిత్తియమ్. ౬
యోపన భిక్ఖు మాతుగామస్స ఉత్తరిం
ఛపంచవాచాహిం ధమ్మం దేసేయ్య అఞ్ఞత్ర
విఞ్ఞునా పురిసవిగ్గాహేన పాచిత్తియమ్. ౭

భావము—ఏభిక్షువైన నేస్త్రీతో నైన నొకచోట కూర్చుండినను, పరుండినను, నేకాంతముగ నొక

గదియందు నివసించినను, ఒకజ్ఞాని సాక్షిలేక యేస్త్రీకైన నైదారువాక్యములకన్న మిన్నగ ధర్మోపదేశము జేసినను శిక్షార్హుడగును.

ఇందువలన పాఠకులు, బౌద్ధభిక్షుకులు స్త్రీలతో నేకాంతమున భాషించినను గూడ నెట్టిశిక్షల పాలగుదురో తెలిసికొనగలరు. ఇంతకన్నను కఠినములగు నియమముల నేర్పరచినటుల నీక్రిందిశ్లోకములవలన దెలియనగు.


"యోపన్ భిక్ఖు అసమ్మతా భిక్ఖునియో
ఓవదేయ్య, పాచిత్తియమ్. ౨౧

"సమ్మతోపి భిక్ఖు అత్థంగతే సురియే
భిక్ఖునియో ఓవదేయ్య పాచిత్తియమ్. ౨౨

యోపన్ భిక్ఖు భిక్ఖునూపస్సయం ఉపసఙ్కమిత్వా భిక్ఖునియో ఓవదేయ్య అంచత్ర
సమయా పాచిత్తియమ్. ౨౩

భావము—ఏభిక్షుకుడైనను సంఘముయొక్క సమ్మతిలేక భిక్షుణికి ధర్మోపదేశము జేసినను, సంఘ సమ్మతి యున్నను సూర్యాస్తమయమైన తరుపరి బోధించినను భిక్షుణీ గృహములకు, అనవసరముగా వెడలినను శిక్షార్హుడగును.

బుద్ధభగవానుడు సూచన్యసించు స్త్రీపురుషులు సంచరించుటకు కట్టి కఠిననియమముల నిర్ణయించక పోయిన బౌద్ధసంఘములు దురాచారముల పాలయి, బౌద్ధధర్మప్రచారమింత విస్తరించక పోయెడిదే. ఆధునిక సంస్థాపకులు ఈనియమముల పాటించి సంఘముల యౌన్నత్యమునకు గడంగెదరా ?



చిలుకా!

శ్రీమతి పి. రుక్మిణీబాయమ్మ

(2 వ సంపుటము 12 వ సంచిక తరువాయి)

నెలవు వీడను చిలుకబాయుచు
నేటి కబ్బసు క్రింద గిన్కను
జూచితే! దక జీవనాశా
శాంతిలే దోకో!

శాంతి యేగతి గల్గు? ఓరిమి
సంఘటిలు టేలాగొ? యెల్లెడ
నరసి వచ్చితి నంటివన్నా
ఆశ లేదోకో?

పరి సడుగవే? ఒక్కటా, యిక
నెందుబోవుదు? నేమినేయుదు?
కన్నులారగ ముద్దుచిల్కను
గాంచు భాగ్యముకై!

చివురులా దని నీవు గానము
చేయువేళను కోకిలంబా,
నీదుపజ్జను చిల్కరాయడు
నిల్చి యున్నంతన్.

శోభ కల్గును సకు జనములు
చూతు రా[illegible] నేస్త్యా[illegible] నను
తంపుతో నాచిల్క[illegible] యాని
దాచుకొంటి వ కో!

[illegible]
వీడవి బకా! రసవు [illegible]
[illegible] కన్నులు(!!) [illegible] చిలుకా!
నా[illegible] [illegible]పై!

కోకి[illegible] పాపి [illegible]
[illegible] మొ[illegible] [illegible]
[illegible] మనోహర [illegible]
ల[illegible] [illegible]

చిత్రకథలను నీవు చెప్ప[illegible]
చెల్లియును నే నాలకింతుము
చెప్పవా! నాముద్దుల చిలు
క [illegible] యన్నట్.

ప్రేమధారలు గురియునా చిలు
కొలుపుకన్నుల నుండి నాపై
వాంఛజూపుల బజ్జి నే
పరవశత గాంతుట.


నీసుమ్మాదువైకంఠముఖమును
ఆమధురిమ[illegible] కథల వినుచు
[illegible] ప్రేమాశ్రుపుల
కనుం[illegible] ల్పెదను.

[illegible] పూడియు
[illegible] కగలిపి[illegible]పుచు
[illegible]ఘుడియా [illegible] నము
[illegible].

[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఇంటివారిని కాటు [illegible]పు
బావలులకుం చెవిబెట్టపు
అక్కమాటకు మారుచెప్పవు
పక్క[illegible].

[illegible]
[illegible] నుచు [illegible] దాచి [illegible]గను
[illegible]
[illegible]!



తేజోలేఖనము

ఓంబయూరు కృష్ణమాచార్యులు

(౧-వ సంపుటము ౪ సంచిక తరువాయి)

ఇంతవరకు చెప్పినరీతిగా, పనిశిళ్ళ తోర్కటలో నరిపించినట్టి ప్రత్యేకపు ... ముద్రణ ముబయున్న ... కాగితములు ... తెలకుండ కాగితపు 3, 4, 5, లలకొల్వ యుండు అంగుళ హెచ్చుకొలమ ల్వ యుండి నట్టి ... గా ... యం లేకపు ఇవి, 21½ అం X 17 అం లగల కాగితములుగను, వేరువేరు కొలతలలో, ... బడిన ... కాగితములు ... ట్టె ములందును, ... కాగితపు ... లయందును ... బడును ... దిని ... యుండే యీ ... కాగితములు పనికివచ్చును ... మిక్కిలి ... ట్టముగా నుండినప్పు, ప్రకాశము ... ఎండలో ప్రింటింగ్ ఫ్రేమునుంచి అచ్చు ... త్వరితముగా హెచ్చు చిత్రపు నకలు అచ్చువేయవల నప్పినప్పుడును, నెగెటివులు మిక్కిలి ... గా నున్న పుడును, ప్రింటింగ్ ఫ్రేముయొక్క ముందు సన్నని తెలుపు టిష్యూ కాగితము (tissue paper) నతి కించి సరాసరి ఎండలో పెట్టవచ్చును నీడలోకంటె, ఎండలో చిత్రపు నకలులు నెగెటివునుండి చాల త్వరిత ముగా నచ్చుపడగలవు కాని, నీడయందు అచ్చు వేయ బడినట్టి వాటిలో, చిత్రము హెచ్చు నిర్మలముగా నుండును. వెలుతురు భేదాలనుబట్టి, తయారైన చిత్రపు నకలులయొక్క రంగుగాడ కొంతవరకు మార్పు గలు చుండును.

గాజుపలకలనుండి లేయు ప్రతి నకలుల నన్ని టి అచ్చువేసుకొని యుంచవలెను, వనుతరు కాలమునుండి, కాగితపు సంచులందు గాని, అట్టపెట్టెలందు గాని భద్రము యావలయును ... కింపు కాంతిని లుగకేయుచుండును, వనుతురులో నుంచినను నల్లబడిపోయి చెడిపోవుటకు జేయుచుండును, ఈక్రిందివిధ ముగా బంగారు వెండి ద్రావకములందు కడిగి నక్కన యుంచవలెను ఈపని (Toning) అనెదరు ... లయు బంగారము లవణ ... మునకు, 7½ నుండి 15 గ్రేనులు పట్టు గాజు పాత్రములందు విక్రయింపబడును ... భముగా కడిగి నట్టి 16 అవున్సులు పట్టు తెల్లని సీసాయందు, 15 అవు న్సుల ప్రవాజలము లేక ఆవిరినీరు (Distilled water) గాని, వాననీరుగాని పోసి, అందు 15 గ్రేనుల బంగా రులవణ ముగల గాజుపాత్రను పడవేసి మూతి బిగించి, బాగుగా ... లోని గొట్టము బ్రద్దలై, నీటియందు బంగారు లవణము కరగును, బంగారు ద్రావకము ... కాగలదు దీనికి, వేరొక లవణసంబంధమగు ద్రావకమును జేర్చినగాని, చిత్రములయొక్క ఎరుపు రంగును ఊదాగా మార్చు శక్తి కలుగనేరదు, ఈ రెం డవ ద్రావకమును చేయుటకు వలయు లవణమునకు ఆమ్మోనియమ్ సల్ఫో సైనైడ్ (Ammonium sul pho synide) అని పేరు. ఇది విషపదార్థముగుటచే, నోటికిని కండ్లకును తగులనీయరాదు. 10 అవున్సుల

మంచినీటియందు దీనిని 100 గ్రెయినులు కరగించినచో నిల్వయుండునట్టి ద్రావకము తయారుకాగలదు.

టోనింగ్ చేయుట. (Toning)

పై రెండు ద్రావకములను తయారుచేసి యుంచుకొనిన పిమ్మట, టోనింగ్ చేయుటకు మొదలిడ వచ్చును. ఈ ద్రావకములు రెండును ఎంతకాలమైనను చెడిపోకుండ నుండగలవు.

మొదటిసారి కడుగుట—10 అం. × 8 అం. కంటె చిన్నదికానట్టి తొట్టెయందు పరిశుభ్రమగు మంచినీరు పోసి, అందు వరుసగా అచ్చువేసి యుంచుకొనినట్టి చిత్రపు నకలు కాగితములనన్నిటిని వేయుచు రావలయును. కాగితము లన్నియు పూర్తిగా మునుగునంత నీరు తొట్టెయందుండవలయును. కాగితముల నొకదాని కొకటి అంటుకొనకుండునట్లుగ మెల్లగా విడదీసి, పైవి క్రిందికిని,క్రిందివి పైకినివచ్చునటులకదుపుచు,తొట్టెలోని నీరు పాలవలె తెల్లగా మారుటతోడనే,పారబోసి, తిరిగి మంచినీరు పోయుచు రావలెను. ఈవిధముగా నీటికి తెలుపురంగు వచ్చుట మానువరకు, 3,4 పర్యాయములు కడుగుచు రావలెను. నీటియందుగాని ద్రావకములందుగాని, యుండినంత కాలము, చిత్రపు కాగితము లొకదాని కొకటి యంటుకొనకుండునట్లుగ చూడవలయును. పిమ్మట, వేరొక తొట్టెయందు క్రిందిఉప్పుద్రావకముపోసి, మొదటి తొట్టెయందలి చిత్రపు కాగితముల నన్నిటిని, అందు వరుసగా పడవైచి, సుమారు 10 నిమిషముల వరకు ఉంచి, పైవిధముగానే 4,5 పర్యాయములు మంచినీటితో కడుగవలయును. పిమ్మట వాటిని బంగారుద్రావకమునందు టోన్ చేయవలయును

ఉప్పుద్రావకము

ఉప్పు	1 అవున్సు
పటిక పొడి	$1\frac{1}{2}$ అవున్సులు
మంచినీరు	20 అవున్సులు

ఈ ఉప్పుద్రావకమునందు చిత్రపుకాగితములను నానబెట్టి కడుగుటవలన, వాటిపై పందుపూత గట్టిపడి, టోన్ చేయునపుడు కరగిపోకుండ నుండగలదు. వేసవికాలమునందు పైద్రావకములో మామూలు పటిక పొడి $1\frac{1}{2}$ అవున్సులకు మారుగా, 20 గ్రైనుల క్రోమ్ పటికపొడి (Chrome alum) ను పయోగించుట మంచిది.

టోనింగ్ చేయుటకు అరగంట ముందుగా నొక గ్లాసునందు 8 అవున్సులు మంచినీరుపోసి, అందు లోగడచేసి నిల్వయుంచుకొనినట్టి బంగారు ద్రావకము 2 అవున్సులు పోయవలయును. వేరొక గ్లాసునందు తిరిగి 8 అవున్సుల మంచి నీరు పోసి, అందు 2 అవున్సులు అమ్మోనియమ్ సల్ఫో సైనైడ్ నిలవ ద్రావకము జేర్చి, మొదటి గ్లాసునందలి బంగారు ద్రావకము కలిపిన నీటి నందు పోయవలయును. ఈ రెండవ గ్లాసు సుమారు 20 అవున్సులు పట్టగలిగినదై యుండవలయును. పిమ్మట యీగ్లాసులోని ద్రావకము నంతను పరిశుభ్రముగా కడిగినట్టి తొట్టెయందు పోసి అందు ఉప్పుద్రావకములో నానబెట్టి కడిగిన చిత్రపు కాగితములను వరుసగా పడవైచి వాటికిగల ముసురు ఎరుపు రంగు మారుట కెంపగు ఊదారంగుగా మారువరకు 10 నిమిషము లుంచి, తొట్టెలోని టోనింగ్ ద్రావకమును పారబోసి, 10,12 నిమిషములవరకు 4,5 పర్యాయములు మంచినీటితో బాగుగా కడిగి యీక్రింది హైపోద్రావకమునందు 10 నిమిషము లుంచి ఫిక్సుచేయవలయును. టోనింగ్ ద్రావకమునందుండునంతకాలము చిత్రపు కాగితము లొకదాని కొకటంటుకొనకుండ విడదీయుచు కదుపుచుండవలెను లేనిచో, చిత్రపు ప్రతులన్నియు నొకే రంగుగా నుండక మచ్చలు పడగలవు. 20 అవున్సుల టోనింగ్ ద్రావకమునందు సుమారు 10,12 క్యాబినెట్, లేక $5\frac{1}{2}$ అం. × $6\frac{1}{2}$ అం. కొలతగల చిత్రపు కాగితములను టోన్ చేయవచ్చును.

ఫిక్సింగ్ ద్రావకము

హైపో	3 అవున్సులు
మంచినీరు	20 అవున్సులు

ఫిక్సింగ్ పూర్తియైన పిమ్మట, చిత్రపు కాగితముల నన్నిటిని, ధారగాపడు నీటియందు అరగంటకు తక్కువకాకుండ బాగుగా కడిగి, తెల్లనిబట్ట మడతలపై

గాని, అద్దపుకాగితములపైగాని వేసి, గాలిలో ఆరబెట్టవలయును. దండెమువలె కట్టిన సన్ననిత్రాటిపై కూడ వ్రేలాడగట్టి ఆరబెట్టవచ్చును. తడిలేకుండ పూర్తిగా ఆరినపిమ్మట, వీటి నాలుగువైపులను సమమాత్రముగా పదునగు పేనాకత్తితో వంకరలేకుండ కోసి, ఫోటో అట్టలపై నతికించవలెను. లేక, ఫోటో చిత్రముల నుంచుటకై ప్రత్యేకముగా తయారుచేయబడు పుస్తకము (Albums) లందలి అట్టలలో దోపవచ్చును. నునుపుమందు పూతగల గ్లాసీ పి. ఓ. పి. కాగితములపై నచ్చువేయబడినట్టి చిత్రములకు, తళతళ లాడునట్టుల మెరుగిడవచ్చును. లేక వాటికిగల సహజమగు నునుపుతో తృప్తిపొందవచ్చును.

మెరుగుపెట్టవలెనన్నచో, ఆరబెట్టిన చిత్రపుకాగితములను తిరిగి. 2. కి నిమిషములు నీటిలో నానబెట్టి సీమసున్నపు పొడితో పరిశుభ్రముగా తోమి దాగులులేకుండ మెరుగుపెట్టినట్టి అద్దములపై వాటినుంచి, గాలిబుడగ లుండకుండ పూర్తిగా అద్దమున కంటుకొనునట్టుల, రబ్బరు రోలరుతో రుద్ది పిమ్మట వాటిని నీడలో ఆరబెట్టవలయును, కాగితములయందలి తడి పూర్తిగా ఆరిపోయినపిమ్మట, గోరుతో ఆకాగితపు కొనలను నెమ్మదిగా పైకెత్తి, వ్రేళ్లతో పట్టుకొని లాగివేయవలయును. అద్దములను పరిశుభ్రముగా కడిగి సీమసున్నముతో బాగుగా మెరుగుపెట్టనిచో, చిత్రపుకాగితములు వాటికి గట్టిగా అంటుకొని ఊడి రానేరవు.

సెల్ఫ్‌టోనింగ్ కాగితములు

(Self Toning Papers)

ఇవికూడ పగటివెలుతురునం దచ్చువేయుటకు వీలగునట్టి తరగతికి జెందినవే. వీటికి, పి. ఓ. పి. వలె టోనింగ్ చేయ నవసరములేదు. పి. ఓ. పి. కంటె కొంచెము హెచ్చుముదురుగా ప్రకాశమానమగు వెలుతురునందు చిత్రపునకలుల నచ్చువేసి, 20 అవున్సులనీటియందు 6 అవున్సులు హైపో కరగించిన ద్రావకమునందు సరాసరి, (ప్రథమమున నీటితో కడగకుండ) 10 నిమిషములకాలము ఫిక్సుచేసి, పిమ్మట పి. ఓ. పి. వలెనే, అరగంటకు తక్కువకాకుండ, ధారవలెపడు మంచినీటితో బాగుగా ప్రతికాగితమును కడిగి ఆరబెట్టిన చాలును. ఈ సెల్ఫ్‌టోనింగ్ కాగితములందును, నునుపుమందు పూతవియు, నునుపులేనట్టి మందుపూతవియు కలవు. నునుపువాటికి, పి. ఓ. పి. వలెనే మెరుగిడవచ్చును. ఇల్‌ఫర్డు కంపెనీవారిచే తయారు చేయబడినట్టి "ఇన్‌టోనా" "Intona" కాగితములు మనదేశమునందు మిగుల తృప్తికరముగా పనిచేయును. వీటిపై చిత్రపునకలుల నచ్చువేయుట మిక్కిలి తేలికయగుటచే, నూతనముగా తేజోలేఖనము నభ్యసించువారి కివి మిగుల ననుకూలముగా నుండగలవు.

దీపపు వెలుతురునం దచ్చువేయబడు కాగితములు

(Artificial light printing papers)

వీటిలో, బ్రోమైడ్, గ్యాస్‌లైట్, కార్‌బన్ మొదలగు పెక్కురకములు గలవు. కాని, మనదేశమునందు మొదటి రెండురకములు మాత్రమే హెచ్చుగా నుపయోగింపబడుచున్నవి. ఈ కాగితములపై నుండు మందు పూతకు వెలుతురు తగిలినచో, నెగటివులనుండి చిత్రపురూపముల నాకర్షించుశక్తి నశించును. గనుక వీటిని ఆకర్షణ అద్దములవలె వెలుతురు తగలకుండ కాపాడవలయును. చీకటి గదియందు ఎర్రదీపపు వెలుతురులో తప్ప, యీరకపు కాగితములను వాటిసంచుల నుండి బైటికి తీయరాదు.

బ్రోమైడ్ కాగితములు

(Bromide papers)

బ్రోమైడ్ కాగితములందు తిరిగి పెక్కురకములు గలవు. వాటిలో, మెరుగుపెట్టబడిన మందు పూతగల రకములు (Glossy surface papers) దృశ్యములు మొదలగు వాటికి జెందిన నెగటివులనుండియు; సామాన్యపు నునుపుమందుపూతగల రకములు(Smooth surface papers)మనుష్యరూపములకు జెందిన నెగటివులనుండియు, చిత్రపునకలుల నచ్చువేయుటకు పనికి వచ్చును. నునుపులేనట్టి ముతుకరకములు చిన్న నెగటివులనుండి పెద్దవియగు చిత్రములను (Enlargements)

దీయుటకుమాత్ర ముపయోగింపబడును. అన్నిరకముల బ్రోమైడ్ కాగితములకును, అచ్చువేయుట, డెవలప్‌మెంటుచేయుట, మొదలగు పనులన్నియు సమానమే. వీటిపై చిత్రపునకలుల నచ్చువేయదలచుకొనువారు యీ క్రిందివిషయములను ముఖ్యముగా తెలిసికొనవలసి యుండును.

చీకటి గది

అచ్చువేయుటకై వాటి సంచులనుండి కాగితములను బైటికి దీయుట, ప్రింటింగ్ ఫ్రేములలోని నెగటివులపై నుంచుట, డెవలప్‌మెంటుచేయుట మొదలగు పనులన్నియు చీకటిగదియందు ఎరుపు లేక పసుపు రంగు దీపపు వెలుతురులో చేయవలసి యుండును. హైపోద్రావకమునందు ఫిక్సుగావింపబడిన పిమ్మట గాని తెల్లని వెలుతురులోనికి తేరాదు.

సంచులనుండి కాగితములను బైటికిదీయుట

కాగితములయొక్క మందుపూత గల వైపున, మురికిగా నున్నట్టిగాని, తడిగా నున్నట్టిగాని వ్రేళ్లు తగులరాదు. వ్రేళ్లతో కొనలనుమాత్రము పట్టుకొని బైటికిదీసి, మందుపూతగలవైపు క్రిందికుండులాగున ప్రింటింగ్ ఫ్రేములోని నెగటివుపైనుంచవలెను.

అనుకూలమగు నెగటివులు

పి. ఓ. పి. కాగితములపై తృప్తికరమగు చిత్రముల నిచ్చునట్టి నెగటివులే బ్రోమైడ్ కాగితములపై నచ్చువేయుటకు పనికివచ్చును. వెలుతురు నీడలయొక్క తేడాలు హెచ్చుగా నున్నట్టియు, వెలుతురు చొర నంత దట్టముగా నున్నట్టియు (Contrast & dense negatives) నెగటివు లంతగా నుపయోగపడనేరవు.

దీపపు వెలుతురునం దచ్చువేయుట

విద్యుత్ దీపమైనచో నీపనికి మిక్కిలి అనుకూలముగా నుండును. పొగరానట్టి కిరోసినాయిలు దీపములుకూడ పనికివచ్చును. కాని, ఎన్ని చిత్రపు నకలుల నచ్చువేయవలయునో అన్నిపర్యాయములును, దీపమును వెలిగించి ఆర్పివేయుచుండవలసివచ్చుచుండును. చిత్రపు నకలు లన్నియు నొకేవిధముగా తేడాలు లేకుండ తృప్తికరముగా నచ్చుపడవలె నన్నచో, దీపముయొక్క వత్తిని పొగరాకుండునంతవరకు హెచ్చుచేసి, ఆస్థానము నుండి దానిని కదపకుండ నుంచవలెను. మఱియు, దీపమునుండి ప్రింటింగ్ ఫ్రేమునకు గల దూరముకూడ ఎల్లప్పుడు సమానముగా నుండవలెను. దీపపుమంటయొక్క ఎత్తు, ప్రింటింగ్ ఫ్రేముయొక్క మధ్యమునకు సరిపోవునట్లుగ చూచుకొనవలయును.

ఏ నెగటివునుండైనను చిత్రపునకలుల నచ్చువేయుట మొదలిడుటకు ముందు, దానికి సరియగు కాల పరిమితిని (Correct exposure) కనుగొనవలయును. అందులకై యొక కాగితమును చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించి యుంచుకొని, ప్రింటింగ్ ఫ్రేములో నెగటివు నుంచి (మందుపూతగలవైపు పైకుండునట్లుగ) దానిపై నొకముక్కను మందుపూత క్రిందికుండునట్లు ఉంచి, ఫ్రేముయొక్క తలుపును మూసివేయవలయును.

పిమ్మట దీపమును వెలిగించి, దాని కెదురుగా ప్రింటింగ్ ఫ్రేమును కొన్ని సెకండ్ల కాలముంచి, పిదప దీపము నార్పివేయవలయును. (విద్యుద్దీపమైనమాత్రము వెలుగుచుండవచ్చును.) ఇదేవిధముగా మరి 2, 3 ముక్కలకు మొదటిదానికంటె హెచ్చుసెకండ్లుగా దీపపువెలుతురు నగుపరచి, ఆ ముక్కలన్నిటిని డెవలప్ చేసి, వాటిలో సరిగా నచ్చుపడినట్టి ముక్క ఎన్ని సెకండ్లకాలము దీపపువెలుతు రగుపర్చబడినదో, అన్ని సెకండ్ల చొప్పున నిందుకాగితములపై వలయునన్ని చిత్రపునకలుల నచ్చువేసుకొనవలయును. దీపపువెలుతురున కెదురుగా అచ్చువేయుటకు కొన్ని సెకండ్లకాలము పెట్టుట తప్ప, బ్రోమైడ్ కాగితములుగల ప్రింటింగ్ ఫ్రేములకు తెల్లదీపపు వెలుతురు తగులనీయరాదు.

సామాన్యముగా మంచి నెగటివునుండి ఇల్‌ఫర్డ బ్రోమైడ్ కాగితములపై 16 క్రొవ్వువత్తుల కాంతిగల విద్యుత్ దీపమునకు 48 అంగుళముల దూరములో ప్రింటింగ్ ఫ్రేమునుంచి అచ్చువేయుటకు 8 మొదలు 10 సెకండ్లవరకు పట్టును. రెండువత్తుల చమురు దీపమున (Duplex Lamp) కిదేదూరములో 30 సెకండ్లవరకు పట్టును. ఈకాలపరిమితి దీపమునకును ప్రింటింగ్ ఫ్రేమునకునుగల దూరమునుబట్టి మారుచుండును. కాని

చాలమందిచే 48 అంగుళములే సరియగు దూరముగా సెంచబడుచున్నది. కొంచె మించుమించుగా సరిపడునట్టి యీకాలపరిమితి సాధారముగా గైకొని, పైనజెప్పిన టులు చిన్నముక్కలలో సరియగుకాలమును దెలిసికొన వచ్చును.

డెవలప్ మెంటు చేయుట

అచ్చువేయబడినట్టి బ్రొమైడ్ కాగితములను డెవలప్‌మెంటు చేసిననేతప్ప, పి. ఓ. పి వలె వాటిపై చిత్రపు రూపము పడదు. ఆకర్షణ అద్దములను డెవలప్ మెంటుచేయుటకు వాడుకచేయబడు ఎజాల్, రోడినల్ మొదలగు పేటెంటు డెవలపర్ ద్రావకములు వీటికి కూడ పనికివచ్చును. 1 అవున్సు నీటికి 15 చుక్కలు వంతున కలిపినట్టి ఎజాల్ ద్రావకముతో బ్రొమైడ్ కాగితములను డెవలప్ చేయవచ్చును.

ఈ క్రిందివిధముగా తయారుచేసుకొనినట్టి డెవలపర్ ద్రావకములుకూడ చక్కగా పనిచేయును.

1. ఎమిడాల్ డెవలపర్

ఎమిడాల్ (Amidal) 25 గ్రెయినులు.
సోడియం సల్ఫైట్ చూర్ణము.
(Sodium Sulphite Powder) 120 ,,
పొటాసియం బ్రొమైడ్
(Potassium Bromide) ,,
మంచినీరు 10 అవున్సులు.

నీటియందు ప్రథమమున సోడియం సల్ఫైట్ కరగించి పిమ్మట, ఎమిడాల్ చేర్చవలెను. ఈద్రావకము నెప్పటికప్పుడు చేసికొనుట మంచిది. 2,3 రోజులకంటె హెచ్చుకాలము నిల్వయుండదు.

2, మెటోల్ డెవలపర్

మెటోల్ (Metol) 7 గ్రెయినులు.
హైడ్రోక్వినన్ (Hydroquinone) 35 ,,
సోడియం సల్ఫైట్ (పలుకులు) ½ అవున్సు.
సోడియం కార్బొనేట్ (Sodium Corbonate)
(పలుకులు) (Crystals) ¾ అవున్సు.
పొటాసియం బ్రొమైడ్ 10 గ్రెయినులు.
మంచినీరు 20 అవున్సులు.

నీటిని కొంచెము గోరువెచ్చగా నుండునటుల కాచి, అందు వరుసవెంబడి పైపదార్థములను కలిపి, బుడ్డియందుపోసి కార్కు బిగించియుంచినచో 4, 5 వారములవరకు నిల్వయుండును.

చీకటిగదియందు ఎర్రదీపమునకు సమీపముగా మూడు తొట్టెలనుంచి, వాటిలో మొదటి దానియందు మంచినీరు, రెండవ దానియందు సరిపడునంత పైవాటిలో నేదేని డెవలపర్ ద్రావకము; మూడవ దానియందు 10 అవున్సుల నీటిలో 1½ అవున్సులు హైపోకరగించిన ఫిక్సింగ్ ద్రావకము పోసి పిమ్మట, అచ్చువేసి యుంచుకొనినట్టి బ్రొమైడ్ కాగితములలో నొకదానిని, మొదటి తొట్టెలో బాగుగా తడిసియునటులు ముంచి, రెండవ తొట్టెలోని డెవలపర్ ద్రావకములో పడవేయవలయును. అంత, అరనిమిషములో ఆకాగితముపై, చిత్రరూప మగు ప డు ట కు ప్రా రం భిం చి క్రమముగా రెండునిమిషములలో చిత్రమంతయు స్పష్టముగా తెలియగలదు. ఆవెంటనే కాగితమును పైకిదీసి, మొదటి తొట్టెలోని నీటియందు త్వరితముగా రెండు మూడుసార్లు ముంచిలేవనెత్తి, మూడవ తొట్టెయందలి హైపోద్రావకములో పడవేయవలయును. ఇదేవిధముగా, మిగిలియున్నట్టి అచ్చువేయబడిన కాగితము లన్నిటిని, వరుసగా డెవలప్‌చేసి, హైపోద్రావక[illegible] పడవేయుచు రావలెను. 5,6 కాగితములు డె[illegible]యబడిన పిమ్మట పాతడెవలపర్ ద్రావకమును పారబోసి క్రొత్తది వాడుచుండవలయును. అన్ని కాగితములును మూడవ తొట్టెలోని హైపోద్రావకమునందు ఫిక్సుచేయబడిన పిమ్మట, వాటిని సుమారు ½ గంట కాలమ్ము లుం పడు నీటియందు బాగుగా కడిగి, పి[illegible] ములవలెనే ఆర బెట్టి, పిమ్మట [illegible] జన్మించిన యాత నలయును.

శ్యామల సోదెమ్మకూడ వేసవికాల లే. మంగిశేశ్వరుని తలిదండ్రుల చేయుటకు లుతి శ్యామలమ్మ చయనులుగారు; కాని యా[illegible]గారు యాగముచేసిన కారణమున పేరుచయ[illegible]లుగా రైరి. ఆయనభార్య శ్యామలసోదెమ్మ అయెను.

మంచిది. దీనిలో ఫిక్సుచేయుటవలన కాగితములయొక్క మందు పూత గట్టిపడి వేడికి కరగిపోనేరదు.

పొటాసియం మెటాబైసల్ఫైట్
(Potassium Metabisulphite) 1 అవున్సు
క్రోమ్‌పటిక (Chrome Alum) 20 గ్రెయినులు
హైపో 3 అవున్సులు
మంచినీరు 20 ,,

ఈ ఫిక్సింగ్ ద్రావక మెంతకాలమైనను చెడిపోకుండ నిల్వయుండును. [సశేషము]



చింతిలకు

పెద్దిభట్ల పూర్ణశర్మ గారు

[సాహితీ సమితి]

సకల ధాన్యంబుల నొసంగుచు
సౌఖ్య మొసఁగెడి భూము లన్నియు
అప్ప క్రిందను బోయెనే యని
యాత్మ చింతిలకు.


మేరువును నిర్మింపఁ దలఁచితి
•యు. మేరలేని సుఖంబుఁ జెందితి
ఆశ లడుగంటెనే యంచును
నాత్మఁ గుందకుము.


1. క్రీడవలె నీతోడ నెప్పుడుఁ
కాలముఁ బుచ్చుచుండెడి
విద్యుత్ దీప్త
స్నేహితులు విడనాడి రంచును
చింత నొందకుము.

శీతకరములఁ జూచి యెపుడో
చేరి మృత్యువు నీకు నీయను
రాగవతికిని బాపు బంధము
వగవకుము మదిని.

చింత సేయుము చింత నొందుము
చింతిలుము చేతనగు నంతకు
పాపకర్ముఁడ పాపచిత్తుఁడ
పాపి నే ననుచు.

లముగా నుండును. పాగ
ములుకూడ పనికివచ్చును. కాని,
నచ్చుచేయవలయునో అన్ని పర్యాయము
వెలిగించి ఆర్పివేయుచుండవలసివచ్చుచుండును
నకలు లన్నియు నొక్కవిధముగా తేడాలు లేకుండ త్ర





శ్రీ సర్వమంగళేశ్వరశాస్త్రి

పదునెనిమిదవ శతాబ్దపు సంస్కృతకవి

నడిమింటి పతంజలిశాస్త్రి గారు

శ్రీ సర్వమంగళేశ్వరశాస్త్రిగారి నామము పండితుల కెల్ల విశదమే. ఈయన పదునెనిమిదవ శతాబ్దపు సుప్రసిద్ధాంధ్రుడు; సంస్కృతమున మహాకవి; అభినవకాళిదాస బిరుదాంకితుడు. పండితవర్గమున కీయన యెవ్వరో చెప్పబోవుట కేవల మనవసరము. తదితరు లెవ్వరైన ఆయనను తెలియనివా రుండినయెడల, మంగళేశ్వరశాస్త్రిగారు రచించిన 'సమాసకుసుమావళి' యను చిన్న వ్యాకరణగ్రంథమందలి యీక్రింది శ్లోకముచే తెలియ గలరు.

"శ్రీమధ్యమందిరకులాంబుధి పూర్ణచంద్ర
శ్రీసర్వమంగళ మనీషి కృతా సలీలమ్;
ఏషా సమాసకుసుమావళి రాబ్జతారం
జీయాత్కృపానిధి సదాశివ సంప్రసాదాత్."

ఇందు చెప్పబడినటుల ఈయన నామము సర్వమంగళేశ్వరశాస్త్రి. ఇంటిపేరు నడిమింటివారు ఈ 'నడిమింటి' అన్నశబ్దము తెలుగుశబ్దము గనుక సంస్కృతమున వ్రాయునపుడాతడు 'మధ్యమందిర' మని వ్రాసెడివాడు.

ఈమహాపురుషుని పాండితీమహిమ లోకవిఖ్యాతము; ఈయన ఉపాసనశక్తి పరమాద్భుతము; ఈతని హాస్యరసమును, ఛలోక్తియును సంస్తవనీయములు.

సర్వమంగళేశ్వరశాస్త్రిగారు, 1759 వ సంవత్సరమున జన్మించిరి. ఈయన మీదనుడివినటులు నడిమింటి వంశస్థుడు. ఈనడిమింటివారి వంశమునకు మూలస్థానము గోదావరిజిల్లాలోని 'ముంగండ అగ్రహారము'. గోదావరి జిల్లానుండి సర్వమంగళేశ్వరశాస్త్రిగారి తండ్రిగారు విశాఖపట్టణంజిల్లాలోనికి వలసపోయి చివరకు పార్వతీపురం, తాలూకాలో నాగావళీ నదీతీరమునందున్న నాగూరగ్రహారమున విడిసిరి. నాగూరగ్రహారమునీయన తండ్రి తన పాండితీమహిమవలన సంపాదించుకొనెను. మంగళేశ్వరుడు చాలవరకు తనజీవితమంతయు నాగూరగ్రహారమందే గడపెను. ఇప్పటికిని, ఈ యగ్రహారమందు, మంగళేశ్వరశాస్త్రిగారి వంశజులును మనిమనుమలును, ఆయనసంపాదించిన భూవసతుల ననుభవించుచు జీవించియున్నారు.

ఇట్టి మహానుభావుని తలిదండ్రులగురించికొంత కొంత చెప్పవలసియున్నది. ఈయన తండ్రి పేరు 'చయనులు' గారు. పేరునయనులుగారుకూడ మహావిద్వాంసులు. ఆయననుగురించి సర్వమంగళేశ్వరశాస్త్రిగారు చెప్పిన దీక్రిందిశ్లోకము.

శ్లో. 'విదితసకలవేదశాస్త్రవాగక్షపాదః,
సకలకవికృతానః పేరుయజ్వాభిధానః.
....

(తక్కిన శ్లోకభాగము తెలియుటలేదు.)

మంగళేశ్వరుని తండ్రి వేదపండితుడు, తర్కశాస్త్రమందారి తేరినవాడు; అధికనిష్ఠాపరుడు. మరియు నీతడు యజ్ఞముకూడ చేసెను. ఈపేరునయనులుగారి కిద్దరుభార్యలుండిరి. అందున మొదటిభార్య పేరు రుక్మిణి; రెండవయామె శ్యామలసోదెమ్మ. ఈరెండవభార్యకు జన్మించిన యాతడే సర్వమంగళేశ్వరశాస్త్రి. శ్యామల సోదెమ్మకూడ కొంతవరకు విద్యావంతురాలే. మంగళేశ్వరుని తలిదండ్రుల నామములు తొలుత శ్యామలమ్మ చయనులుగారు; కాని చయనులుగారు యాగముచేసిన కారణమున పేరుచయనులుగా నైరి. ఆయనభార్య శ్యామలసోదెమ్మ ఆయెను.

ఇట్టి తలిదండ్రులకు సర్వమంగళేశ్వర శాస్త్రి గారు, 1759 వ సం.మున గోదావరిజిల్లాలో గన్నవరమందు జన్మించిరి. తండ్రిగారీయనకు నాల్గవ వత్సరము నుండియు సంస్కృతబోధ చేయుచుండెడివాడు. మంగళేశ్వరునకు చిన్ననాటినుండియు కవితాభావ మున్నట్లు చెప్పుదురు. అతడు తన అయిదవవత్సరమున ఒకనాడుపయమున నల్పాచమనమునకై పోయి కందిరీగ పొడచినందున యేడ్చుచుండ తండ్రి లోననుండివచ్చి కారణమడుగ నీక్రిందివిధమున జవాబిచ్చెనట.

"ఉచ్చకని నేను పోగా
చెచ్చెరమని కందిరీగ చెంపను పొడిచెన్."

ఇది యెల్లరును కందపాదమని యెఱుంగకపోరు. కుమారుడిచ్చిన జవాబువిని తండ్రి బుర్ర తటాయించుకొని, ఆనాటినుండియు వానికి నెక్కుడు శ్రద్ధతో విద్యాబోధ చేయుచుండెడివాడు.

తండ్రి నేర్పవలసినవిద్య ముగిసినతరువాత మంగళేశ్వరుడు గన్నవరమున కారుమైళ్లదూరమందున్న 'రాగి' యనుగ్రామమున తన యిరువదియైదవ వత్సరము వరకు వేదవిద్యయు, సంస్కృత విద్యయు నభ్యసించెను.

మంగళేశ్వరశాస్త్రి తన యిరువదియారవ యేట ముఖ్యముగ వ్యాకరణ విద్యాభ్యాసార్థమై కాశీవాసుడాయెను. కాశీయందీయన శ్రీమాన్ భట్టోజీ దీక్షిత్ వారియొద్ద చదువుకొన్నట్లు చాలమంది చెప్పుదురు. మొత్తముపై కాశీలో నితడున్న దారేండ్లు. అప్పట నీతడు సిద్ధాంతకౌముదిగ్రంథము, ద్వాదశ సహస్రశ్లోకములు దినత్రయమున కంఠస్థముచేసి, విశ్వేశ్వరుని గుడికి పోయి అందున నందీశ్వరుని సన్నిధిపై నాగ్రంథ ముంచి తాను ముకుళితనేత్రుడై పంద్రెండువేలశ్లోకములను అప్పజెప్పెనట. ఈ మహాపురుషుం డేకసంథాగ్రాహి. ఈతడు పతంజలిభాష్యసహాయ్యమున పాణిని సూత్రముల నభ్యసించెను. మరియు తనకు పతంజలియందుండు భక్తిచేతను, ప్రేమచేతను, ఈయన తనకుమారునకు పతంజలి యని నామమిడెను. పాణినియొక్క సూత్రార్థముల గ్రహించుటకు తాను చాల చిక్కులు పడెనుగనుక ఈతనికి వ్యాకరణము నేర్చికొన సిద్ధపడువారి కష్టములు, బాగుగ తెలిసియుండెను. అందువలన నీతడు విద్యార్థుల ఉపయోగార్థమై 'సమాసకుసుమావళి' యను చిన్న వ్యాకరణపుస్తకమును రచించెను. ఇది వ్రాయుటయందు తనయుద్దేశము నీతడు సమాసకుసుమావళియం దీక్రింది శ్లోకమున దెల్పియున్నాడు.

"శ్రీమత్పాణిని సూత్రాణి సమాలోచ్య యథామతి;
బాలవ్యుత్పత్తయే కుర్మ స్సమాసకుసుమావలిమ్."

ఇక్కాలమున సంస్కృతమభ్యసించుప్రతివారలు, సమాసకుసుమావళి చదివితీరెదరు. మరియు నన్ని సంస్కృత పాఠశాలలయందును, కుర్రవాండ్రకు తొలుదొల్త శబ్దములతోపాటిదియే బోధించుచున్నారు.

మరియు కాశీలోనున్నప్పుడే ఈ మహాపురుషుడు 'సర్వమంగళీయము' అను వ్యాకరణ సంబంధమయిన పూర్వపక్షసిద్ధాంతముగు వాద గ్రంథమును చెప్పెను. ఆగ్రంథ మిప్పుడెచ్చటను కానరాలేదు; ఎవరివద్ద నున్నదో తెలియదు.

కాశీయం దారేండ్లున్న తర్వాత మంగళేశ్వరశాస్త్రిగారు మరల స్వదేశమునకు వెళ్లివచ్చిరి. ఈయన, ఇంతవరకు నేర్చినవిద్య కావ్యనాటకాలంకారములు, మహాభాష్యము, తర్కశాస్త్రము, వ్యాకరణశాస్త్రము, వేదాంతశాస్త్రము, ఋగ్వేదము, యజుర్వేదము.

ఇప్పటి కీయనకు ముప్పది వత్సరములు పైగా వయస్సు. ఇంతటితో నీతడు సర్వహిందూదేశ సంచారము మొదలిడెను. దేశసంచారమం దీతని కృత్యములు రెండురకములు. తొలుతది, పవిత్రస్థలములను క్షేత్రస్థలములను దర్శించుట; రెండవది పండితులనెదుర్కొని వారలనోడించి జయమందుట. ఈయనకు మతపవిత్రతయు, పాండిత్యమును రెండును మిక్కుటములు. ఇప్పటికే ఈయనవద్ద కొందరుశిష్యులు ప్రోవైరి. అందున చాలమందిశిష్యులు మంగళేశ్వరునివెంట దేశమంతయు తిరిగిరి. ఈతడు విద్యాస్థానములను, క్షేత్రస్థలములను సందర్శించుచు ఆసేతుహిమాచలము హిందూదేశ మంతయు సంచరించెను. ఈయన సందర్శించిన స్థలములన్నియు నిచ్చట, పేర్కొనుట కష్టము. ముఖ్యస్థలములనేసూచింపవచ్చును.

ఈతడు కాశ్మీరదేశ మొకప్పుడు సంచరించెను. అచ్చట హిందూపండితులు జైనపండితులు కూడ ఇతనిని చాల గౌరవించిరి. అచ్చటనుండి యీతడు మిక్కిలి పురాతనమునుండియు విద్యాస్థానమై వన్నెకెక్కిన తక్షశిలానగరమును దర్శించెను. అచ్చట కూడ పండితులు మంగళేశ్వరుని చాలగ మెచ్చుకొనిరి. క్రమముగా నాతడు దివ్యక్షేత్రసందర్శన మాచరించుచు కాశీకాపురి చేరెను. కాశీ పురాణకాలమునుండియు వన్నెకెక్కిన విద్యాపీఠమని యెల్లరకును తెలియును.

అచ్చటి పండితులకును మంగళేశ్వరునకును పాండిత్య వివాదము చాలవరకుజరిగెను. చివర కచ్చటివిద్వాంసులంద రీతని కడుంగడు స్తుతించిరి. ముఖ్యముగ ఈయనయొక్క వేదవిద్యకును, వ్యాకరణవిద్యకు వార లాశ్చర్యమందిరి.

ఈయన పాండితీమహిమ మెచ్చుకొని, కాశీ విద్యాపీఠస్థు లీయన 'కభినవకాళిదాసను' బిరుద మిచ్చిరి.

ఉత్తరదేశ సంచారమయినతర్వాత, మంగళేశ్వరుడు క్రమముగ, హైదరాబాదురాజ్యమున శిష్యబృందముతో కూడ ప్రవేశించెను. ఆకాలమున నిజాంగారి యాస్థానమం దనేకులు సంస్కృతపండితు లుండిరి. నిజాముగారు తనపండితులకును, మంగళేశ్వరునకు జరిగిన వివాద మతిజాగరూకతతో నాలకించిరి అంతమందు తనపండితులోడుబజూచి, వారిచేతనుకూడ మంగళేశ్వరుడు గొప్ప విద్వాంసుడని తెలిసికొని నైజాముగారు మంగళేశ్వరునకు కనకాభిషేకము గావించెను. అభిషేకానంతరము నేలపడిన సువర్ణ మొహర్ల మంగళేశ్వరుని తీసికొనుమనిరట. కాని యాతం డవి నిరాకరించి ధర్మకార్యముల యందు వినియోగించమని చెప్పి వెళ్లిపోవచ్చెనట.

హైదరాబాదు సామ్రాజ్యమువదలి కొన్ని దినములు ప్రయాణముజేసి, చివరకు పవిత్రక్షేత్రమైన శ్రీ జగన్నాథము శిష్యబృందముతో గూడ చేరెను. జగన్నాథపర్యటనముతోడనే ఈయనకీర్తి స్థిరతనొంది విస్తరిల్లెను.

జగన్నాథమున జరిగిన సర్వ్య వచించుటకు ముందు, మంగళేశ్వరునియొక్క ఉపాసనశక్తి గురించి కొంత వ్రాయవలసియున్నది.

ఈయనకు బాల్యమందు స్వప్నమున, తనతండ్రి రూపమున దక్షిణామూర్తి కన్పడి, దక్షిణామూర్తి మంత్ర ముపదేశమైనట్లు చెప్పుదురు. ఎట్లయినను, ఈయన మాత్రము, ఖ్యాతినొందిన దక్షిణామూర్తి మంత్రోపాసకుడు. మరియు నీతడు శ్రీవిద్యోపాసకుడు కూడను. ఇతడు ప్రత్యేకముగ, కలకత్తా యందుండు కాళికాదేవిని, బెజవాడ కనకదుర్గను దర్శించుటకై యనేక సార్లు పోయినటులు చెప్పుదురు. ఈయన కాపత్కాలమం దుపాసనాశక్తియే సంరక్షణము; దేవియే తోడునీడ.

ఇట్టి సంరక్షణీయస్థితి, ఈయనకు శ్రీ జగన్నాథమందు కల్గెను. ఇతడు జగన్నాథాలయము నొక సాయంకాలము చేరెను. దైవదర్శనము చేసికొని, బసకు మరలుమండ నీతని కాలయాంతర్భాగమం దొక స్తంభమున, బంగారుపట్టా యొకటి కాన్పించెనట. అందుపై నీరీతిగ వ్రాసియుండెనట: "ఇచ్చట, అనగా నీకోవిలనంటియుండు, పండితులు చేయుపరీక్ష కెవండు నిలచి సరియైన ప్రత్యుత్తరముల నిచ్చునో, ఆతడు మహాపండితు డనుపించుకొనుటయేకాక, ఇచ్చటి పండితులందరిపై జయము నొందినట్లు నిర్దేశమగును." మంగళేశ్వరుం డిదిచూచి చాల విస్మయమొంది, తనకీర్తి, స్థిరత్వము నొందుటకుగాని, అంతమొందుటకుగాని, ఇదియే సమయమని యాలోచించి, చివరకు పండితపరీక్ష కొప్పుకొనెను మరునాడుదయ మేడుఘంటలకు పరీక్షాకాలము నియమింపబడెను.

మరునాడు, మంగళేశ్వరుడు వేకువనేలేచి, స్నానసంధ్యాది ప్రాతఃకర్మానంతరము, తనదేవిని ప్రార్థించుకొనుచు, కోవెలమంటపమందుపవిష్టుండాయె. ఇంతలో పరీక్షాపండితులెల్ల వచ్చి శంఖనాదము చేసిరి. పరీక్ష సమముగ నేడున్నరఘంటలకు ప్రారంభమాయెను. వారడిగినప్రశ్నల కన్నిటికిని మంగళేశ్వరుడు సరియగు ప్రత్యుత్తరముల నిచ్చుచునే యుండెను. ఇట్లీపరీక్ష యేకగ్రీవముగ రాత్రి తొమ్మిదిన్నరఘంటలవర కాయెను. అంతటితో నాలయపండితులు విసుగునొంది మంగళేశ్వరుని జయింప మరి సాధ్యముకాదని, లేచి వెడలిపోయిరి. ఇట్లు మంగళేశ్వరుడు జగన్నాథయునం దఖండవిజయమొందెను.

కాని దుష్టబుద్ధులైన ఆలయ పండితు లీయనను, మరియేరీతిగనైన అవమానింపదలంచిరి. అందులకై వారొకయుక్తి పన్నిరి. జగన్నాథమున ప్రసాదమును, నిరాకరించినను, దూషించినను కండ్లుపోవునను సంగతి, హిందువులెల్లరకును తెలిసినవిషయమే. ఆపండితు లాలయమందు సేవకుడుగనున్న యొక వృద్ధమంగలివానికి మలినవస్త్రముల గట్టించి అపవిత్రమును వికార్యమునైన యొక మురికిపాత్రయందు ప్రసాదమునుంచి ఆప్రసాదము వానిచేత మంగళేశ్వరునకు పంపిరి. నిరాకరణఫలము తనకు తెలిసియున్నను అతడు దాని లక్ష్యపెట్టక, కేవలము మలినసంసక్తముగుటచే నాప్రసాదము వలదని నిరాకరించెను. తోడనే ఈయనకు రెండునేత్రముల దృష్టియు పోయెను. తనవస్తువుల తడవికొనుచుండ, ఆలయపండితులెల్లరు నది చూచి ఈయనకు దృష్టిపోయినదని తెలిసికొని హేళనచేయ మొదలిడిరి ఓడినపండితులు కొందరాయన దగ్గరకువచ్చి "అయ్యా! పాపము గ్రుడ్డివాడవైతివా" యనవచ్చిరి. అంతట వారితో నాతడు "నాకొంతమాత్రము నేత్రదృష్టిపోలేదు మీరేమి చేయుచున్నది తార్కాణముగ జేసెద"ననియెనట. అంతట వారు "అట్లయిన గుడిలోనికి మేము మామమండ లేని నడచి పొమ్ము" అనిరట. తోడనే మంగళేశ్వరుడు దేవీస్తోత్రము గావించుకొని దేవి యొక బాలికరూపమున తనకు త్రోవజూప తొలుత కోనేలయందుండు చెరువునకు బోయి స్నానమాడి పిమ్మట గర్భగుడియందుకొచ్చి జగన్నాథేశ్వరుముందుగూర్చొని భక్తితో జగన్నాథాష్టకమను నీక్రింది యెనిమిదిశ్లోకములను మరల నేత్రదృష్టి యిచ్చుటకై చెప్ప తిరిగి రెండునేత్రములును కన్పడినటులు జెప్పుదురు.

"జగన్నాథస్వామీ నయనపథగామీ భవతు మే.

............(ఈ యెనిమిది శ్లోకములును ముద్రితమైయున్న బృహత్‌స్తోత్రరత్నాకరమున జూడనగు.)

రెండునేత్రములు వచ్చిన తర్వాత నీతడు, జగన్నాథేశ్వరుని కీర్తియు, తనవిషయమున నాకోవెలయందు జరిగిన చర్యయు సూచింప తనకువచ్చిన నేత్రములయందొకటి మరల తీసికొనవలెనని జగన్నాథేశ్వరునివేడి తక్కిన తనజీవితమంతయు నొక్కనేత్ర దృష్టితోనే జీవించినటులు చెప్పుదురు. ఈవృత్తాంతము గురించి యధికముగ తెలియగోరువారు శ్రీజగన్నాథాలయమందు ప్రశ్నించిన తెలిసికొనగలరు. కోవిలపండా నడగిన నాతడీ వృత్తాంతమంతయు జెప్పి ఆపరీక్షాసంబంధమైన సర్వమును, వాదనజరిగిన మంటపమునుగూడ చూపగలడు. ఈవిషయమున చదువరులకొక విషయము తెలియజేయవలసియున్నది. మద్రాసు నగరమందు ప్రచురింపబడుచున్న తెలుగుబృహత్‌స్తోత్రరత్నాకరమందు జగన్నాథాష్టకము శంకరాచార్యులవారిదని వ్రాసియున్నారు. ఆప్రకాశకులను ఈతప్పు దిద్దుబాటు చేసికొనమని వ్రాసియుంటిని. వారు ఇటుపైనవేయబోవు ప్రతులయందు జగన్నాథాష్టకము మంగళేశ్వరశాస్త్రిగారిదని వ్రాయ కోరుచున్నాను.

మంగళేశ్వరుడంతటితో దక్షిణదేశసంచారము మొదలిడెను. కాని ఈతని దక్షిణదేశసంచారము విషయమై యింతవరకు నేమియు చారిత్రము దొరకినదికాదు. అనంతరము మంగళేశ్వరుడు శిష్యులతోగూడ నాగూరగ్రహారమునకు మరలెను. ఈతడు తక్కిన తన జీవితమంతయు నాగూరగ్రహారమందే కడపెను.

విజయనగరము, బొబ్బిలి, కురుపాం, మహారాజులీయనను చాల గౌరవించుచుండెడివారు; మరియు నీతని నప్పుడప్పుడు తమ సంస్థానములకు గౌరవపూర్వకముగ పిలిపించి సత్కరించుచుండెడివారు. ఈ మహారాజులే ఈయనకు కొన్ని యగ్రహారములగూడ నిచ్చిరి. మంగళేశ్వరుడు తాను సంపాదించినభూవసతులలో కొంత తన బంధుకోటిలో లేనివారికిని, తనపరిజనమునకును, పంచియిచ్చివేసెను. కొంత దానధర్మములక్రింద వినియోగపరచివేసెను. తనకుమారు డొకనాడు చెంతజేరి "నాయనా! నీవార్జించినసంపదయు వినియోగపరచి వేయుచున్నావు; నాకేమి యుంచితివి" అని యడుగ, మంగళేశ్వరు డాతని కిట్లు జవాబిచ్చెనని చెప్పుదురు:"ఓరీ! తండ్రి యాజ్ఞతో జీవము గడపజూచువాడు, పిరికిపందగాని, పురుషత్వము గలవాడుకాడు. 'ఉత్తమం స్వార్జితం విత్త'మను నీతి నెరింగి పండితుడవగుము.'

ఇట్టి మహాపురుషుడు మంగళేశ్వరుడు. ఈయనకు సంవత్సరమున కొక దీపంపుగ; అది దేవీనవరాత్రి.

ఇతడు యెరాసుమనిషి; శరీరచ్ఛాయ బంగారు వర్ణము; ఫాలము విశాలము; నేత్రములుకూడ విశాలము లు. ఈయన యెనభైయేండ్లు జీవించి, 1839 వికృతి నామసంవత్సర మార్గశీర్ష బహుళదశమి రోజున 'బుడ్డి పేట'యందు, అనాయాసమరణము నొందెను. ఈ బుడ్డిపేట తనజీవితకాలమందు తాను సంపాదించుకొనిన యగ్రహారమే. ఈయన కొక్కడే కుమారుడు; ఒక కుమార్తె. ఈతని కుమారునిపేరు పతంజలిశాస్త్రి; ఈ యనగూడ విఖ్యాతపండితుడు. మంగళేశ్వరశాస్త్రిగారు తనకుమార్తెను తనశిష్యులలో నొకరై, ఖ్యాతిగాంచిన చెరుకూరి వెంకటరెడ్డిశాస్త్రులగారి కిచ్చి వివాహము గావించెను.

మంగళేశ్వరుని గ్రంథములు

1. సునీతీ సన్నుతీయము

2. కర్మజ్ఞానవివరణము

3. భగవద్గీతా భాష్యము

4. విభక్తి విలాసము

5. వేదసారము

6. సర్వమంగళీయము (ఇది వ్యాకరణసంబంధ మైన పూర్వపక్షసిద్ధాంత వాదగ్రంథము.)

7. సమాసకుసుమావళి

8. సూర్యాష్టకము

8. జగన్నాథాష్టకము

ఇంతవరకు తెలిసినమట్టు కీయన గ్రంథము లివియే.

ఈయనయొక్క శిష్యులలో ముఖ్యులు—

1. చెరుకూరి వెంకటరెడ్డిశాస్త్రి గారు (గోదావరి జిల్లా.)

2. నడిమింటి పేరుచయనులుగారు (బొబ్బిలి)

3. నిట్టల సాంబశివశాస్త్రిగారు (సంగాము)

4. గోడా బుచ్చిశాస్త్రిగారు (రామభద్రపురం) ఈయన సుప్రసిద్ధసర్పవైద్యుడు.

5. మహీధర రుక్మేశ్వరశాస్త్రిగారు.

ఈయన జీవితమం దితరముఖ్యాంశములు—

నాగూరగ్రహారమును మంగళేశ్వరుని తండ్రిగారికి పాతాళగంగవద్ద, కురుపాం జమీందారులైన రాజా శివరామదేవ్‌గారు ధారవోసిరి. ఒరిమిలాను శివరామ దేవ్‌గారి కుమారుడే మంగళేశ్వరశాస్త్రిగారికి 'తురక నాయుడు వలస' అను అగ్రహారమును ఇచ్చెను. కాల క్రమమున శివరామదేవుగారును, ఆయన కుమారుడును మరణించిరి. వీరితరువాత సింహాసన మధిష్ఠించిన రాజు గారికి మంగళేశ్వరశాస్త్రిగారికి తన ముందటి రాజు లిచ్చిన భూవసతుల నగల లాగికొను సుద్దేశ్యము కల్గి వెంటనే తన పరిజనమును పంపి వాటినెల్ల ఆక్రమణము చేయించెనట.

చేయునదిలేక మంగళేశ్వరశాస్త్రిగారు మరల తన భూవసతులు తనకు వచ్చుటకై, కురుపాము రాజు గారిపై దావాతెచ్చెను. ఈదావా క్రిందికోర్టులోను, చెన్నపట్టణము హైకోర్టులోను, చివరకు ప్రీవీకౌన్సిలు లోగూడ మంగళేశ్వరుని పక్షమే తీర్పాయెను. రాజు గారు మంగళేశ్వరుని సాధింపలేక, పితూరీచేయించి, ఆపితూరీదార్లను, మంగళేశ్వరుని కుటుంబ సహితముగ చంపివేయ నాజ్ఞాపించి, నాగూరగ్రహారముపై బంపె నట. ఇది తెలిసికొని, కడుప్రయాసమున మంగళేశ్వ రుడు కుటుంబముతోకూడ నాగూరగ్రహారమునుండి పారిపోయెను. ఇంకను పితూరీదారు లాయనను వెంబ డింప జొచ్చిరి. దీనికంతకు విసిగి, క్రోధమనస్కుడై, మంగళేశ్వరుడు, రాజుగారిని, పితూరీదార్లను సర్వనా శనమగునటులు శపించినైచెనని చెప్పుదురు. అంతట వారము తిరుగకుండె పితూరీదారులందరును చచ్చిరి. రాజుగారు పదునైదు రోజులలో మరణించిరి.

అతనితో అసలు కురుపాముమహారాజులవంశ మంతమొందెను. అక్కడినుండి రాజ్యము చేయుచున్న వారు పెంపకపువారు. ఈ రాజుగారి మరణము తరు వాత, పెంపకము చేయించినవారు 'కమ్మ అచ్చయ్య' అను సర్దారు. ఈసర్దారు మంగళేశ్వరుని కడుగౌరవముతో చూచుచుండెడివాడు. మరియు నీ సర్దారే ఈయనకు 'బుడ్డిపేట' యను గ్రామమునుకూడ ఇచ్చెను.

ఇంక మంగళేశ్వరునిగూర్చి చెప్పబడు నితర గాథలను తిలకింతము. ఈతడు 'ఏకసంథాగ్రాహి.' ఏదైనను సరే ఒకసారి వినినంతమాత్రమున, లేదా, ఒకసారి చదివినంతమాత్రమున, తిరిగి అప్పజెప్పివేసెడివాడట. ఈతడు హైదరాబాదు రాజ్యమందు సంచరించిన దినములలో, ఒకనాడుదయమున నొక నదియందు స్నానమాచరించుచుండ, ఒడ్డున మహమ్మదీయులిద్దరు తమ భాషయందు జగడమాడుచుండిరట. మంగళేశ్వరునకు 'ఉర్దూ' భాష తెలియనికారణమున, వారి జగడపుమాటలు కూడ ఆయనకు తెలియలేదు. కాని అంతయు నాతడు జాగరూకతతో వినుచుండెను. ఇంతలో నా మహమ్మదీయులు కొట్టుకొనుచుండిరి. తోడనే వారిని రక్షకభటులు పట్టుకొని న్యాయస్థానమందుంచిరి. మంగళేశ్వరుని సాక్షిగ వేసిరి. ఈతడు న్యాయవాదిని వీక్షించి యిట్లనియెనట: 'అయ్యా! నా కుర్దూభాష రానందున వారికి కలహకాలమున జరిగిన సంభాషణ యొక్క అర్థమును నేను చెప్పజాలను. కాని, మీరు కావలెనన్న వారిర్వురకు సంభాషణ యేరీతిగజరిగినదో అట్లు అప్పజెప్పెదను అనెను. పిమ్మట న్యాయవాది కోరికపైని అట్లే అప్పజెప్పెనట. కాని న్యాయవాది మంగళేశ్వరుడబద్ధమాడుచున్నాడేమోయని అనుమానపడి ఒకఉర్దూ పుస్తకమునుండి కొంత తాను చదువగా దానిని మంగళేశ్వరుడు మరల అప్పజెప్పిన పైని తృప్తి పొందెనట.

ఇంక ఈయనగురించి బొబ్బిలిసందర్భమునచెప్పెడిగాథను విలోకింతము:—

బొబ్బిలిరాజులు కడుంగడు కీర్తికెక్కిన వెలమవంశజులు. వెలమదొరలు మిక్కిలివీరులు. బొబ్బిలియుద్ధమున వారివీరత్వము మరియు వన్నెకెక్కెను. ఆకాలపు బొబ్బిలియందు వెలమదొరలు, బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులను నాలుగువర్ణములలో రెండవ వర్ణముక్రింద వత్తురా లేక నాల్గవ వర్ణముక్రింద వత్తురా అని చర్చ యొక్కుడుగ జరుగుచుండెడివట. ఒకనాడేదియో పర్వదినమగుటవలన బొబ్బిలికోటయందు రాజుగారు పురాణకాలక్షేపము పెట్టిరట. చదువుచున్నది భారతము. దానికి మంగళేశ్వర శాస్త్రిగారుకూడ పిలువబడిరట. మంగళేశ్వరుడు కోటలోనికి పోవుసరికప్పుడే పురాణకాలక్షేపము జరుగుచుండుటయేకాక, రాజుగారికినిపండితులకును, 'అశ్వత్థామ' అనుమాటలోని సంయుక్తాక్షరమైన, మూడవయక్షరము (త్థ)లోని క్రిందివర్ణము, త, థ, ద, ధ, యను నాలుగింటిలో రెండవవర్ణమా, లేక, నాలవవర్ణమాయని చర్చగూడ జరుగుచుండెను. అంతట మంగళేశ్వరునిచూచి రాజుగారు, 'అయ్యా ఈ సందేహమును మీరు తీర్చుడు' అనియెనట. అంత నాతడు రాజుగారితో "మహారాజా, రెండవవర్ణ మెంతమాత్రముకాదు, నాల్గవవర్ణమే" అని నవ్వుచు అనియెనట. అతని నవ్వును పట్టి రాజుగారు, వెలమదొరలయొక్క వర్ణవివాదకు అది జవాబుగా మంగళేశ్వరు డిచ్చెనేమో యని అనుమానపడి కోపముజెంది, పగదీర్చుకొనుటకై మంగళేశ్వరుడు పురాణానంతరము నాగూరు వెడలిపోవుచుండ, ఆతని సవారీవెనుక నతని శిక్షించుటకై, నూర్గురు బందిపోటుగాండ్ర బంపెనని వాడుక. అప్పుడు మంగళేశ్వరుడీక్రిందిశ్లోకము పఠింప, రామలక్ష్మణులు ధనుర్ధరులై యతని రక్షించినట్లు చెప్పుదురు.

శ్లో. "అగ్రతః పృష్ఠతశ్చైవ పార్శ్వతశ్చ మహాబలౌ;
ఆకర్ణపూర్ణధన్వానౌ రక్షేతాం రామలక్ష్మణౌ."

ఇక మరియొక అంశమునకు బోదము. ఆకాలమున గంజాం జిల్లాయందుండు, ఇచ్ఛాపురమందు పండితులను తిరస్కరించు ఉద్యోగి యొకడుండెడివాడు. వానిని లొంగదీయ మంగళేశ్వరుని శిష్యుడును, అల్లుడునగు రెడ్డి శాస్త్రులవారివశము కాకపోయెను. అంతట నొకప్పుడు మంగళేశ్వరునకే ఇచ్ఛాపురముపోవ సంధర్భించెను. ఈతడు వచ్చెనని తెలియగనే, ఆ యుద్యోగి ఈయనవద్దకువచ్చి 'క్వత్యాః' (ఎక్కడివారుమీరు) అని సంస్కృతమున ప్రశ్నించెనట. అంత మంగళేశ్వరుడుకూడ సంస్కృతమునందే, 'వయమాదిత్యగంతాః' అనిజవాబిచ్చెను. ఆముక్కకర్థముకాక ఆయుద్యోగి తడవుకొనుచుండెనట. కొన్నినిముసము లాగి ఆయుద్యోగి అర్థముకాలేదని ఒప్పుకొనిన తర్వాత, మంగళేశ్వరుడు దానియర్థము చెప్పి వానిని పంపివేసెనట. 'వయమాదిత్యగంతాః' అనగా మేము దాక్షిణాత్యులమనియర్థము. (అది దైన'త్యక్'ప్రత్యయము అంతమందుకలవారము.)

నాగూరగ్రహారము, ఇచ్ఛాపురమునకు దక్షిణమున నున్నది.

ఈ క్రిందిశ్లోకములు మంగళేశ్వరుని హాస్యభావమును సూచించును:

మంగళేశ్వరునియింట 'నర్సరాజు' అను సోమరిపోతు బ్రహ్మచారి యొకడుండెడివాడు. అతడు తిండియు, నిద్రయు తప్ప మరియొకపని యెరుగడట. వానిపై మంగళేశ్వరు డీక్రిందిశ్లోకము జెప్పెను.

శ్లో. వర్ణక్రియార్థం ఖలు భృంగరాజః
యాగక్రియార్థం ఖలు విత్తరాజః;
తులాక్రియార్థం ఖలువిత్ తరాజః
నకించిదర్థం భువినర్సరాజః.

దీనియర్థ మేమన: భృంగరాజము (ఒకవిధమైన చిన్న మొక్క) రంగువేసికొనుటకు పనికివచ్చును. విత్తరాజము (ధనము) యాగముచేయుటకు పనికివచ్చును. తరాజము (త్రాసు) తూచుకొనుటకు పనికివచ్చును. నర్సరాజు మాత్ర మీప్రపంచమం దెందుకును పనికిరాడు.

ఈయన తన 'సమాసకుసుమావళియందు, విఘ్నేశ్వరప్రార్థన ఈక్రిందివిధముగ చేసినారు:

శ్లో. భూనాయకం వా, ధననాయకం వా,
భజన్ భువం వా ధనమేతిలోకే;
తద్విఘ్ననాథం నభజామి కింతు,
సహస్రశస్తం ప్రణమామి నిత్యమ్."

భూస్వామిని ప్రార్థించిన భూమి యిచ్చును. ధననాయకుని ప్రార్థించిన ధనమిచ్చును విఘ్నేశ్వరుని ప్రార్థించిన విఘ్నము నిచ్చును. కనుక, కవి, వినాయకుని ఏదియు ఇమ్మని ప్రార్థించుట మానివేసి తనజోలికి రావద్దని వానికి వేయి నమస్కారములు చేయుచున్నాడు.

ఇంక చదువరుల కొకయంశము మనవిచేయవలసి యున్నది. మంగళేశ్వరశాస్త్రిగారిగ్రంథములలో నిప్పటి కచ్చులో నున్నవి, జగన్నాథాష్టకము, సమాసకుసుమావళియును. ఆయనగ్రంథములలో నచ్చుగానివాటిలో కొన్ని యిప్పటికి దొరకినవి. తక్కినవి యెచ్చటనున్నవో యేమియు తెలియరాలేదు. ఆయన గ్రంథములు కొన్ని కురుపాం పియూరీలో పోయినవి. తక్కినవి ఆయనయే తన శిష్యులకు పంచియిచ్చివేసెను. ఈశిష్యులు ఆంధ్రదేశమందెల్ల విస్తరించియుండిరి; ఈశిష్యుల వంశస్థులిప్పుడు జీవించియున్నారు. కాని వారు తమవద్ద నున్న మంగళేశ్వరునిగ్రంథములు బయటపెట్టుట మానివేసియున్నారు. అట్టివారుంచుకొనిన ఆ గ్రంథముల తాము ప్రచురించినను సరే, లేకున్న, నాగూరగ్రహారమందున్న మంగళేశ్వరుని వంశస్థులకు ప్రచురణార్థ మీయవలసినదని ప్రార్థించుచున్నాను. మహాపురుషులగ్రంథములు నిర్మాల్యమొందు టుచితము కాదు. మంగళేశ్వరునిగ్రంథములు గోదావరి జిల్లాయందు ముఖ్యముగ నున్నవి. కాని యేయేవారివద్ద నున్నవని తెలియరాలేదు. అట్టివారందరను కూడ తమ వద్దనున్న సంగతి తెలియజేయ ప్రార్థించుచున్నాను.

సంపూర్ణము

దూతీనివేదనము

స. చ. రఘునాథాచార్యులుగారు

"అనుకూలంబగు యామునేయతట కుంజాగారగర్భంబునన్
వనజాక్షీమణి! నీవు ముందు చని నిల్వంగావలెన్ నేనున
వ్వెనుకన్ వచ్చెద"నంచు రాధకయి శీవిన్ వార్త పుత్తెంచియో
వనమాలీ! దయమాలి నీవు తడయన్ వామాక్షి యేమయ్యెనో.

నలుపై యుండుటచే కనుల్ వొడుచుకొన్నం గానరానట్టి యీ
బలితంబౌ పెనుజీకటిక్ బడి వనీవాటిక్ బయల్దేరి య
య్యాలి నీలాలకసూర్యజాతట నికుంజాగారముం జేర ని
ల్వాలలేక్ మాంధన! నిన్నుఁగూర్చి వనపాళిక్ బాప మేమయ్యెనో.

ప్రమదామన్మథ, ముగ్ధ తానబలయై పైభీరువౌటన్ నిశా
గమనం బాచున సంధకార మటుపై క్రవ్యాదసంచారసం
భ్రమ మూపై గహనావగాహనము నాపై నిస్సహాయత్వ మొ
క్కుమ్మొగిన్ గూడిన పెక్కుసర్థములెటుల్ కంజాక్షి సైరించునో.

ఎంతేఁ జీమ చిటుక్కుమన్న నొగి నీవే తెంచితంచున్ మహా
నందం బొంది బయల్ కనుంగొనుచుఁ జెంతన్ నీవు లేకుండుటన్
డెందంబం దనయంబుఁ గుంది వన వాటిన్ బోటి వీటీరసా
మందామోదము వీటఁబుచ్చుచెటులం బద్మాక్షి, యల్లాడునో!

పటుగర్జానినదంబులన్ జలదముల్ పర్మాను మాహోర్మియి వి
స్ఫుటపున్నాగకదంబపుష్పసురభీభూరంబు వాతూలము
త్కటమై చిత్తము మత్తఁజేయ వలపుల్ గ్రమ్మం గళిందాత్మజా
తటినీతీరనికుంజమంటపము చెంతన్ రాధ యేమయ్యెనో!

పరిసర్పద్వనఝిల్లికాధ్వనులతో పెంచేషుఁ బార్వన్, విస్ఫు
ర్త్వరఖద్యోతితటిచ్ప్రచారములతో వాంఛల్ విజృంభింప, స
స్ఫురసాంకేతికమంజుకుంజములతో కుంజాంతరాళంబునన్
దరుణీరత్నము రాధ నీవిరహబాధన్ సైచు టెట్లో కదా!

అంగజబాణతల్పము సనల్పవిలాసకలామనోహరం
బుం గుసుమౌఘసంఘటితమున్ శయనీయము రాధ నీపరి
ష్వంగసుఖార్థమై ప్రవలము పైఖరిగా నొగి గూర్చి యుంచి యో
మంగళమూర్తి! కుంజగృహమధ్యమునం దెటువేచియుండునో.

సకలాభీప్సితముల్ నిరంతరము నీ సౌఖ్యంబె యం చెంచి తా
వకదివ్యాజ్ఞను మాలలీల స్వశిరోభాగంబునన్ దాల్చి యీ
వికటారణ్యము వెంబడిన్ జని త్వదాప్తిన్ దా నిరీక్షించుసు
మ్మకటా, యీయమ నిప్పుడైన దయసేయన్ బొమ్ము గోపాలకా!

గ్రంథవిమర్శనము

శ్రీ గర్గభాగవతము

దీనిని రచించినవారు సికందరాబాదు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రిగారు. సంస్కృతమున గర్గసంహితయను పేరఁ బ్రసిద్ధినందిన గ్రంథమున కిది తెలుఁగుసేత. దీనియందు, గోలోక, బృందావన, గిరిరాజ, మాధుర్య, మథురా, ద్వారకా, విశ్వజిత్, బలభద్ర, విజ్ఞానములను, తొమ్మిది ఖండములు గలవు. ఈ గ్రంథమున నించుమించుగా భాగవతమందలి కథలు అన్నియుఁ గలవు. నూతన విషయంబులు భాగవతమున లేని పెక్కు లీగ్రంథమునఁ గలవు. ఇవికాక యశ్వమేధ ఖండమనునది యొకఖండము గలదఁట. గాని యది యీ సంహితలోనిది కాకుండుటచే దానిని వేఱుగ శ్రీశాస్త్రిగా రాంధ్రీకరించు చున్నారఁట !

ఈ గ్రంథమందుఁ బ్రతిపాద్యవిషయము మిక్కిలి నుత్కృష్టమయినది. భక్తిప్రతిపాదక గ్రంథములలో దీని కిదియే సాటియని చెప్పవచ్చును. పామరజను లనుకొన్నట్లు రాధ శ్రీకృష్ణునకుఁ బరకీయ కాదనియు; సర్వదా యనపాయినియగు శ్రీ పరాశక్తియే యనియు నిందు వర్ణింపఁబడినది. ఈ యభిప్రాయమే జయదేవుని గీతగోవిందమునను గలదు. గీతగోవిందము నందువలె నిందును రసరాజమగు శృంగారరసము నంగముగాఁ జేసి భక్తిరసము వెల్లివిరియింపఁ బడినది.

రాధాకృష్ణ[illegible]మను ప్రసిద్ధ వైష్ణవ మఠమువారి కీగ్రంథము పరమప్రమాణము. మూలసంస్కృత గ్రంథమునకు ఘూర్జరమహారాష్ట్రాది దేశములందుఁ గల ప్రచార మితరదేశములం దంతగా లేదు. ఇంతభక్తి ప్రతిపాదక గ్రంథమైనను నాంధ్రోత్కళాది దేశములవారి కనేకుల కీగ్రంథము నునికియే తెలియదు.

ఈ గ్రంథము వ్యాసవిరచితము గాదనియు, గర్గముని విరచితమనియు గ్రంథమునందే కలదు గదా? ఈ గ్రంథమునకును శ్రీమద్వాల్మీకి రామాయణము నందలి యుత్తరకాండమునకును మిక్కిలి పోలిక గలదు.

ఈ పోలికలను బరిశీలించిన రామాయణమున కెట్లుత్తరరామాయణ మనుబంధించి యున్నదో యట్లే భాగవతమున కిది సంబంధించియున్నది. కావున దీని నుత్తరభాగవతముగా గ్రహింపవచ్చును. రామాయణమందలి వీరప్రతివీరులెల్లరు మహాసత్త్వసంపన్నులనుటయు, మహాతపం బొనరించినవారనుటయు, వారల పూర్వాధునాతన జన్మములందలి చర్యావిశేషములను జెప్పుటయే యుత్తరరామాయణమునకుఁ బరమప్రయోజనము. ఆప్రయోజనముం దీర్పుట వాల్మీకి యభిమతము గాదనియు, నెవరో మహానుభావుఁడు కల్పించి రామాయణమున కతికినాఁడనియు, నీయూహ కుత్తరరామాయణము నందలి సర్గవిభాగముల నాధారమనియు విమర్శకు లనేకుల తలంపు. ఈ యుత్తరభాగమున కట్టిచిక్కులు కలుగకుండ నేమహానుభావుండో కల్పించి వ్యాసుని పేరిడక గర్గాచార్యుని పేరిడి కొంతగౌరవమును దక్కించికొన్నాఁడు.

నైజాంమండలమున మిక్కిలి పేరొందినవారీ గ్రంథకర్త. మూలాభిప్రాయమున కవిరుద్ధముగనే యీ గ్రంథము నాంధ్రీకరించితినని వీరు వ్రాసియున్నారు; కాని యనువాదమందలి స్వార్థపదములం దీసివైచినచో పద్యసంఖ్య చాలఁదగ్గుట కవకాశము గలదు. కవనము రసవంతమైనదే కాని సంస్కృతములు, మూలపదములు నతిబహుళముగా దొరలినవి. క్లిష్టపదప్రయోగము కవితాసౌకుమార్యభంజకము, అపూర్వములు, చిత్రములు నగు ప్రయోగము లంతటను గనఁబడుచున్నవి. వానిలోఁ గొన్నిటి నీక్రింద చూపెదను:

గోలోకఖండము: వాచించి, ప.144 ; స్వస్త్రీప్రాకంబుగా, ప. 159; జ్యానుఘటించుము, ప. 254 ; ఇంబుగ? ప.288; అభిమానము = ప్రేమ; ప.291; బృందావనఖండము: నొసటంచకయుత: భక్తి, ప. 497 ; అరుపడెంపుము ప. 498; కదనముఁ జని = కదనమునకుఁ జని, ప. 550 ; పఖ్యుండుగాని వధ్యుండుగాఁడు, ప 551 ; శేవధియన్ నిధిన్, ప.561 ; మధురాఖండము: భవాన్ భిక్షాందేహి, ప. 275 ; ద్వారకాఖండము: రుక్మిణీన్ బాష్పఁబాణుఁ డపహరించెను (రుక్మిణి వలన, లేక రుక్మిణియందు), ప.286; ఆడెన్=అనెను. ప. 289; తత్ప్రోక్షితుఁడు, ప. 363; తత్స్వంఖరూపము, ప. 363; పట్టరాజ్ఞీసహితహరి, ప. 493 ; మదప్రవృత్తుల్ బోరి

బొరిట్రాల్సి ప. 404 ; విశ్వజిత్ఖండము: కృష్ణునియంశ (భాగముపలన) మవ్వురము, ప. 491 ;

ఇట్టి చిత్రప్రయోగము లెన్నేనిగలవు.

ఈ గ్రంథమునందు స్వతంత్రపదకల్పనము కలదని వేఱుచెప్ప నక్కఱలేదు. పండ్రెండువేల గ్రంథముల సంహితను నాలుగువేల యేనూటయేనుబదియెనిమిది పద్యములుగానింత మహాగ్రంథమును రచించిన శ్రీశాస్త్రిగారి యుత్సాహమెంతయు నభినంద్యము. గ్రంథము వెల 3 రూపాయలు. వలయువారు గ్రంథకర్తగారికి వ్రాసి తెప్పించికోవచ్చును.

విద్వాన్. కట్టి సాంబమూర్తిశాస్త్రి.

పత్రికావిమర్శనము

The Quarterly Journal of the Andhra Historical Research Society.
సంపుటము 1, సంచికలు 1,2. వెలువడినవి.

	సం1-కి చందా	విడిసంచిక
ఇండియాలో	5 రు.	రు 2.
ఖండాంతరము	10 షి.	షి 3.

సంపాదకులు: భావరాజు వెంకట కృష్ణారావు గారు, బి. ఏ., బి. యల్. రాజమంద్రి.

రాజమహేంద్రవరమున 1921 సంవత్సరమున నెలకొన్న ఆంధ్రచారిత్ర పరిశోధకసంఘమువారీపత్రికను 1926 సం. జూలయినెల మొదలుకొని ప్రారంభించి మూడునెలలకొకమారు ప్రకటించుచున్నారు. రెండుసంచిక లిప్పటికి వెలువడినవి. ఇందు చరిత్రకుసంబంధించిన యుత్కృష్టవిమర్శనములు, శాసనములు గలవు. ఇట్టి పత్రిక ఆంధ్రదేశమునకు క్రొంగ్రొత్త. ఇది చారిత్రకవాఙ్మయమున కెంతయు నుపకరింపగలదు.

మొదటిసంచికలో త్రికళింగమునుగూర్చి, దక్షిణహిందూదేశమునందలి ఆర్యావ్యాలశీని గూర్చి, కళింగమతచరిత్రమును గూర్చి వ్రాసిన వ్యాసము లున్నవి. అనంతవర్మ చోడగంగదేవుని కొర్ని శాసనము గలదు. భారతి సం. ౩, సంచిక ౨ లో వెలువడినదానికాంగ్లమే యిది.

రెండవసంచికయందు భరత నాట్యశాస్త్రమునందలి వాచికాంశమునకు వివృతి రచియించిన నాన్యదేవ మహారాజును, తద్రచనమును గూర్చిన వ్యాసమును, ఆంధ్రముపై సంస్కృత ప్రాకృతముల ప్రోద్బలము ననువ్యాసమును గలవు. ఇవిమిగుల పరిశ్రమించివ్రాసినవి. కాకతీయ గణపతి దేవుని కొలనెన్ను శాసనమున్నది. ఈగణపతిదేవు డెవ్వరో యీ శాసనమును బట్టి గుర్తింపరాకున్నది. గుఱింపకుంట శిలాశాసనము గలదు. అందు 'రట్టోడి' శబ్దమునుగూర్చి కొంతచర్చ గలదు. ఈ సంఘమువారు రండేండ్లకుబూర్వము ప్రచురించిన రాజరాజనరేంద్రుని పట్టాభిషేకసంచికయందును, రెడ్డిరాణి పత్రికయందును శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారీచర్చను విరివిగా కావించియున్నారు. మూడవ విష్ణువర్ధనుని యీపూరుశాసనముపై నొక విమర్శనాలేశ మిందుగలదు. హుల్ష్‌దొరగారుచదివిన తప్పుపాఠమే దీనికి మూలము . ఈ పొరపాటు నిదివఱకే శ్రీయుత మల్లంపల్లి సోమశేఖరశర్మగారు గుర్తించియున్నారు (చూడుడు: భారతి సం. 1, సంచిక 12 పే 89-ఫుట్‌నోటు). ఇందలి రెండవనందిపగ్గ పెదవేగిశాసనము భారతియందు (చూడుడు: సం. 1, సంచిక 8) ప్రకటితమైనదే.

ఇట్లొకమారు ప్రకటింపబడినవానినే భాషాంతరమున ప్రకటించిన లాభముండదు. క్రొత్తవానిని పరిశీలించి ప్రకటించుట మంచిది.

మఱియు చిఱకాలమునుండి అభిలషించుచుండిన విశ్వవిద్యాలయము ఈనాటి కాంధ్రులకు లభించినది. అందుఎల్లశాస్త్రములు నాంధ్రముననే నేర్పవలయు నని దేశము మారుమ్రోగునట్లు గోలపెట్టుచున్నది. ఇట్టి తఱుణమున నీచారిత్రకవిజ్ఞాన మాంగ్లమున బ్రకటింపబడుట వింతగానున్నది. ఇంగ్లీషుచదివిన యేకొందఱికో తప్ప యితరులకు దీనివలని లాభము ఇందుకొఱకైన జూపట్టదు. చర్వితచర్వణము కాకుండ క్రొత్తగాసమకూర్చిన విషయములతో ఆంధ్రముననే ప్రకటింపబడునేని యీపత్రికవలన నరిత్రవాఙ్మయమునకు, దేశమునకు బ్రయోజనమనల్పమని తలంపవచ్చును.

ఆంధ్ర సభలు—ఏలూరు

[౧౯౨౬ నవంబరు ౨౭ మొ. ౩౦ వ తేది వఱకు]

తీర్మానములు

ఆంధ్రమహాసభ

౧

నైజాము, తమిళనాడు, బొంబయి, మధ్యరాష్ట్రము, బర్మా, వంగదేశము మొదలగు రాష్ట్రములయందు వలసపోయియున్న ఆంధ్రులయందు ఆంధ్రాన్యక్తిత్వమును స్థిరముచేయుటకు తగిన ప్రయత్నముల నన్నింటిని స్థాయి సంఘమువారు గావింప గోరుచున్నారు.

౨

ఈయాంధ్రమహాసభకగ్రాసనాధిపతులుగ నెన్నుకొనబడి దేహానారోగ్యముచే అధ్యక్షుల నహింపజాలక పోయిన ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు తిరిగి సత్వరముగ ఆరోగ్యమును బడయుటకు భగవంతుని ప్రార్థించుచున్నారు.

౩

ప్రత్యేకరాష్ట్రతీర్మానము

"1920 సం. నుంచి దేశీయమహాజనసభ" వారిచే ఆమోదింపబడి ఆచరణలో పెట్టబడిన సిద్ధాంతము ననుసరించి భారతదేశము భాషా ప్రయుక్తరాష్ట్రముగ విభజింపబడి పరిపాలన గావింపబడుటయే దేశాభ్యుదయకరమనియు వెంటనే ఆంధ్రదేశమంతయు ప్రత్యేకరాష్ట్రముగ నేర్పడుట ముఖ్యావశ్యక మనియు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

౪

బెంగాలు నాగపూరు రైల్వేకంపెనీవారిచే స్థాపింపబడిన పాఠశాలలలో ఆంధ్రభాష కుచితప్రాముఖ్యము లేదని తెలసి ఈసభవారు మిక్కిలి విచారించుచు తగినంతమంది ఆంధ్ర బాల బాలికలు గల ఖరగ్ పురము మున్నగు ప్రదేశములందలి స్థానికపాఠశాలలలో ఆంధ్రమునగూడ బోధనచేయుటకు తగిన వసతులను త్వరలో కలిగించుటకు రైల్వేకంపెనీవారిని ఈ సభవారు కోరుచున్నారు.

౫

శ్రీయుత నూతలపాటి నరసింహనాయుడుగారు ఆంధ్రదేశమున శిల్పవిద్యయందు సుప్రసిద్ధులగుటచేత వారికి రు. 50 ల బహుమాన మిచ్చి సన్మానించుట కీసభవారు గోరుచున్నారు.

౬

స్థాయిసంఘము అధ్యక్షులు — ఉయ్యూరు జమీందారు శ్రీ వేంకటాద్రి అప్పారావుగారు,

కార్యదర్శి—మద్దూరి అన్నపూర్ణయ్యగారు.

కోశాధ్యక్షులు:—శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు.

ఇతర సభ్యులు:—(1) బులుసు సాంబమూర్తిగారు (2) దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారు, (3) కె. కోటిరెడ్డిగారు, (4) అయ్యంకి వెంకటరమణయ్యగారు, (5) చీమలవాగుపల్లి నారాయణరెడ్డిగారు, (6) ఉన్నవ రామలింగంగారు, (7) మోచర్ల రామచంద్రరావుపంతులుగారు. అని యీసభవారు తీర్మానించుచున్నారు.

౭

వివాహాది శుభకార్యములలో భోగము మేళములను పెట్టుట మన ఆంధ్రసంఘముయొక్క ఆర్థిక, నైతిక క్షేమమునకు భంగకరము గావున వానినిమానుట కర్తవ్యమని ఈసభవారు తీర్మానించుచున్నారు.

౮

దక్షిణాంధ్ర భాషాభివర్ధనీ సంఘమువారికి దక్షిణాంధ్ర జిల్లాలలో ప్రచారం నిమిత్త మీ ఆంధ్రమహాసభవారు రు 200 ల విరాళమునుగాని తగు నితరవిరాళమునుగాని ఇచ్చుటకు తీర్మానించుట మైనది.

౯

స్త్రీలకు 16 సం॥లకు లోపునను, పురుషులకు 25 సం॥ లకు లోపునను వివాహములు చేయరాదను తీర్మానము విషయమై సభలో అనేక చర్చలు జరిగెను. ఎన్నియో సవరణ లుపపాదింపబడి తుద కన్నియు పైన ఎన్నుకొనబడిన స్థాయి సంఘమునకు తెలియబరచిరి.

ఆంధ్రరాష్ట్రీయ మహాసభ

౧

దేశసేవా పరులై తమ జీవితముల నెల్ల ప్రజాసేవయందు వినియోగించిన యశఃకాయులు, శ్రీ దిగుమర్తి హనుమంతరావు, తల్లాప్రగడ సూర్యనారాయణరావు, గరికిపాటి సూర్యప్రకాశరావు, లంక ఆంజనేయులు, చిత్తరంజనదాసు, ఎస్. రంగస్వామి అయ్యంగార్లు పరమపదించినందులకీసభవారు విచారము కల్పుచున్నారు.

౨

వోటరుల యభినందనము

కడచిన శాసనసభల యెన్నికలలో ఆంధ్రదేశమునందలి యన్ని జిల్లాలలోని ప్రజలు, వోటరులు, తదితర సహాయకులను ప్రత్యేక సాంఘిక కులాభిమానములను లక్ష్యముసేయక దేశాభ్యుదయమునే సంకల్పించి, కాంగ్రెసు ఆజ్ఞను శిరసావహించి కాంగ్రెసు విజయమున కత్యుత్సాహముతో తోడ్పడి నందులకు వారినందరిని ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు అభినందించుచున్నారు.

౩

సంపూర్ణస్వాతంత్ర్యము

కాంగ్రెసు విధానములోని ప్రథమ సూత్రమునందలి స్వరాజ్యశబ్దముయొక్క అర్థమును బ్రిటిషు సామ్రాజ్యాతీతమగు సంపూర్ణస్వాతంత్ర్యమని, నిర్వచింపవలయునని ఆస్సాం కాంగ్రెసువారికి ఆంధ్రమహాజనసభవారు శిఫార్సు చేయుచున్నారు.

౪

అస్పృశ్యతా నివారణము

దేశాభివృద్ధికి భంగకరమగునట్టి అస్పృశ్యతను శీఘ్రముగ నిర్మూలించుటకు తగు తీవ్రప్రచారమును గావించి ప్రజలను ప్రబోధించుటకు ఈసభవారు తీర్మానించుచున్నారు.

౫

ఏషియాటికు ఫెడరేషను స్థాపించుటకై వెంటనే యత్నించవలెనని యీ సభవారు గౌహతి కాంగ్రెసు సభవారిని గోరుచున్నారు.

౬

మహాత్మ గాంధిగారు వారి మౌనవ్రతదీక్ష పూర్తి అయినవెంటనే కాంగ్రెసులో చేరియుండి చీలిపోయియుండు బహిష్కారవాదులు, కాంగ్రెసువాదులు, స్వరాజ్యవాదులు, యథాస్థితి సహకారవాదులు, కాంగ్రెసు స్వతంత్రివాదులు మొదలగు పక్షములవారికి గౌహతిలో చేరబోవు కాంగ్రెసులో సమాధాన మేర్పరచి, ఖద్దరునిర్మాణ కార్యక్రమములు మొదలగువాటికి సహాయపడునట్లు నాయకత్వము వహించి దేశమంతటను పర్యటన మొనర్చి, కాంగ్రెసును ఇకముందు నడుపవలసినదిగ ఈసభవారు మహాత్ముని ప్రార్థించుచున్నారు.

౭

గ్రామ పునర్నిర్మాణము స్వరాజ్యసాధననిర్మాణమునకు పునాదియని యీసభవారు అభిప్రాయపడుచు ఆ కార్యక్రమమును అమలుజరుపుటకు నాయకులు, ప్రజలు తోడ్పడవలెనని యీ సభవారు హెచ్చరించుచున్నారు

౮

భారతదేశ స్వరాజ్య సంస్థాపనకు శాసనోల్లంఘనమే సాధనమనియు, విరివిగ వ్యక్తిశాసనోల్లంఘనము చేయుటకు దేశము సిద్ధముగనున్నదనియు, శాసనోల్లంఘనమునకు తరుణము సన్నిహితమైనదనియు నీసభవారు నమ్ముచు వ్యక్తిశాసనోల్లంఘనమును విరివిగ అన్నిరాష్ట్రములలోను ప్రవేశపెట్టుటకు తగిన ఏర్పాటులను చేయవలయునని ఆస్సాం కాంగ్రెసువారిని యీ సభవారు కోరుచున్నారు.





ప్రపంచ ప్రశస్తియందుగల భారతదేశస్థితి పరమ విషాదకరముగ నున్నది. భారతదేశస్థితి స్వదేశీయులకును విదేశీయులకును విషాదమును గలుగఁజేయుచున్నది. పుష్పదికోట్లప్రజలు, సహస్ర సంవత్సరములు, విశాలదేశము, ప్రాచీన విజ్ఞానము, దేవ భాగ్యము నకు నిష్ప్రయోజనములుగ నున్నవి. దరిద్రత్వము, దారిద్ర్యము, దాస్యము, విభేదములు సహజావస్థలై యున్నవి. స్వదేశీయులందరును, విదేశీయులందరు దౌర్జన్యములు లలాటములందు స్పష్టమగునట్లు వ్రాయఁబడిన విధము నిత్యవ్యవహారములు విశదము చేయుచున్నవి. స్వదేశమునందు పరదేశీయులై, తెల్లవారికంటె ప్రత్యేకముగ నీచులైన భారతీయులకు దుర్భరము. పిల్లలకు ... దాస్యమే. స్వదేశమునందు పెద్ద ఉద్యోగములు భారతీయులకు గగనకుసుమములు. పెద్ద ఉద్యోగములు తెల్లవారికి శాశ్వతపదవులు. ధనాగారములు యూరోపియనులకు పంటచేలు. అన్ని రంగములందును యూరోపియనులకు గల ప్రతిష్ఠ దొరకపోయెను భారతీయులకు లేకున్నది. స్వదేశమునందు లేని ప్రతిపత్తి విదేశములందు దుష్ప్రాప్యము. కెనియా యందు తెలుపుచున్న. దక్షిణాఫ్రికాయందు బహిష్కారము. వలసరాజ్యములందు కూలితనము.

బ్రిటీషు సామ్రాజ్యమునందు భారతవర్షము యూరోపియనులకు విహారరంగము. ఈ పరాధీనస్థితి భారతీయుల ప్రతిభ సంహరింప జేసినది. దేహపటుత్వము తరిగినది. బుద్ధిమాంద్య మేర్పడినది. సాహస పరాక్రమము లంతరించినవి. పరావలంబన భావము వర్ధిల్లినది. స్వల్పలాభములకు దేహములు కొనసాగుట పరిపాటియైనది. మహారాజులకును ఉద్యోగస్థులకును ప్రజలకును ఆత్మావలంబనము పోయి పరావలంబనము సహజమైనది. ఆత్మశక్తి యంతరించి పరశక్తి యాధారమైనది. రాయబారములందును, సంస్థానరాజ్యముల స్థితియందును, సామ్రాజ్య సమావేశములందును, స్వదేశవ్యవహారములందును భారతీయుల దౌర్భాగ్యస్థితి విశదమగుచున్నది. దక్షిణాఫ్రికాకు వెడలిన శ్రీనివాసశాస్త్రిగారికి సముచితమునైన ప్రార్థనలందు గల విశ్వాస మాత్మబలమునందు గలుగకున్నది. సామ్రాజ్యాంతర్భాగముల సమావేశమీ దస్థితినే విశదము చేయుచున్నది.

* * * *

సామ్రాజ్య రాజ్యముల సమావేశము

సామ్రాజ్యాంతర్భాగముల సమావేశము బ్రిటీషు సామ్రాజ్యమునందు భరతవర్షమను భవించుచున్న దుర్దశను వ్యక్తముచేసినది. వలసరాజ్యములు గ్రేటుబ్రిటనుతో 'రాజ్యాంగ

వ్యవహారములందు సమానములను సిద్ధాంతము సమావేశ మంగీకరించినది. వలసరాజ్యముల మంత్రి కర్తలు ఏమనిరి "సామ్రాజ్యాంతర్భాగములను బంధించెడి కేంద్రాధికార మంగీకరించినను సమానప్రయోజనములు, బాధ్యతలు, సాంప్రదాయములు, భక్తివిశ్వాసములు సామ్రాజ్యమును పూర్వమువలెను ముందును సంబద్ధబద్ధములనుజేయును." అని తెలిపినభావములందుగల సత్యమును కాలము రుజువు చేయవలసియున్నది. ఇంతవరకును సామ్రాజ్య గతినాధారమును నియమించుచు సామ్రాజ్యప్రయోజనములను గ్రేటుబ్రిటను విశేషము పొందినది. ఆ ప్రయోజనముల నిప్పుడు వలసరాజ్యములు సమత్వము పొందగోరుచున్నను బాధ్యతల నెంతవరకు భరింపగలవో నిర్ణయము గాలేదు. కనడా దక్షిణాఫ్రికాలు సంపూర్ణ స్వాతంత్ర్యమును ప్రకటించుచున్న విషము లోకమునకు విదితము.

బాల్డ్విను గారు వలసరాజ్యములు సంపూర్ణ సహకారమును గోరుచున్నవి గాని స్వాతంత్ర్యమును గోరుటలేదని చెప్పుచు సహకారవిధానమును నిర్ణయింపలేదని యంగీకరించుచున్నారు. వలసరాజ్యముల సనోన్యస్యమును బంధించుట కాధారములు గనుపడవు. దక్షిణాఫ్రికా మున్నగు వలసరాజ్యములు సామ్రాజ్యాంతర్భాగములందు ప్రధానమైన భరతవర్షమునకు జూపుచున్న యవమానము సంపూర్ణసాహచర్యమునకు సాధనము గాజాలదు. వలసరాజ్యములు స్వాతంత్ర్యమును గోరుటయును బాధ్యతలను తప్పించుకొనుటయును సహజము. ఆపత్కాలమునందు బాధ్యతలులేని సహకార మెట్లు సాధ్యమగునో యనుభవము విశదము చేయగలదు. యూనియను పొందిన వలసరాజ్యములకు స్వాతంత్ర్యము నొసంగుట గ్రేటుబ్రిటనుకు తప్పనిసరియైనది. ఈ యేర్పాటు వలసరాజ్యములకు ప్రయోజనకరమైనను పరాధీనరాజ్యములకు హానికరము. భరతవర్షమునకును నితరపరాధీనరాజ్యములకును బాధ్యతలేని వలసరాజ్యములు సామ్రాజ్యమును వహించుట కేవల నష్టకరము. వలసరాజ్యములు బాధ్యతను వహించినదో ప్రకటియగుటచే భరతవర్షమునట్లను నరిసమ భావమును సమత్వము చూపుట సహకారమునకు సాధనముగాదు.

అమెరికను ఫ్రెంచి రాజ్యనీతిజ్ఞులు తలంచునట్లు సామ్రాజ్యసమావేశముచేసిన నిర్ణయములు సంయోగమునకుకాక శిథిలత్వమునకు సాధనములగుట సహజము. బ్రిటీషు సామ్రాజ్యమునందలి పరాధీన రాజ్యములు యూరపియను ప్రజలకు విహారక్షేత్రములు. ఆక్షేత్రములు సుక్షేత్రములయ్యును పరాధీనస్థితివలన, నూసరక్షేత్రములుగ నున్నవి. ఈ పరాధీన దేశములు స్వాతంత్ర్యమును గలిగి సమభాగమును బొందినగాని సామ్రాజ్యక్షేమము సుకరముగాదు. సామ్రాజ్యసభయందు భారతప్రతినిధుల కొసంగిన స్థానము హేయముగ గన్పడుచున్నది. తెల్లదొరలు మహారాజులు స్వార్థపరులు బ్రిటీషు సామ్రాజ్యమును భట్టులవలెను పొగడినను సామ్రాజ్యమునకు గాని, స్వదేశమునకు గాని

ప్రయోజనము గలుగదు. దేశభక్తులరా [illegible] యణులైన భారతపుత్రులు [illegible] దేశము సమకూర్చి మహోద్యమమును, విద్యాలయములను [illegible] [illegible] పాటించుట [illegible]ము.

* * * *

ఎన్నికల గుణదోషము

ఎన్నిక [illegible] కిని [illegible]నోదయమును [illegible] నూడిమును [illegible] జస్టిసు [illegible] [illegible] వ్యాయము [illegible] [illegible] మునకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భవము గలుగ [illegible] [illegible] పెచ్చుపెరిగి [illegible] బ్రాహ్మణముదితాయ [illegible] పెచ్చుపెరిగ [illegible] స్వకులాభిమా[illegible] ననువిపరీతార్థకృతిని [illegible] మైనది. బ్రాహ్మణేతరసంఘము [illegible] యేర్పడిన జస్టిసుపక్షము [illegible] యొక్కయు, నారి [illegible] యొక్కయు,

స్వప్రయోజనములకు వినియోగించినది. అన్ని సంఘములం[illegible] [illegible] ప్రబలినది. స్వప్రయోజ[illegible]రాయణులై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాకు[illegible] [illegible] [illegible]ది.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మును సువ్యక్తము చేసెను. ఎన్నికలయందు కాంగ్రెసుపక్షమున [illegible] కాంగ్రెసుపక్షమువారు 40 గురును జస్టిసు

పక్షమువారు 13 రును స్వతంత్ర పక్షమువారు 20 మందియును ఎన్నుకొనబడిరి. జస్టిసు స్వతంత్ర పక్షములు రెండును చేరినను కాంగ్రెసు పక్షమునకంటెను తక్కువగ నున్నవి. ఇట్టి పరిస్థితులందు కులాభిమానపరాయణులుగు వారు ఏకులమువారైనను వోటర్లు తిలోదకములను సమర్పించరని సిద్ధమైనది. వోటరులు సర్ కూర్మా వెంకటరెడ్డిగారు ముఖ్యులుగాను, స్వామి ముదలియారుగారు, [illegible] గారు మొదలగు జస్టిసు నాయకులును రాజాజీగారి [illegible] నుండి విగ్రహముచేసి జస్టిసుపక్షము నకు వారి సత్యసంధతను వ్యక్తము చేసిరి. అయినను జస్టిసుపక్షమునకు అధికారముపైగల ప్రేమ స్వాతంత్ర్యనిర్వాహణమునందు లేదని ఎన్నికల ఫలితము విశదముచేసినది. జస్టిసుపక్షమువారిసంఖ్య యతిస్వల్పమైనను రాజా రామారాయణింగారు మంత్రివర్గమును ఏర్పరచుటకు [illegible] జస్టిసుపక్షమువారి సహాయమును, రాజాగారి మంత్రిత్వమును [illegible] వ్యక్తము చేసినవి.

* * * *

మంత్రివర్గము

జస్టిసుపక్షనాయకులు పానుగల్లురాజా గారు రాజకీయ్యరాష్ట్రమును యఫీచ్ఛగను పాలించిరి. ఈ కాలమునందు స్థానికపరిపాలనను దుర్నయబుద్ధిపూర్వకమైన విధమును [illegible] తాలూకాబోర్డులు, మ్యునిసిపాలిటీలు విశదము చేసినవి. పక్షపాతము, కులాభిమానము, లంచగొండితనము, నిరంకుశత్వము సహజావస్థలుగ బరిణమించినవి. ఈ యధికారపదవిని ననుభవించినవారు క్రిందికి దిగుట దుష్కరము. పానుగల్లురాజాగారిని వారియనుచరులను ప్రజలు పదభ్రష్టులనుజేసినను రాజాగారు చూచుచుండ్రు కొంద [illegible] మంత్రిపదవి [illegible] స్వతంత్రపక్షము వారిని [illegible] మంత్రివర్గము నేర్పరచుటకు విశ్వప్రయత్నమును జేసిరి. మంత్రి [illegible] స్వతంత్రపక్షమును పక్ష [illegible] యత్నించిరి. [illegible] రి; [illegible] ప్రార్థించిరి; లోకమును వంచించుటకు [illegible]. ఈప్రయత్నము [illegible] ములైనవి. [illegible] మంత్రిత్వమును నియమించుటకు [illegible] ప్రాయమును [illegible]. శ్రీయుత [illegible] గారు [illegible] మంత్రిపదవిని [illegible] నిరాకరించి స్వాతంత్ర్యనిర్వాహణమును [illegible].

స్వతంత్రపక్షమువారు [illegible] మంత్రివర్గము నేర్పరచుటకు బూనుకొనిరి. డాక్టరు సుబ్బరాయనుగారు మంత్రివర్గమునందు ప్రధానమంత్రులుగ నేర్పడిరి. శ్రీయుత రంగనాథముదలియారుగారును, ఆరోగ్యస్వామిపిళ్లెగారును నితరమంత్రులుగ నేర్పడిరి. స్వతంత్రపక్షమునందింతవరకును సంతకముచేసిన వారి సంఖ్య 15 మాత్రము గలదు. కాలక్రమమునను వీరిసంఖ్య హెచ్చినను, స్వతంత్రపక్షమ

న్ని పక్షములందును, చిన్న పక్షముగ నున్నను మంత్రివర్గభారమును నిర్వహించుట సంభ్రమమును గలుగజేయుచున్నది. స్వతంత్ర పక్షము కాంగ్రెసుపక్ష సహాయముగాని, ప్రభుత్వపక్ష సహాయముగాని లేక మూడుదినములైనను మంత్రిపదవులను నిర్వహింపజాలదు. స్వతంత్ర పక్షము తన శుభస్థితికి ప్రభుత్వావలంబనమును గోరునదియును, కాంగ్రెసు అవలంబనమును గోరునదియును కాలము తెలుపగలదు. ఏపక్షమేమార్గము నవలంబించినను కాంగ్రెసుపక్షమవలంబింపవలసిన ధర్మము సువ్యక్తముగ నున్నది.

కాంగ్రెసు సిద్ధాంతములు మారినంతవరకును కాంగ్రెసుపక్షమువారు అధికారపదవులను స్వీకరింపజాలరు. ఈ సిద్ధాంతము నరసింహారాజుగారు తెలిపినట్లు అన్ని రాష్ట్రములకును సంబంధించిన విషయము. గౌహతి కాంగ్రెసు ఏమి నిర్ణయించునో కాలగర్భమునందు గలదు. వర్తమానకాలమునందు దేశక్షేమమునకు కావలసినది వివిధపక్షముల సహయోగముగాని విభేదములుగావు. ఉత్తరహిందూస్థానమునందు హిందూమహమ్మదీయ విభేదములు గలుగజేసిన సంక్షోభము సంభ్రమమును గలుగజేయుచున్నది. నెహ్రూ, లాలాజీ, మాలవ్యాజీ వ్యాపింపజేసిన వాక్కలహములు ప్రజాహృదయమున కసహ్యముగ నున్నవి. పరరాజ్యాధికారమే యీదుర్భరస్థితికి గారణంబుగ నున్నది. ప్రజలును, నాయకులును నీదుర్భరస్థితిని గ్రహింపనంతవరకును దేశమోక్షము దుస్తరము. కాంగ్రెసు ధర్మము ద్వంద్వప్రభుత్వమును నాశనము చేయుటయును, స్వరాజ్యమును స్థాపించుటయునుగాని స్వతంత్ర జస్టిసు పక్షములను రక్షించుటగాని, నాశనము చేయుటగాని కాదు. కాంగ్రెసుపక్ష మన్నిరాష్ట్రములందును సౌఖ్యమునే గమనించి పదవుల ప్రయోజనములను విసర్జించుటయును, స్వరాజ్యప్రయోజనమును సాధించుటయును నవసరము. కాంగ్రెసు లక్ష్యమునందు స్వరాజ్యసంపాదనము ప్రధానముగాని జస్టిసుపార్టీని సాధించుట ముఖ్యముగాదు. ఈ లక్ష్యమును సాధించుటకు శ్రీ కృష్ణపరమాత్ముడు పార్థునకుపదేశించిన ధర్మనిష్ఠయే పరమసాధనముగ నున్నది. ఆ సాధనమును గమనించి విభేదములను మరచి కులతత్త్వమును విసర్జించి అన్ని పక్షములవారును ధర్మనిష్ఠాగరిష్ఠులై స్వరాజ్యసంపాదనమునకు బూనుకొనియెదరు గాక!

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వాం సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచ.



Edited and Published by K. NAGESWARA RAO, at the Andhra Patrika Press, No. 7, Thumb Chetty Street, G.T. Madras.

వ్యాసరచయితలకు విజ్ఞప్తి

దైవానుగ్రహమునను, పండితాదరణమునను, భారతికి మూడుసంవత్సరములు నిండుచున్నవి. నాలవ సంవత్సరారంభమునుండి భారతిని ఇంకను ఉత్తమరీతిని ప్రకటింప దలచినాము. మఱియు వ్యాసములతోపాటు వ్యాసరచయితల ఫోటోలనుగూడ ముద్రింప దలచినాము. కావున అమూల్యములగు వ్యాసములను, ఫోటోలను (ఒక్కటే ఉన్నచో-మంచివి) పంపి మా ప్రయత్నమును సఫలము కావించుటకు వ్యాసరచయితలను, సదాదరముగా ప్రార్థించుచున్నాము.

సంపాదకుడు,

భారతి.

భారతి - తృతీయసంపుటము - భా. ౨

మ

